

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు : ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
ఆగస్టు 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-
శారదా జ్ఞానపుత్ర
బ్రహ్మశ్రీ చాగంటి
కోటేశ్వరరావుగారు
కృష్ణా పుష్కరాలు
ఆగస్టు 12 నుండి 23 వరకు
మయూర్
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు
45-00 రూ॥
ఉచితం

# " యజ్ఞోపవీతం " పాఠకులకు అద్భుత అవకాశం



యజ్ఞోపవీతం చందాదారులు " సాయి సన్నిధి " పత్రికను
తెప్పించుకొనుటకు అద్భుత అవకాశం కల్పిస్తుంది.
వార్షిక చందా : రూ. 200/-లు. యజ్ఞోపవీతం పత్రిక
చందాదారులు రూ. 180/- పంపితే మీకు సంవత్సరం పాటు
" సాయి సన్నిధి " పత్రిక పంపబడును.

కొత్తగా " యజ్ఞోపవీతం " మరియు " సాయి సన్నిధి " ఒక సంవత్సరం
పాటు పత్రిక తెప్పించుకోదలచిన వారికి కేవలం రూ. 350/-
పంపిన ఒక ఏడాది పాటు రెండు పత్రికలు పంపబడును.

వివరములకు : 5/51. శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# ఉచిత కూపన్ ద్వారా వధూవరుల సమాచారం ప్రచురణకు అవకాశం !



యజ్ఞోపవీతం పత్రిక తెలుగు రాష్ట్రాల్లో పురోహితులు / అర్చకులకు / క్యాటరింగ్ వృత్తి చేసే అన్ని వయసుల వారికి మరియు 35 సం.రాల వయసు గల వధూవరుల వివరాలను ఉచితంగా వారి ఫోటోతో ప్రచురించబడును. ఈ అవకాశం కొద్ది కాలం మాత్రమే. మా వంతుగా ఆయా వర్గాల వారికి పెళ్ళి కావడానికి తగు సహకారం అందించేందుకు కృషి చేస్తున్నాం.

యజ్ఞోపవీతం పత్రికలోని ఉచిత కూపన్‌ను మాత్రమే పూర్తి చేసి పంపవలెను. తెల్ల కాగితం మీద వ్రాసి పంపిన వాటిని ప్రచురణకు నోచుకోవు గమనించగలరు.

గమనిక :
కూపన్ + ఫోటో యజ్ఞోపవీతం కార్యాలయానికి పంపగలరు.

వివరములకు : 5/51. శివాలయం వీధి, మార్కాపురం - 523 316.
ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం **యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా** పంపగలరు.

చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING**

**I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**

**I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**

**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.

యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.



### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100


ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం


5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.




**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


**సంపుటి : 14 (9) ఆగష్టు 2016 సంచిక : 5**


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక



| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| శ్రావణమాసంలో మనం ఆచరించాల్సిన విధులు | :6 |
| ప్రపంచంలోని తెలుగువారు గర్వించదగ్గ ప్రవచకులు వీరే! | :7,8,9 |
| నాగులచవితి/గరుడ పంచమి ప్రత్యేక వ్యాసం | :10,11,12 |
| ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి | :13 |
| జ్యోతిషమార్గదర్శిని - డా॥ అమరా సురేష్ | :13 |
| కృష్ణాపుష్కరాలు- ప్రత్యేక వ్యాసం | :14 |
| బ్రాహ్మణ సమాజంపై,హైందవ సంస్కృతిపై విమర్శలెందుకు? | :15,16 |
| ఇంట్లో,దేవాలయంలో పెట్టే నైవేద్యం దేవుడు స్వీకరిస్తాడా? | :17 |
| **ధారావాహికం:** రామాయణంలో వివవిధ పాత్రలు దశరధుడు -శ్రీలక్కరాజు | :18 |
| వార్తలు | :19 |
| చరిత్రకారుడు శ్రీపి.వి.పరబ్రహ్మశాస్త్రి కన్నుమూత | :20 |
| **ధారావాహికం:** సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి | :21 |
| వార్తలు | :22 |
| పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన,నిర్వహించనున్న వేదసభలు | :23 |
| పౌరోహిత్యానికి ధర నిర్ణయిస్తారా? | :24 |
| 62 కాదు 64 కళలు అంటారు.అవి ఏమిటి?,పురాణమీమాంస | :25 |
| మీ కోసం . . . వివిధ సమాచారాల మాలిక | :26 |
| ఇలా ముద్రలు వేయండి అలా ఆరోగ్యాన్ని పొందండి! | :27 |
| హాస్యబ్రహ్మ శంకరనారాయణ కవిత | :28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| ఇదెక్కడి చోద్యం? జగద్గురు శంకరాచార్యులు విశ్వబ్రాహ్మణుడే నట! | :30 |
| మహిళాపేజి -భార్యమంగళ సూత్రంలో పిన్నీసులు ఉన్నాయా? అయితే .. భర్త పని . .. | :31 |
| వ్యక్తిత్వ వికాశం-కర్తవ్యం-బాధ్యత | :31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-ప్రవరాఖ్యునికథ | :32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం-ౕలాంటి నొప్పులకైనా. . . | :33 |
| ఆగష్టు నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| హైదరాబాద్ వివాహ సమాచారం | :37 |
| ప్రకటనలు | :38 |



**గమనిక:- ధారావాహికాలు:** బ్రాహ్మణులలో వున్నరుగ్మతలు,ఆధ్యాత్మరామాయణం, ఈనెల స్థలాభావం కారణంగా ఇవ్వలేకపోతున్నాం-సం॥


**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57/-అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించకపోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** **మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్9966250595కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.**

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,**మార్కాపురం శాఖకు మీ ఊరి **నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 944045 8966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

**చందాదారులకు విజ్ఞప్తి:** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివ రాలు ఈ నెలనుండి తెలుపలేకపోతున్నాం. -సంపా॥

## జులైనెలలో యజ్ఞోపవీతం చందా చేర్పించిన ఆత్మీయులు

మా విజయనగరం ప్రతినిధి శ్రీ ద్వారకాశ్రీనివాస్ -5వార్షిక

మా ఉండి ప్రతినిది, శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం - 1 వార్షికచందా


మా ఆత్మీయులు శ్రీ యం.సూర్యనారాయణ చీపురుపల్లి,విశాఖజిల్లా-3 వార్షిక చందాలు.

మా ఆత్మీయులు పంతులుగారు,దుర్గాటెంపుల్, బంటుమిల్లి,కృష్ణాజిల్లా- 3వార్షికచందాలు

త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం- 2 వార్షిక చందాలు

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

గాయత్రి యంత్రం






# సంపాదకీయం

## మాకూ విదేశాల్లో చదివే అవకాశం కల్పించరా?


## బ్రాహ్మణ యువత ఆవేదన !

**ఇ**ది మన యువత అడుగుతున్న ప్రశ్న.బాగా చదువుకుని అర్హ త కలిగి వుండీ, విదేశాల్లో చదువుకోవడానికి ఆర్థిక స్థోమత లేక ఎందరో బ్రాహ్మణ యువకులు ఇక్కడే చదువుతో ముగించాల్సివస్తుంది. మనకు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పోరేషన్ సైతం దీన్ని గుర్తించకపోవడం శోచనీయం. మన చారిటబుల్ ట్రస్టులు విదేశాల్లో చదువుకునేందుకు తగిన ఆర్థిక సహకారం అందించగల ఆర్థిక పరిపుష్ఠి కలిగినవి లేవు. కేవలం మన భారతదేశంలో చదువుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేవి కూడా వ్రేళ్ళమీద లెక్కపెట్టగలిగేవే వున్నాయి. కనుక ఈ దిశన మన బ్రాహ్మణ కార్పోరేషన్ ఆలోచించి కనీసం వచ్చే ఏడాది నుండైనా విద్యార్థులకు వినియోగపడేలా చూడాలి.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాపు కార్పొరేషన్ ఈ యేడాదే వారి కార్పొరేషన్ ద్వారా కాపులకు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అలాగే మైనార్టీలైన క్రైస్తవులకు,ముస్లీంలకు అవకాశాలు వున్నాయి. ఆర్థిక పరిపుష్టి కలిగిన కమ్మ, రెడ్లు, వైశ్యులు అనేక మంది వారు వ్యక్తిగతంగా విదేశాలకు వెళ్ళి చదువుకోగలుగుతున్నారు. కావున బ్రాహ్మణ కార్పొరేషన్ కూడా బ్రాహ్మణ యువతకు విదేశాల్లో చదువుకునేందుకు తగు సహకారం అందించి,వారిలో ఉత్సాహాన్ని నింపాలని కోరుతున్నాం.

గత 69ఏళ్ళ భారతావనిలో విదేశాలకు వెళ్ళి చదువుకున్న బ్రాహ్మణులు కేవలం వందల సంఖ్యలోనే మన తెలుగువారు వున్నారు. మేథాసంపత్తి ఉండి,కేవలం ఆర్థిక స్థోమత లేక విదేశాలకు వెళ్ళలేని వారు ఒక జనరేషన్ వారు కోల్పోయారనే చెప్పాలి.సాఫ్ట్‌వేర్ పుణ్యమా మేథస్సుకు అవకాశాలు ఇవ్వబట్టి, ఇపుడు విదేశాలకు వెళ్ళి ఉద్యోగాలు చేస్తున్న బ్రాహ్మణులు అనేకమందే ఉన్నారు. బ్రాహ్మణ కార్పోరేషన్ కనీసం ఏడాదికి 13జిల్లాల ఆంధ్రప్రదేశ్ నుండి 13మందికైనా అవకాశం ఇవ్వాలి.

తెలుగాణా ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ విద్యార్థులకు విదేశాలలో చదువుకునేందుకు ఎక్కువ అవకాశాలు ఇవ్వగలదని భావిస్తున్నాం.రాష్ట్రబ్రాహ్మణ సంఘాలు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఈ సదుపాయం దక్కేలా తగు కృషిచేయాలని **"యజ్ఞోపవీతం"** కోరుకుంటున్నది.

- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# శ్రావణమాసంలో మనం ఆచరించాల్సిన విధులు

ఈనెలలో ప్రాత:స్నానం చేసినవారు సంవత్సరమంతా ప్రాత:స్నానం చేసిన ఫలాన్ని పొందుతారు.

*"మహాదేవ దయాసింధో శ్రావణేమాసి ఉపస్యహం*
*ప్రాత:స్నానం కరిష్యామి నిర్విఘ్నం కురు మే ప్రభో॥*

– అని **సంకల్పించుకుని ప్రాత: స్నానం చేయవలెను.**

–ఈ మాసంలో **మంత్ర పురశ్చరణకు** చాలా యోగ్యమైనది.పురుషసూక్త పారాయణాదులు అధిక ఫలితాన్ని ఇస్తాయి.

–ఈ ఒక్కమాసంలో **నక్తవ్రతం** చేసిన వారికి సంవత్సరమంతా నక్తవ్రతం చేసిన ఫలితం వస్తుంది.గృహస్థులకు సంధ్యాసమయం తరువాత మొదటి నక్షత్రం కనిపించిన వెంటనే ఆహార స్వీకరణ నక్తవ్రతం అనబడుతుంది యతులు,వైధవ్యంపొందిన స్త్రీలు సూర్యుడు ఉండగానే నక్త భోజనము చేయవలెను.

**–లక్షపత్రి పూజ: లక్ష బిల్వ దళములతో** పూజించిన ఐశ్వర్య ప్రాప్తి,శాంతి కోరువారు లక్ష దూర్వా దళములతో పూజించవలెను. **సంపెంగ పూలతో పూజించిన ఆయుష్షు పెరుగును.మల్లెలు,జాజిపూలతో పూజించిన విద్యాప్రాప్తి. తులసితో పూజించిన హరిహరులు ఇద్దరూ ప్రసన్నులవుతారు.**(తులసితో విష్ణువుకు,శివునకు కూడా పూజించవచ్చును).

**–దుస్వప్న దోషం** పోవడానికి ధాన్యంతో పూజించవలెను.

**–బ్రహ్మచర్య వ్రతము** నాచరించిన వారికి వీర్యవృద్ధి జరగడమే కాక ఓజస్సు,బలము,దేహదారుఢ్యము కలుగుతాయి.

**–మౌనవ్రతాన్ని** ఆచరించిన వాడు **మహావక్త** కాగలడు.

**–భూశయనం**(నేలమీద పడుకున్నవారు)చేసినవారు కైలాసాన్ని చేరుకుంటారు.

–శనివారములు **అశ్వత్థవృక్షమునకు పూజ చేసి,ఆలింగనము**(ఆ చెట్టును శరీరము మొత్తం తాకించుట)చేసుకొనిన యెడల **సర్వ సంపద్సమృద్ధి** కలుగుతుంది.

–శనివారము తప్ప అన్యదినములయందు **అశ్వత్థ వృక్షము**ను స్పర్శింపరాదు. సాధారణంగా వచ్చే శనివారములలో కెల్లా శ్రావణ మాస శనివారములలో చేసిన దానికి అత్యధిక ఫలితం ప్రాప్తిస్తుంది. **–(ఋషిపీఠం సౌజన్యంతో)**

## ఆగష్టునెల పండుగలు/సెలవులు

6వతేది నాగ చతుర్ధశి

7వతేది నాగపంచమి,గరుడ పంచమి

11వతేది గోదావరి అంత్య పుష్కరాలు

12వతేదీ కృష్ణానది పుర్కరాలు ప్రారంభం.
వరలక్ష్మివ్రతం.

15వతేది స్వాతంత్ర్యదినోత్సవం

16వతేది సింహసంక్రమణం,మఖకార్తె.

18వతేది హయగ్రీవ జయంతి,జంధ్యాల పౌర్ణమి,
రాఖీ పండుగ.

21వతేది సంకష్టహర చతుర్ధి

23వతేది కృష్ణాపుష్కరాలు ముగింపు.

24వతేది శ్రీకృష్ణాష్టమి

30వతేది మాసశివరాత్రి

## సెప్టెంబరునెల పండుగలు/సెలవులు

4వతేది వరాహ జయంతి.

5వతేది వినియక చవితి.

6వతేది ఋషిపంచమి

12వతేదీ బక్రీద్.
గురుమౌఢ్యమి ప్రారంభం.

13వతేది వామన జయంతి.

15వతేది అనంతపద్మనాభవ్రతం.

16వతేది ఉమామహేశ్వర వ్రతం.
ఉత్తర కార్తె

17వతేది మహాలయ పక్షారంభం.

19వతేది ఉండ్రాళ్ళతద్దె.

20వతేది సంకష్టహర చతుర్ధశి వ్రతం.

26వతేది హస్తకార్తె

29వతేది మాసశివరాత్రి.

30వతేది బతుకమ్మ పండుగ,మహాలయ అమావాస్య

# ప్రపంచంలోని తెలుగువారందరూ గర్వించదగ్గ ప్రవచకులు వీరే!



**తె**లుగు రాష్ట్రాల ప్రజలు,భారతదేశంలోని తెలుగువారు,అంతేకాదు గర్వపడే ఆధ్యాత్మిక ప్రవచకులు వున్న ఈగడ్డ దశదిశలామారుమ్రోగే పేర్లు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు,గరికపాటి నరసింహారావు, సామవేదం షణ్ముఖశర్మ,పరిపూర్ణానందస్వామి,అన్నదానం చిదంబరశాస్త్రి,మైలవరపు శ్రీనివాసరావు ఇలా చెప్పుకుంటూ పోతే చాలామందే వున్నారు. అయినా ఎవరిశైలి వారిది. ఒకప్పుడు మల్లాది చంద్రశేఖరశాస్త్రికి మించిన ఆధ్యాత్మిక ప్రవచనకర్త మరెవరూ లేరు. ఆయన వయసురీత్యా తగ్గిపోవడం,భక్తి తెలుగు ఛానల్స్ ఎక్కువగా (భక్తి,పూజా,ఓం,ఇలా చాలా ఛానల్స్) రావడంతో ఒక్కఊరికే పరిమితమైన పలువురు ప్రవచనకర్తలు ఛానల్స్ పుణ్యమా పాపులర్ అయ్యారు. ప్రపంచదేశాల్లో తెలుగు ఆధ్యాత్మిక ప్రవచకునిగా గుర్తింపు పొందిన చాగంటివారు ఆతర్వాత గరికపాటి,షణ్ముఖశర్మలు ఒకే స్థానంలో వుండగా,పరిపూర్ణానంద,అన్నదానం చిదందరశాస్త్రి,మైలవరపు శ్రీనివాసరావు ఒకే స్థానంలో ఆధ్యాత్మిక సేవలందిస్తున్నారు.అయినా ఇంకా ఉద్యోగరీత్యా ఆ కళాశాలలకే అంకితమైన వారెందరో ఉన్నారు. వారందరూ కూడా ఈ భక్తిఛానల్స్‌ను వినియోగించుకోవాలి. **ఈ ఆధ్యాత్మిక ప్రవచనాలవల్ల స్త్రీలు ఎక్కువగా ప్రభావితులవుతున్నారు. అయితే ముఖ్యంగా టీనేజ్‌లో వుండే యువత స్పంధించగల ప్రవచనాలు అవసరం.** ఎందుకంటే అన్యకులస్థుల కంటే ఎక్కువమంది బ్రాహ్మణ యువతే ఎక్కువగా పెడద్రోవ పడుతున్నారు. ఎందుకలా అంటున్నారనుకోవచ్చు. మనకు ప్రత్యేక సంస్కృతి,సాంప్రదాయాలు,కట్టు,బొట్టు,నడతను మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి,గౌరవం. దాన్ని కాపాడలేకపోతున్నారు ఇప్పటి యువత. అంతేకాదు ముఖ్యంగా మగపిల్లల కంటే **ఆడపిల్లలే (ఎక్కువగా ఆర్థిక స్వేఛ్ఛ కలిగిన,వాటిలో సాఫ్ట్‌వేర్,ఇతర ఉద్యోగాలు చేసేవారు) అన్యకులస్థులతో వివాహాలు,విచ్చలవిడి తనం,కట్టుబొట్టు,నడతలో ప్రాశ్చాత్యపోకడలకు మించి ఆడపిల్లలు వ్యవహరిస్తున్నారు. వీళ్ళలో మార్పుకోసం మన ఆధ్యాత్మిక ప్రవచకులు కృషిచేయాలని "యజ్ఞోపవీతం" వారిని శిరస్సువంచి సవినయంగా కోరుకుంటున్నది.**

– ఓరుగంటి మల్లిక్,సంపాదకులు.

## *బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు*

**పుట్టిన తేది:** 14జూన్ 1959,**భార్య:** సుబ్రహ్మణ్యేశ్వరి,**పిల్లలు:** షణ్ముఖచరణ్,నాగశ్రీ వల్లి,**తల్లిదండ్రులు:** శ్రీమతి సుసీలమ్మ,చాగంటి సుందర శివరావు,**గురువులు:** మల్లంపల్లి అమరేశ్వర ప్రసాద్,**బిరుదులు:** శారదాజ్ఞాన పుత్ర,ప్రవచనా చక్రవర్తి,ఆధ్యాత్మిక ప్రవచనా అద్వైత వేదాంతి,వీరు ఫుడ్ కార్పరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేసి,వాలెంటరీ రిటైర్‌మెంట్ చేశారు.

**"భవ శంకర దేశికమే శరణం"**


**చాగంటి గురించి ఆశ్చర్యకరమైన విషయాలు:-**

**1.**ఇప్పటి వరకు చాగంటి కోటేశ్వరరావుగారు వివిధ పురాణాలమీద వేయికి పైగా ప్రవచనములు చేశారు.
2.వీరు కాకినాడలో 2005లో 42రోజులు వరుసగా సంపూర్ణరామాయణం గురించి ప్రవచనాలు చేశారు.
3.2006లో వరుసగా 42రోజులు శ్రీమత్‌భాగవతం గురించి ప్రవచనాలు ఇచ్చారు.
4.2007లో వరుసగా 30రోజులు శివమహాపురాణం గురించి ప్రవచనాలు చేశారు.
5.2008లో వరుసగా 45రోజులు శ్రీలలితా సహస్రనామస్తోత్రం గురించి ప్రవచనాలు చేశారు.
6.2009 మార్చి 8వతేదీన సాయంత్రం కాకినాడలోనే శ్రీఅయ్యప్పస్వామి గుడిలో తానే స్వయంగా తన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.
7.చాగంటి కోటేశ్వరరావుగారు ప్రవచనాలు చేప్పేందుకు ఎవరివద్దా ఒక్కరూపాయి కూడా తీసుకోరు.
8.వీరు ప్రారంభంలో సెలవు దినాలలోనే ప్రవచనాలు చేశారు.
9.విద్యార్థులకు కూడా వీరు సాయంత్రం వేళల్లో వారికి తగ్గట్లు ప్రవచనాలు చేసేవారు.
10.ఉపన్యాస చక్రవర్తి మరియూ శారదా జ్ఞానపుత్ర బిరుదులను పొందారు.
11.2015సం॥ అక్టోబరు 12వ తేదీన విశాఖపట్టణానికి చెందిన రామినేని వారి ఆధ్వర్యంలో అమెరికాలో విశిష్టపురస్కారం అనే బిరుదుతో సత్కరించబడ్డారు.

వీరి ప్రవచనాలు అన్ని వర్గాలవారిలోకి వెళ్లడంవల్ల మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. వీరి ప్రవచనాలు చాలా మంది ప్రభావితులవుతున్నారు. చాగంటి కోటేశ్వరరావుగారు తెలుగు వారికి గొప్పవరం.చైతన్యపరిచే ఆయన ప్రసంగాలు ఎంతో మందిని ఉత్తేజ పరుస్తున్నాయి..

**మిగతా ప్రక్కపేజీలో . . .**

7వ పేజీ తరువాయి. . .



*బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు.*

2002సం॥లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని డల్లాస్‌లో 288అష్టావధానాలు (ద్విగుణిత అవధానంతో కలిపి) చేశారు.గరికపాటి ధారణ అవధానంతో బాగా గుర్తింపు తెచ్చుకున్నారు. వీరికి **"ధారణ బ్రహ్మ"** అనే బిరుదును అందుకున్నారు. అనే యన్.టి.ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు గరికపాటికి **బంగారు పతకం**ను బహుకరించారు.

వీరు సాగరఘోష,(పద్యకావ్యం),మన భారతం(పద్యకావ్యం),బాష్పగుచ్ఛం(పద్య కవితా సంపుటి),పల్లవి(పాటలు),మహా సహస్రావధానం,ద్విశతావధానం,ధారధారణ,కవితా కండిక శతావధానము,మౌకిక సాహిత్యం(పరిశోధన) పిల్లల బొమ్మల తెలుగు నిఘంటువు,మా అమ్మ (పద్యాలు),అవధాన శతకం,వంటి రచనలు చేశారు.

**టి.వి.ఫోగ్రాములు:** ప్రస్తుతం ఏ.బి.యన్. ఆంధ్రజ్యోతి ఛానల్‌లో **నవజీవన వేదం** అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మరియు భక్తి టి.విలో **ఆంధ్రమహాభారతం** అనే కార్యక్రమం చేస్తున్నారు. ఈ.టి.వి. ఆంధ్రప్రదేశ్**లో తెలుగు వెలుగు** అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శ్రీచక్ర ఛానల్‌లో **చెప్పాలని వుంది** అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

*బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ*



**పుట్టిన తేది:** 26జూన్1967,ఆశిక,ఒరిస్సా,**బిరుదులు:** సమన్వయ సరస్వతి,వాగ్దేవి వరపుత్ర, **గురువులు:** సత్‌ద్గురువు శ్రీపీనపాటి వీరభద్ర మహాదేవ్‌గారు,సద్గురు శివానందమూర్తి మొదలగు వారు.**ఫిలాసఫీ:** అద్వైత వేదాంత.

**ప్రావీణ్యత:** రుద్రనమకం,విష్ణుసహస్రనామం,శివానందలహరి, సౌందర్యలహరి,లలితా సహస్రనామం, శివతత్వం, గణాపారి తత్వం,శ్రీకృష్ణతత్వం,రామాయణం,భాగవతం,భగవద్గీత,మహాభారతం,దక్షిణామూర్తి తత్వం,సుధాసంహిత,ఆదిత్య హృదయం మరియు యెన్నో వాగ్గేయకారుల కృతులు,

**తల్లిదండ్రులు:** శ్రీసామవేదం రామమూర్తి శర్మ,శ్రీమతి రమణమ్మ.

**విద్య:** బి.ఏ.హానర్స్ ఇన్ ఎకనమిక్స్,బెరహంపూర్ యూనివర్శిటి.

**ఫిలిం కెరియర్:** యస్.పి.బాలసుబ్రహ్మణ్యం సహకారంతో మొదట కొన్ని ఆధ్యాత్మిక ఆల్బములు సమకూర్చారు. ఆధ్యాత్మిక పాటల ఆల్బములో మంచి పేరు ప్రతిష్ఠలు పొందడంతో వారు మద్రాసు సినిమారంగంలో ప్రవేశించారు. తరువాత తెలుగులో సుస్వాగతం,శుభాకాంక్షలు,పెళ్ళిసందడి,పెదరాయుడు,సూర్యవంశం వంటి సినిమాలలో పాటలు వ్రాసి ప్రఖ్యాతి చెందారు.ఆయన సినిమారంగానికే అంకితం కాకుండా జీవితంలో ఏదో సాధించడంలో కృషిచేయాలని ఆధ్యాత్మిక అధ్యయనంలో ప్రవేశించారు.జీవితాన్ని ఆధ్యాత్మికే అంకితం చేసిన మహానుభావుడు షణ్ముఖశర్మగారు.

**ఆధ్యాత్మికత్వం:** శర్మగారు ఇంట్లోని వారందరూ పుర్తిగావిద్యావంతులే.వీరు ఆరు శాస్త్రాలు,కావ్య వచనాలు ఎంతోమంది గురువుల వద్ద నేర్చుకున్నారు.తన జీవితాన్ని ఆధ్యాత్మిక ప్రవచనాలతో కొనసాగిస్తూ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు.తన మొదటి ప్రవచనం**"అగ్ని"** గురించి విజయవాడలోని శివరామకృష్ణ క్షేత్రంలో జరిగింది.వేదాలు మరియు ఇతిహాసాల గురించి ఆధ్యాత్మిక ప్రవచనాలు తెలుగు రాష్ట్రాలలో మరియు ఇతర రాష్ట్రాల్లో కొనసాగిస్తున్నారు.అంతేకాకుండా అమెరికా,లండన్ మరియు ఆస్ట్రేలియా దేశాల్లో భారతీయ సంస్కృతి, హిందూమతం ప్రాముఖ్యత గురించి కూడా ఆయన ప్రవచనాలు చేశారు.ఆధ్యాత్మిక మరియు సంస్కృతిక విషయాలపై పామరులకు సైతం అర్థమయ్యేల కృషిచేశారు. ఇతిహాసాలు మరియు

ఉపనిషత్తులలో తన ప్రావీణ్యతను మరియు నైపుణ్యాన్ని చాటిచెప్పి లక్షలాది మంది శ్రోతలను ఆకట్టుకుంటున్నారు.

**ఋషిపీఠం :** వేద శాస్త్రాలలోని సముద్రమంత జ్ఞానాన్ని అందరికీ అర్థమయ్యేలా తనవంతు కృషిగా నెలనెలా ఋషిపీఠం మాసపత్రికను వెలువడిస్తున్నారు.

**మిగతా ప్రక్కపేజీలో. . .**

8వ పేజీ తరువాయి. . .

## బ్రహ్మశ్రీ పరిపూర్ణానంద సరస్వతి



పరిపూర్ణానంద ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుజిల్లాలో 1నవంబరు 1972వ సంవత్సరంలో జన్మించారు.వీరి తల్లిదండ్రులు శ్రీమతి మీనాక్షి,బాలచంద్రన్‌లు.ప్రాథమిక చదువు చదివిన తర్వాత పరిపూర్ణానంద వేదిక్ పాఠశాలలోచేరి, వేదాలను నేర్చుకున్నారు.వారి తల్లి దగ్గర కృష్ణయజుర్వేదాన్ని ఒక సంవత్సరం నేర్చు కున్నారు.దేశంలోని చాలా ఆశ్రమాలలోచేరి వేదాలను అధ్యయనం చేశారు.

ఋషీకేశ్‌లో ఆయన స్వామిదయానంద సరస్వతిని కలిసి, అక్కడితో వేదాలను అభ్యసించడం ఆపివేశారు. 1990లో స్వామి దయానంద సరస్వతికి ప్రియశిష్యుడుగా అయ్యారు. ఆయనవద్ద పరిపూర్ణానంద బ్రహ్మచర్య దీక్షను స్వీకరించారు. తరువాత 1995లో విశాఖపట్టణంలో గీత జ్ఞాన యజ్ఞంను ప్రారంభించారు.2000సంవత్సరంలో స్వామి దయానంద సరస్వతి ద్వారా పరిపూర్ణానంద సరస్వతి తన 32వ ఏట **"సన్యాస దీక్ష"**"చేపట్టారు. అప్పటి నుంచి ఆయన తెలుగు రాష్ట్రాల్లో ప్రతి గ్రామాన్ని పర్యటించి,అద్వైత సిద్ధాంతాలను మరియు సనాతన ధర్మాల గురించి ప్రచారం చేస్తున్నారు.

కేవలం వీరు ఆధ్యాత్మిక బోధనలకే పరిమితం కాకుండా,సామాజిక సేవలను కూడా చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో **"శ్రీపీఠం"**ను ఫిబ్రవరి 1999 (రథసప్తమి రోజు) స్థాపించారు.మే 2001లో ఈ పీఠం స్థాపన పూర్తయ్యింది.

**"శ్రీ"** అంటే వేదాంతంలో అర్థమేమంటే అన్నిటికీ మూలమని. జ్ఞానమంటే చాలా అర్థాలలో నున్న తాత్పర్యం ఏమిటంటే అభ్యసించడం అందుకని **"శ్రీపీఠం"** అంటే జ్ఞానవేదిక అని అర్థం. పరిపూర్ణానంద సరస్వతికి పూజ్యులైనటువంటి గురుదేవులు స్వామి దయానంద సరస్వతి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ,గణపతి,సుబ్రహ్మణ్యస్వామి మరియు శ్రీ ఐశ్వర్యాంబ సహిత సుందరేశ్వరస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. కాకినాడ–పిఠాపురం రోడ్డుకు 5కిలోమీటర్ల దూరంలోను,రైల్వేస్టేషన్ నుండి 10కిలో మీటర్ల (సామర్లకోట లేదా పిఠాపురం రైల్వేస్టేషన్లనుండి) వీరు **శ్రీపీఠం** పేరుతో ఒక ఆధ్యాత్మిక పత్రికను,అంతేగాక **"భారత్ టి.వి"**ని ప్రారంభించారు.వీరు ఆధ్యాత్మికతను,సనాతన ధర్మాన్ని మరియు వేద సాంప్రదాయాన్ని అంతటా వృద్ధిచేయడానికి చాలా గ్రంథాలను రచించారు. అమెరికాలోని డెల్లాస్‌లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 2002సంవత్సరంలో 228 అవధానాలకంటే ఎక్కువ ద్విగుణిత అవధానంతో కలిపి నిర్వహించారు. వివిధ తెలుగు ఛానల్స్‌లో పలు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు, ఇంకా ప్రవచనాలు చేస్తున్నారు.

## బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి



వీరు యం.ఏ.,(తెలుగు,సంస్కృతం) పి. హెచ్.డి చేశారు. శ్రీహనుమద్ ఆధ్యాత్మిక కేంద్రంను ఆరేపల్లిలో ప్రారంభించారు. సనాతన ధర్మజ్యోతి, సంపాదకులుగా వున్నారు. ప్రకాశంజిల్లా చీరాలలో సంస్కృత కళాశాలలో పనిచేసి రిటైర్ అయ్యారు. వీరు శ్రీహనుమాన్ విషయ సర్వస్వం,శ్రీహనుమద్ వ్రతం మరియు హనుమంత కథలు,శ్రీపరాసర సంహిత 16 భాగాలను,శ్రీహనుమాన్ దీక్ష,హనుమత్ శతకం,హనుమాన్ నవ అవతార చరిత్ర (హనుమంతుని యొక్క తొమ్మిది అవతారాలు గురించి) వంటి గ్రంథాలను రచించారు. హిందూ ధర్మం,హిందూ మతం,ఓం కారం,హిందూసరస్వం,పునర్జన్మ,సదాచారం హైందవ వాగ్మయం,విశిష్టత,గోమాత, దుర్గా సర్వస్వం వంటి పుస్తకాలను కూడా రచించారు. భక్తి,పూజా,ఓం,భక్తి ఛానల్స్‌లో ప్రసంగాలు,ధర్మసందేహాలకు సమాధానాలు మరియు మన **"యజ్ఞోపవతం"** పత్రికలో **"ధర్మసందేహాలకు సమాధానాలు"** ఇస్తున్నారు.




రామవరప్పాడు మసీదు తొలగింపుకు స్థలం మరియు నిర్మాణ నిమిత్తం రూ.50లక్షల చెక్కున ప్రభుత్వం అందజేసిన దృశ్యం.

## హిందువులకు ఒక న్యాయం, ముస్లీం,క్రైస్తవుల కొక న్యాయం

ఇదేనండి మనప్రభుత్వ విధానాలు. హిందువుల దేవాలయాలను వారిష్టాను సారం కూల్చివేసి, దిక్కున్నచోట చెప్పుకోండన్న రీతిలో వ్యవహరిస్తుంది.అదే ముస్లీం,క్రైస్తవ మతాలకు చెందిన మసీదులు,చర్చీలు అసలు కూల్చడానికే జంకుతారు. ఒకవేళ అలా కూల్చే పరిస్థితి ఏర్పడితే ఇలా. . .వారు కోరిన చోట స్థలం మరియు నిర్మాణానికి నిధులు ప్రభుత్వమే ఇచ్చింది.హిందువులు ప్రభుత్వ పాలకులైనా,భారతీయజనతాపార్టీవారు కేంద్రప్రభుత్వంలో వున్నా హిందువులకు పట్టిన గతి ఇది. మనమైతే చందాలు వేసుకొని దేవాలయాలు నిర్మించుకోవాలి.ఇది ఏ రాజనీతో పాలకులే చెప్పాలి.



# నాగుల చవితి / గరుడ పంచమి



- -

- శ్రీయం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు.



***క॥ ఫణీశ్వర: ఫణివర: ఫణామణి విభూషణ:।***
***ఫలద: ఫలహస్త(శ్రు ఫుల్లాం భోజ విలోచన ॥***

హైందవ సాంప్రదాయములోని పండుగలు-పబ్బా లలో నాగుల చవితి,గరుడ పంచమి పండుగలు విశిష్టమైనవి.ఏ పండుగలలో లేని ప్రత్యేకత వీటికున్నవి.ఇట్లు ఫణిగౌరికి (శైవము), అటు గరుడుని (వైష్ణవము) ఏక కాలంలో పూజించే మహత్తర అవకాశాన్ని కల్పించే పండుగలివి.

బ్రహ్మమానస పుత్రుడైన మారీచికి కళ అను భార్య వుండెను. వారి కుమారుడు కశ్యపుడు. ఇతడు దక్షప్రజాపతి పుత్రికలైన ధితి,అధితి,దనువు,అనాయువు,కాల,క్రోధ,పృధ, విశ్వ, సింహిత,కపిల,కదృువ,వినత లను పెళ్లాడి, సృష్ఠిని వివిధ విధాల పెంపొందించి, కశ్యప ప్రజాపతి అయ్యెను. దైత్యులు (ధితిసంతతి),దానవులు(దనువు సంతానం),దేవతలు(అధితి సంతానం),సర్పజాతి(కాద్రి వేయులు),పక్షులు(వినతి సంతతి). ఈ విధంగా వీరి సంతతి తామర కంపరగా పెరిగి,విశ్వమంతటా విస్తరించినది.

వారిలో కాద్రివేయులు (సర్పజాతి),పాతాళలోక వాసులు.వారిలో అనంతుడు,వాసుకి,శేషుడు,పద్మనాభుడు, కంబరుడు,కాళీ యుడు,తక్షకుడు,ధార్తరాష్ట్రుడు,శంఖపాలుడు అనువారలు శ్రేష్ఠులు. వీరిలో వాసుకి కాలకంఠుని కంఠాభరణం కాగా,అనంతుడు పద్మనాభుని కానుకయ్యెను.

***అనంతం,వాసుకిం,శేషం,పద్మనాభంచ,కంబళం***
***శంఖ పాలం,ధార్తరాష్ట్రం,తక్షకం,కాళీయం తథా***
***ఏతాని నవ మానాని నాగానాంచ మాహాత్మనే***
***తస్య విషభయం నాస్తి సర్వత్ర విజయీ భవేత్***

అర్థం: వీరిని స్మరించడం ద్వారా విష భయం ఉండదు. సర్వత్రా విజయం లభిస్తుంది.వారిలో వాసుకికి ఒక సోదరి వుండినది. ఆమె పేరు జరత్కారువు. ఆమెకు పెళ్ళీడు రాగానే తగిన వరునికై వాసుకి అన్వేషించసాగారు. ఆ ప్రయత్నంలో అతనికి తన సోదరి పేరే గల జరత్కారుడు (విప్ర వరుడు) ఎదురయ్యాడు. ఆతడు తన చెల్లెలకు తగిన తగిన జోడు అని తలంచి అతని వివరములను సేకరించాడు.

జరత్కారుడు వివాహం పట్ల విముఖత పెంచుకొని సదా తపస్సు చేసుకొను చుండెడివాడు. ఒకనాడు ఆతడు మార్గ మధ్యమున చెట్టునంటుకొని తల క్రిందులుగా వ్రేలాడుతున్న కొందరిని చూచాడు. ఆ వింత చర్యకు ఆశ్చర్యపడి వారిని చేరి అయ్యలారా! మీరెవరు? ఎందులకు ఈ విధంగా వ్రేలాడుతున్నా రు? ఇది ఏమైనా తపమా? నాకునూ తెలుపుడు. నేను నపీవలె తపమాచరించెద అని పలికెను.

అందులకు వారు మేము వాలఖిల్యులమను వారము. జరత్కారుని తాతముత్తాతలము. అతడు వివాహమాడని కారణంగా సంతతి పొందలేదు. **“అపుత్రశ్య గతిర్నాస్తి”**అని కదా వేద వచనము. అందు వలన ముందు గతులు పొందలేక అధోగతులమై వున్నాము. జరత్కా రుడు వివాహమాడి సంతతి పొందుతేనే తప్ప నాకు ఈ దుస్థితి తప్పదని దీనముగా పలికిరి.

అంతట వారి పలుకులతో జరుగుతున్న పొరపాటును జరత్కారుడు గ్రహించి,తన వలన కదా వీరికి ఈ దుస్థితి కలిగినది.వీరికి సద్ గతులు కలగాలంటే తాను సంతాన వంతుడు కావాలి. అందుకు తాను వివాహమాడాలని నిర్ణయించుకున్నాడు.

అట్టి తరుణంలోనే వాసుకి ఆతని సమీపించి తన మనసులోని కోరికను విన్నవించుకున్నాడు. దైవీకంగా తనకున్న పేరేగల కన్యక తనకు వధువుగా లభించడంతో ఆనందపడి ఆమెను పెళ్ళాడెను. కొంత కాలమునకు వారికి ఒక పుత్రుడు కలిగెను. అతనికి ఆస్తీకుడు అనే పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసిరి. ఆస్తీకుడును సకల విద్యలలోనూ ఆరితేరెను.

ఇలావుండగా పాండురాజు ముని మనువడైన జనమే జయుడు తన తండ్రియైన పరిక్షిన్ మహారాజు మరణమునకు తక్షణ కారణము తక్షకుడని తెలుసుకొని మొత్తం నాగజాతిపైనే కినుకు వహించి, ఆజాతి సమస్తాన్ని సర్వ నాశనము చేయ సంకల్పించి సర్వ యాగము చేయ మొదలు పెట్టెను. దాంతో ఎక్కడెక్కడో వున్న సర్పము లన్నీ కొట్టుకు వచ్చి హెూమగుండం నందు పడి మాడి చావ సాగినవి. ఆ విపత్తునుండి గట్టెక్కుట ఎట్లనో దిక్కుతోచక తర్జన భర్జనలు సాగించినవి. ఆ మహావిపత్తులో సర్పలెకం యావత్తు భయాందోళనతో తల్లడిల్ల సాగినవి. అంతట ఒక వృద్ధనాగము ఒకే పేరుగల భార్యభర్తల బిడ్డడైతే తమని ఈ ఆపద నుండి తప్పించగల సమర్ధుడని సూచించెను. అంతట వారికి జరత్కారుడు దంపతులు గుర్తుకు వచ్చినారు. వెంటనే వారు జరత్కారుని సమీపించి తమను ఆపద విపత్తునుండి కాపడమని మొర పెట్టుకొనిరి.

***జరత్కారు। జగద్గౌరీ। మానసా। సిద్దయోగినీ।***
***వైష్ణవీ నాగభగినీ। శైలి। నాగేశ్వరీ తథా।***
***జరత్కారు ప్రియా। ఆస్తీకమాతా। విషహారేతిచ।***
***మహాజ్ఞానయుతా చైవ సాదేవీ విశ్వపూజితా॥***

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**10వ పేజీ తరువాయి భాగం . . . .**



అవి దీన,హీన స్వరముతో ప్రార్ధింపగా,జరత్కా రుదును తన పుట్టినింటివారిని చుట్టూ ముట్టిన విపత్తుకు విచారించి,తన జాతిని కాపాడుకోదలచి, తన పుత్రుడైన ఆస్తికుని చేర పిలచి,ఆపదను వివరించి చెప్పి, ఎలాగైననూ జయమే జయనునిచే సర్పయాగము ఆపునట్లు చేయమని చెప్పినది.

అంతట ఆస్తికుడు అమ్మమాట మేరకు యాగం చేయుచున్నట్టి,జనమేజయుడిని సమీపించి,సమయోచిత సంభాషణా చాతుర్యంచే ఆతనిని మెప్పించి, సర్పయగం ఆపు నట్లు ఒప్పించెను. ఆ విధముగా సర్పయాగము ఆపబడిఇన దినము **" శ్రావణ శుద్ధ చవితి"** కావడంతో నాగులన్నియూ, ఆ దినమును పండుగ జరుపుకున్నవి. అదియే **"నాగుల చవితిగా"** ప్రసిద్ధి కెక్కెను.ఆ తర్వాత అది మెల్లగా భూలోకము నకు ప్రాకినది. సర్పములు తమ పంట పొలములందు తిరు గాడుటచే పంటలను పాడుచేయు మూషికాదులు పచ్చని పొలములు నిండుగా రైతు చేతికి రాసాగెను. దానితో సర్పముల నుండి పరోక్షముగా సాయం చెందుటచే వ్యవసాయదారులు తమ గ్రామ సమీపంలో రచ్చనొకటి గట్టి దానిపై నాగశిలా ప్రతిమను ప్రతిష్ఠింపచేసి,నాగుల చవితి నాడు పూజాదికములు చేయసాగారు.చివరకది సాంప్రదాయ విధానముగా కొనసాగు చున్నది. నాగ పూజలో పాముకు పాలు పోయుట కూడా ప్రధాన భాగమైనది. దీని వెనుక ఒక విచిత్రమైన కథను ప్రచారములో వున్నది.

అనగనగా ఒక ఊరు. ఆ ఊరులో ఒక బ్రాహ్మణుడు. అతనికి ఏడుగురు కోడళ్ళు. ఒకసారి కడపటి కోడలు తప్ప, తక్కినవారందరూ ఒకానొక సందర్భంగా తమ తమ పుట్టినిళ్ళకు వెళ్ళినారు. కోడలా! కోడలా! నీవు పుట్టినింటికి ఎందుకు వెళ్ళ లేదు అని చుట్టు ప్రక్కలు అమ్మలక్కలు అడిగారు. అందులకు ఆ కోడలు విచారంతో నాకు పుట్టినింట ఎవరూ లేరు. అందుచే పోలేదు. నాగరాజైన ఆది శేషుడే నాకు తల్లీ,తండ్రి,దైవము అన్నియును. ఆ స్వామియే వస్తే నేను వెళ్లగలను అని పలికినది.

ఆ చిన్న కోడలు ఎల్లవేళలా అనంతుని పూజించే పరమ భక్తురాలు కావడంతో ఆది శేషుడు ఆమె యందు అనుగ్రహించి,కరుణించి ఒక వృద్ధ బ్రాహ్మణ రూపముతో వచ్చి, ఆమె అత్తమాలతో మాటలాడి, తాను ఆ చిన్న కోడలికి మేనమామగా పరిచయం చేసుకుని వారిని ఒప్పించి, పండుగకు తాను తన ఇంటికి తీసుకొని వెళ్ళగలనని,అందులకు అనుమ తించమని అడిగెను. అందులకు వారునూ,సంతసించి, సమ్మ తించిరి.అటు పిమ్మట ఆ చిన్న కోడలుకు అసలు విషయం చెప్పి, తన వెంట నాగలోకమునకు తీసుకెళ్ళెను. తమ ప్రభువుతో వచ్చిన ఆమెను చూచి,నాగజాతి సమస్తము ఆమెను అభిమానించి, ఆదరించసాగినవి.

కాలమొక్కరీతి గడువదు కదా! ఒక ఉదయాన చిన్న కోడలు ఒక బరువైన ఇత్తడి దీపాన్ని పూజకై తెస్తుండగా,దారిలో పాము పిల్లలు ఆమె కాళ్ళకు అడ్డదిడ్డంగా రాసాగినవి. దానితో ఆమెకు భయం కలిగి, చేతులు వణకసాగాయి. ఆ తొట్రుపాటుతో ఆ దీపపు సెమ్మె చేజారి పాము పిల్లలపై పడి , వాటి తోకలు తెగినవి. గాయాలపాలై నొప్పి కలిగి, బాధ పెరిగిన పాము పిల్లలు ఆమెపై కోపము వహించినవి.

ఆ మరునటి దినముననేనాది శేషుడు ఆమెను అత్తగారింట దిగబెట్టి వచ్చినారు. ఆ సంగతి తెలుసుకున్న పిల్లపాములు ఆమెను చంపుటకు అదను దొరికనదని, ఆనందించి, భూలోకానికి వచ్చి, ఆమె ఇంటిని సమీపించినవి.

ఆరోజు **"కార్తీక శుద్ధ చవితి"** నాగభక్తురాలైన ఆ చిన్న కోడలు నాగపూజచేస్తూ వుండినది. పూజ ముగిసిన పిమ్మట ఆమె స్వామీ! నావలన పాము పిల్లలకు గాయలై బాధకలిగించినవి, ఆ పిల్లపాముల గాయాలు త్వరలో మాని,అవి సంతోషంగాఆ వుండునట్లు ఆశీర్వదించమని ప్రార్ధించసాగెను. తమ క్షేమానికై ప్రార్ధించుచున్న ఆమె వేదనను గమనించిన నాగులు తమ మనసును మార్చుకొని సంతోషంతో పూజలో వుంచిన పాలను త్రాగి, ఆ పాల గిన్నెలో రత్నాల హారమొకటి వుంచి,వెనుదిరిగాయి.

పూజానంతరం కళ్ళు తెరచి చూచిన ఆమె గిన్నెలో పాలు లేకపోవటము, రత్నాల హారము వుండుట చూచి, నాగదేవతలు తనను కరుణించి, పాలు ఆరగించి,రత్నాల హారమనుగ్రహించిన వని సంతసించినది.

ఈ వింత సంఘటన ఇరుగమ్మల,పొరుగమ్మలకు తెలిసి, తామునూ నాగారాధన చేసిన తమకు కూడా నాగదేవతలు రత్నాలహారము వంటి ఆభరణములనిచ్చి,అనుగ్రహించగలవని తలంచి,పుట్టవద్దకు వెళ్ళి పాలు పోసి నాగారాధన సాగించిరి. దానితో ఆ నాటినుండి ఇది ఒక ఆచారంగా,ఆనవాయితీగా మారి పోయి కొనసాగుచున్నది. మానవుడు ఆశాజీవి కదా! పాము పుట్టలో నుండును కనుక పుట్టకు కూడా,పూజార్హత వచ్చి చేరినది. పుట్ట మన్నును నాగుల ప్రసాదముగా భావించి, ఆ మట్టిని తమకు, తమవారికి చెవులకు,కన్నులకు రాసుకోవడం ఆరంభించినారు. దానితో తమకు చెవిటితనం కానీ,గ్రుడ్డితనం రావని నమ్మసాగారు.

సర్పములు సంపదలను ప్రసాదిస్తాయని,సంతాన భాగ్యం నందించగలదని,పంటల సత్ఫలితాలతతో దోహద పడగలవని

**మిగతా వచ్చేనెలలో . . .**

**11వ పేజీ తరువాయి భాగం . . . . .**



కాలక్రమేణా ప్రజలలో విశ్వాసం పెరిగినది. అందుకే సర్పారాధన అవశ్యమని "భవిష్యపురాణం" అంటున్నది.

ఈ విధముగా సర్పారాధన,నాగులచవితి, నాగపంచమి రోజులలోనే కాక,ఇటు సర్పరూపము, అటు మానవ రూపము కలిగిన శ్రీసుబ్రహ్మణ్యస్వామికి చెందిన "సుబ్రహ్మణ్య షష్ఠి" ఆది కృతిత్తిక వంటి రోజులలోనూ.ప్రతి మంగళ వారము ఆచరింపబడి ఆరాధింపబడుచున్నది. అందులోనూ నాగ భూషుడైన శంకరునకు శేషతల్పసాయి అయిన శ్రీశంకర్షణకు అత్యంత ప్రీతి పాత్రమైన కార్తీక మాసంలో వచ్చే **"నాగుల చవితి"** విశేష ఫలితాన్నిస్తుంది.

**ఇక గరుడిని వృత్తాంతానికి వస్తే . . .**

గరుడుడు వినతాదేవి కుమారుడు. కశ్యపప్రజాపతి సతులైన వినత,కద్రువలు సవతులు. వారి మధ్య సవతిపోరు అధికముగా నుండెడిది. ఆమాస్సర్యము రాను రాను పెరిగి,ఒకానొక కారణంగా వినత,కద్రువకు దాస్యం చేయవలసి వచ్చినది. ఈ సంగతి తెలిసి గరుడుడు ఎంతో బాధపడెను. తన తల్లి దాస్యవిముక్తికి తాను ఏమి చేయగలనని విచారించి, ఆపరిష్కార మార్గమును చెప్పమని సవతి తల్లియైన కద్రువను అడిగెను. ఆమె అమృతభాండమును తెచ్చియిచ్చిన నీ తల్లి దాస్యం తొలగుతుందని షరతు పెట్టినది.ఆ ఒడంబడికకు ఆనందించిన గరుడుడు అమృతం తెచ్చుటకై స్వర్గలోకమునకు వెళ్ళెను. అక్కడ ఎదురైన ఆటంకములన్నింటినీ అధిగమించి, అమృతభాండమును తీసుకొని తెచ్చి కద్రువకు ఇచ్చి తన తల్లి దాస్యమును తొలగించెను.ఆ శుభదినము గరుడుడుపుట్టినరోజు కూడా కావడంతో నాటి నుండి "గరుడ పంచమి" పరిగణించబడి మాతృమూర్తి దాస్యం తొలగించిన గరుడుని మాతృభక్తికి మెచ్చి, ఆతనిని పూజించు సాంప్రదాయం వచ్చినది.

*శ్లో॥ పాహి పాహి సర్పరూప, నాగదేవ దయామయా!*
*సత్సంతాన సంపత్తి దేహిమే శంకరప్రియా,*
*అనంతాది మహానాగరూపాయ వరదాయచ,*
*తుభ్యం నమామి భుజగేంద్ర సౌభాగ్య దేహిమే సదా*

॥ స్వస్తిరస్తు॥

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

# మీరు చదవదగిన పుస్తకాలు!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/


**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ. 35/-లు పంపిన రిజిష్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

*ప్రశ్న: కార్తీక మాసంలో దేవాలయాలలో దీపారాధన స్త్రీలు మాత్రమే చేయవలెనా?*

**జవాబు:** కార్తీకమాసంలో పురుషులు కూడా దీపారాధన చేయవచ్చును. అలా చేయాలి కూడా. నేడు పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా దేవాలయాలకు వెళ్ళుట,దీపారాధన చేయట ఎక్కువగుటచే ఆ స్త్రీల మధ్యకు వెళ్ళలేక మిన్నకుంటున్నారు.కార్తీక పురాణంలో దేవశర్మ అనే బ్రాహ్మణుడు తన కుమారుడైన శివశర్మతో నాయనా! నీవు దురాచరములకు లోనై వున్నావు.కార్తీక మాసంలో శివకేశవులను స్మరించి,సాయం సమయంలో శివాలయంలో దీపారాధన చేసినచో నీ పాపాలు తొలగిపోతాయని సలహా ఇచ్చాడు.కార్తీకమాసంలో చేయవలసిన దీపదాన విషయం పురుషులుగానీ,స్త్రీలు గానీ ఆచరించవచ్చునని స్పష్టంగా చెప్పబడింది.కార్తీకపురాణం 15వ అధ్యాయంలో కర్మనిష్టుడనే యోగపురుషుడు దేవాలయంలో పన్నెండు దీపాలను వెలిగించడం చూస్తాడు.మాతంగ మహామునితో పాటు అనేకమంది మునులు దీపారాధన చేసారు.కాబట్టి పురుషులు కూడా కార్తీకమాసంలో దేవాలయాలలో దీపారాధన చేయవచ్చును.

*ప్రశ్న: ఇంట్లో దీపారాధన చేయుట,స్త్రీలకు వీలుకాకపోయినచో,పురుషులు చేయవచ్చునా? స్త్రీలకు మాత్రమే అర్హత ఉన్నదా?*

**జవాబు:** తప్పక చేయవచ్చును.ఆ అవసరం చాలా సార్లు వస్తుంది.అది సహజం.స్త్రీలు గామాంతరం వెళ్ళిన సమయములలో, ఇబ్బంది వచ్చిన కాలాలలో భగవత్కార్యం ఆపరాదు కదా.కాబట్టి ఇంటింటా పురుషులు దీపారాధన చేయవలసి వస్తుంది. దీపారాధన ఆరిపోతే మరలా మంత్రం 108సార్లు పఠించి, మరలా దీపారాధన చేసి పూజ మరలా కొనసాగించాలి.ఈ విధి పురుషులను దృష్టిలో వుంచుకొని ముఖ్యంగా చెప్పిందే.మంత్ర విషయం కాబట్టి అందువలన పురుషులు దీపారాధన చేయడంలో తప్పులేదు.దేవాలయము లందు అర్చకులుగా వున్న పురుషులే దీపారాధన చేయడం చూస్తున్నాము కదా!



# జ్యోతిర్మార్గదర్శిని

- జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
డా॥ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో), పి.హెచ్.డి.,

అన్నలూరి కమల కుమారి,కందుకూరు.

*ప్రశ్న: నా ఆరోగ్యంబాగాలేదు.ఎన్నాళ్ళు ఇలా నేను అనారోగ్యంతో బాధపడాలి?*

**జవాబు:** మీరు ఉత్తరాభాద్ర నక్షత్రం 3వ పాదంలో మీనరీశి,మిథున లగ్నంలో జన్మించారు. మీకు కుజ మహాదశలో రాహు అంతర్దశ జరుగుచున్నది. 2018 ఆగష్టు నెల నుండి ఆరోగ్యం విషయాలలో మెరుగుగా ఉండును. చింతించ వలదు.ప్రతినిత్యం శ్రీసుబ్రహ్మణ్య స్వామి ఆరాధన మరియే శ్రీవేకటేశ్వర స్వామి స్తోత్ర పారాయణ మిక్కిలి మేలు చేయును. ఈ క్రింది శ్లోకము రోజుకు 41సార్లు జపం చేసిన కొంత ఉపశమనం కలుగును.

*శ్లో॥ నృశింహ కవచం వక్ష్యే ప్రహ్లాదే పురా॥*
*సర్వ రక్షాకవరం పుణ్యం సర్వోపద్రవ నాశనమ్॥.*

వెంకట నాగ ప్రసాద్,పాలకొల్లు.

*ప్రశ్న: నేను "చంద్రకాంత మణి"రత్నం ఉంగరంలో ధరించవచ్చా? మనశ్శాంతికోసం నేను పఠించాల్సిన మంత్రము,నామము తెలియజేయగలరు.*

**జవాబు:** కుంభ లఘ్నం తులారాశి,స్వాతి నక్షత్రం 2వ పాదంలో జన్మించారు. ప్రస్తుతం కేతు గ్రహ మహర్దశ 2011 సెప్టెంబర్ నుండి ప్రారంభమయ్యింది. మీరు ధరించవలసిన రత్నం **"విష్ణు వైడూర్యం"**.3క్యారెట్ల బరువుగలది.ఎడమ చేయి మధ్యవ్రేలుకు బంగారంలో తొడిగి ధరించాలి. చంద్రకాంత మణి ప్రస్తుతం అవసరం లేదు. మనశ్శాంతి కొరకు ఆదిత్యహృదయం రోజుకు 11సార్లు వినుట లేదా చదువుట చేసిన ఎంతో శ్రేయోదాయకం.ఈ క్రింది మంత్రములను నిత్యం మనసులో జపము చేయవలెను.

*శ్లో॥ ఓం భాగ్యవర్ధనాయ నమ:॥*
*ఓం శ్రేయ: ప్రదాయనమ:.*

# కృష్ణాపుష్కరాలు

(ఆగష్టు 12వతేదీ నుండి 23వరకు)




**కృ**ష్ణాపుష్కరాల సందర్భంగా తెలుగు రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఘాట్‌ల వివరాలు:- 1.కృష్ణఘాట్(మాగనూరు మండలం),2.పస్పులఘాట్(మక్తల్ ),3.నందిమల్ల ఘాట్(ఆత్మకూర్ ),4.రంగాపూర్ ఘాట్(పెట్టేరు), 5.బీచ్‌పల్లి ఘాట్(ఇతిక్యాల),6.నదీఅగ్రహారం ఘాట్(గద్వాల), 7.క్యాతూర్‌ఘాట్(అలంపూర్),8.గొందిమళ్ళ ఘాట్(అలంపూర్), 9.సోమశిలఘాట్ (కొల్హాపూర్,వి.ఐ.పి.జనరల్‌ఘాట్) 10.పాతాళ గంగ ఘాట్(మన్ననూరు),11.సంగమేశ్వరం ఘాట్ (కొత్తపల్లి), 12.పాతాళగంగ ఘాట్(శ్రీశైలం),13.లింగాలగట్టు ఘాట్ (శ్రీశైలం),14.నాగార్జునసాగర్ ఘాట్(గుంటూరు),15.సాగర్ శివాలయం ఘాట్(నాగార్జునసాగర్),16.సత్రశాల ఘాట్,17.దైదఘాట్,(అమరలింగేశ్వర స్వామి),18.ఇరికిగూడెం ఘాట్,19.పొందుగల ఘాట్, 20.వాడపల్లి శివాలయం ఘాట్,21.మహంకాళిఘాట్,22.మట్టపల్లి ప్రహల్లాద ఘాట్,23.వేదాద్రిఘాట్(పంచారామ నరసింహస్వామి దేవాలయం,జగ్గయ్యపేట మండలం),24.ముత్త్యాలఘాట్ (కృష్ణాదికి ఉత్తర వాహిని),25.ధరణికోట ఘాట్(అమరావతి),26. హరిశ్చాంద్రాపురం ఘాట్(తూళ్ళూరు మండలం),27.పవిత్ర సంగమం ఘాట్(ఇబ్రహింపట్నం మండలం),28.తాలయ్యపాలెం ఘాట్(తూళ్లూరు మండలం),29.ఫెర్రి ఘాట్,30.మహాఘాట్(విజయవాడ),31.సీతానగరం పుష్కర ఘాట్(తాడేపల్లె మండలం), 32.దుర్గాఘాట్(విజయవాడ),33.కృష్ణవేణజ ఘాట్(విజయవాడ),34.పద్మావతి ఘాట్(విజయనగరం),35.సిలుమూరు పుష్కరఘాట్ (కొల్లూరు మండలం),36.పెద్దపెరకలేపల్లి ఘాట్(దక్షిణ కాశి,మోపిదేవి మండలం),37.పెనుమూడి ఘాట్(రేపల్లెమండలం),38. కొత్తపేట ఘాట్ (అవనిగడ్డ మండలం),39.శ్రీపాదక్షేత్రం ఘాట్(త్రివేణి సంగమం,నాగాయలంక),40.సంగమప్రదేశం ఘాట్ (కోడూరు మండలం),

**భక్తులకు "యజ్ఞోపవీతం" వినతి:-**ఈ ఘాట్‌లలో ఎక్కడైన భక్తులు స్నానమాచరించవచ్చు. పిండప్రదానం చేయవచ్చు. కృష్ణానది అంటే కేవలం విజయవాడకే పరిమితమైంది కాదు.కృష్ణానది ప్రవహించేచోట్లలో ఎక్కడైనా పిండప్రదానాలు,పుణ్యస్నానాలు ఆచరించవచ్చు. స్నానమాచరించే వారు మట్టి వేయాలని కొందరు,మరికొందరు పసుపు,కుంకుమ,పూలను వేయాలని చెబుతున్నారు. ఇలాంటివి ఏవీ వేయకుండా వుంటే పర్యావరణం బాగుంటుంది. మనం స్నానమాచరించినపుడు ఎలా శుభ్రతతో నీరు వుండాలను కుంటామో, అలాగే మిగతావారు కూడా అలా భావిస్తారని గ్రహించాలి. అందువలన ఎలాంటి వస్తువులు నదిలో వేయకుండా(ఘాట్‌లలో) వుంటే మిగతావారు కూడా స్నానమాచరించేందుకు బాగుంటుందని గ్రహించాలి. మీరు వేసే పూలు,కుంకుమ,పసుపువంటి వన్నీ ఇపుడు కలుషితమైనవే. కెమికల్ కలుపుతున్నవే. వీటివల్ల కొందరికి కళ్ళు దెబ్బతినవచ్చు.మరికొందరికి ఆనారోగ్యపరమైన సమస్యలు ఈ కలుషిత నీరు స్నానం లేదా నోటిలో నీరు త్రాగినపుడు జరుగవచ్చు. ప్రవహించే నీరులోనే స్నానంగానీ,పిండప్రదానం చేయాలి. అలాగాక ఎక్కడ బడితే అక్కడ గుంటలో వున్న నీళ్ళలో చేయకూడదు.

***ధర్మసందేహం,సమాధానం:-కృష్ణా పుష్కరాల సందర్భంగా సంవత్సరం కాలం వివాహాది శుభకార్యములు ఆ తీరవాసులు చేయరాదా?***
**జవాబు:** చేయవచ్చు. పుష్కరాలు 12రోజులు మాత్రమే నిషేధం. గతంలో ఈ పిచ్చి ఆచారం ఎవరూ ఆచరించలేదు. ఈ విషయాన్ని మీరు పాత పంచాంగాలు చూస్తే అర్థం అవుతుంది. **గోదావరి మినహా 11 నదులకు ఇదే నియమము.**


**విజయవాడలో**
**యజ్ఞోపవీతం ఏజెంట్**
**శ్రీ దామర్ల రవీంద్ర**
**సన్‌ఆఫ్ వీరాంజనేయులు,**
**ఇంనె.14-162,ప్రభునగర్,**
**పోరంకి-521137,కృష్ణాజిల్లా.సెల్:9959322368**

**హైదరాబాద్‌లో**
**యజ్ఞోపవీతం ఏజెంట్**
**శ్రీ యం.పాండురంగారావు**
**రైసింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ,,**
**షాపునెం.5-4-778/1,అబీడ్స్,**
**హైదరాబాద్,సెల్:9666808857.**


"భుక్త్వారాజ వదాసీత గత్వా శతపదం శనై:"- భోజనం చేశాక నిదానంగా ఓ నూరడుగులు నడచి రాజులాగా ఠీవీగా సుఖంగా కాసేపు కూర్చోవాలి.

# బ్రాహ్మణ సమాజంపై,హైందవ సంస్కృతిపై విమర్శలెందుకు?

-శ్రీచదలవాడ లక్ష్మీనరసింహారావు,అధ్యక్షులు -పద్యసారస్వత పరిషత్,(జాతీయసంస్థ).ఒంగోలు.

## ఆ తెలివి బీసీలకు లేదు!

- **బ్రాహ్మణులపై దళిత, క్రైస్తవులే పోరాడాలి**
- **వేదాలకు వ్యతిరేకంగా రచనలు చేయాలి**
- **పుష్కరాలకు ఒక్కరూ పోకుండా చూడాలి..**
- **కంచె ఐలయ్య వ్యాఖ్యలు**



హైదరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): వేదాలు, బ్రాహ్మణులకు వ్యతిరేకంగా రచనలు చేయాలని ప్రొఫెసర్ కంచె ఐలయ్య పిలుపునిచ్చారు. ఐఆర్‌టీఎస్ రిటైర్డ్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్ రచించిన 'మెమొరీస్ ఆఫ్ దళిత్ సివిల్ సర్వెంట్' పుస్తకాన్ని బుధవారం హైదరాబాద్‌లో ఏపీ హోంశాఖ ముఖ్య కార్యదర్శి టి. ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంచె ఐలయ్య ప్రసంగిస్తూ... "ఈ దేశంలో బ్రాహ్మణ, అగ్రకుల ఆధిపత్యం నశించి... అంబేద్కర్, జ్యోతిబా పూలే కలలు నెరవేరాలంటే వేదాలకు వ్యతిరేకంగా రచనలు చేయాలి. బ్రాహ్మణులపై పోరాడే తెలివి వెనుకబడిన వర్గాలకు లేదు. క్రైస్తవులు, దళిత మేధావులే ఆ పని చేయాలి" అని సూచించారు. ఈ దేశంలో హిందుత్వం ఉండరాదని కూడా అన్నారు. గోదావరి పుష్కరాలకు ఒక్కరు కూడా వెళ్లకుండా క్రైస్తవులు, దళితులు చూడాలన్నారు. భరత్ భూషణ్‌లో మంచి సేవాగుణం ఉందని ప్రసాదరావు ప్రశంసించారు. స్వీయ అనుభవాలతో భరత్ భూషణ్ రచించిన పుస్తకం అందరూ చదవతగ్గదన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూళ్ల కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... భరత్ భూషణ్ రాసిన పుస్తకంలో ఎన్నో మంచి విషయాలున్నాయన్నారు. కడుపు నింపుకోలేని, కాలికి చెప్పుల్లేని వారి గురించి ఆలోచించే మంచి మనసు ఆయనకుందని పుస్తకం చదివాక తెలుస్తుందని చెప్పారు. తెలంగాణలోని రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులతో విజ్ఞానాన్ని పెంపొందించే జైభీమ్ దీక్ష చేయిస్తున్నామని తెలిపారు. దళితులు రచనల్లో మరింత శ్రద్ధ చూపాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకి మాదవరావు సూచించారు. ఈ పుస్తకాన్ని తన తల్లికి అంకితమిస్తున్నట్లు రచయిత భరత్ భూషణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు దళిత, క్రైస్తవ అధికారులు, ప్రముఖులు హాజరయ్యారు.

*ఇటీవల మన బ్రాహ్మణ సమాజంపై, హైందవ సంస్కృతిపై వస్తున్న విమర్శలు,కలిగిస్తున్న వేదనను మీతో పంచుకోవడానికే ఈ ప్రయత్నం.*

**1.బ్రాహ్మణులపై విద్వేష ప్రచారమా?**

***జవాబు:*** బ్రాహ్మణులు సోమరులు,పనిచేతకాదని,అట్టడుగు కులాలవారు పనిచేస్తే వారివద్ద నుండి మంత్ర తంత్రాల పేరుతో డబ్బులు వసూలు చేస్తారని, వారిచేత 10సంవత్సరాల పాటు చెప్పుల తయారీ వంటి పనులు చేయిస్తే వారికి సమానత్వం తెలిసి వస్తుందని,సమాజ ఉత్పత్తి రంగంలో బ్రాహ్మణుల పాత్ర ఏదీ లేదని,విద్వేషపూరిత విమర్శలు రావడం బాధాకరం. హిందువుల ఆరాధ్యదైవములైన శ్రీరాముడు,శ్రీకృష్ణుడు మున్నగు వారిని నిందించడం,చెట్లను,పుట్టలను,రాళ్ళను పూజించితే మెదడు బ్లాక్ అవుతుందని సన్యాసుల మెదడులు పనిచేయవని విమర్శించడం శోచనీయం.ప్రజాస్వామ్యంలో ఎంత వాక్ స్వాతంత్ర్యం వున్నా ఇతర కులాలను,మతాలను ఇలా విమర్శించడం హేయం కాదా? పై విమర్శలకు సమాధానం సమగ్రంగా ఇస్తే ఒక మహాగ్రంథమే అవుతుంది. కనుక సంగ్రహ వివరణ ఇది-

**2.ప్రాచీన భారత సమాజంలో ఎవరు బ్రాహ్మణుడు?**

భారతీయ సంస్కృతికి మూలమైన వేద ఇతిహాసాలలో అనేకచోట్ల బ్రాహ్మణ శబ్ద ప్రశక్తి కనబడుతుంది. మహాభారత గ్రంథంలో వేదవ్యాసుల వారి నిర్వచనమిది.-

***జన్మనా జాయతే శూద్ర:। కర్మణా జాయతే ద్విజ:। వేద పాఠంతు విప్రాణాం। బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణా:।***

***నజాతి: న కులం తాత,న స్వాధ్యాయ: శ్రుతం నచ,కారణాని ద్విజత్వస్య,వృత్త మేవాస్య కారణం॥*** -మహాభారతం శాంతిపర్వం

జన్మతే అందరూ శూద్రులే. కర్మలచే వేదాధ్యయనంచే బ్రహ్మజ్ఞానం నార్జించినవాడు "బ్రాహ్మణుడు" బ్రాహ్మణత్వానికి జాతి, కులము,వేదాధ్యయనము కారణములు కావు. సద్వర్తనమే కారణం.కనుక వేద విజ్ఞానియైన సదాచార సంపన్నుని నాడు బ్రాహ్మణుదని నట్లు విస్పష్టము. వేదములు మత గ్రంథములు కావు. అవి అంతరిక్ష లోహ విజ్ఞాన వైద్య ఆరోగ్య ధనుర్విద్యాభి శాస్త్రములతోను,సంగీత సాహిత్య శిల్ప నాట్యాది కళలతోను నిండిన తొట్టతొలి విశ్వవిజ్ఞాన భాండాగారములు

**3.ఉత్పత్తి రంగంలో బ్రాహ్మణుల పాత్ర లేదా?**

***జవాబు:*** పాశ్చాత్య శాస్త్రవేత్తల నిర్ణయం ప్రకారం వేద విజ్ఞానం క్రీస్తుకు పూర్వం 5000-10,000మధ్యకాలం నాటిది.లిఖిత గ్రంథాలు లభించని నాటి కాలంలో వేలాది సంవత్సరాలు మౌఖింగా నేర్చుకుని వల్లెవేసి భావితరాలకు ఆ విజ్ఞానాన్ని అందిం చిన బ్రాహ్మణులు సోమరులా? అడువులలో,ఆశ్రమాలలో నిశ్వార్థంగా, నిరాడంబరంగా జీవిస్తూ వైజ్ఞానిక సేవలు అందించిన మేధావుల పాత్ర ఉత్పత్తిరంగంలో లేదా? ఆధుని ఆర్థిక శాస్త్రంలో వస్తువుల, సేవల ఉత్పత్తుల రెండింటి ప్రాముఖ్యత చక్కగా వివరింప బడి లేదా? మృగప్రాయంగా వేటయే ప్రధాన జీవనాధారం గల ఆదిమ మానవ జీవితం వ్యవసాయరంగానికి పారిశ్రామిక రంగానికి పరిణామం చెందటంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతవహించింది. నేడు కూడా పాలకులు,ఉన్నతోద్యోగులు, ఇతర మేధావి వర్గాలు చేస్తున్నవి సేవల ఉత్పత్తియేగానీ,వస్తూత్పత్తి కాదుగదా?

**4.మధ్యయుగ ప్రభువుల పరిపాలనా కాలమున బ్రాహ్మణుల పాత్ర యేమిటి?**

జవాబు: భారత చరిత్రలో బ్రాహ్మణులు ఏనాడూ ప్రభువుల దోపిడీకి సహకరిచలేదు. వారి దుశ్చర్యలను ఖండించడానికి సక్రమమైన మార్గంలో నడపడానికి తమ శక్తి,యుక్తిలను ప్రయోగించారు, ఉపయోగించారు. అందుకు "స్వస్తి ప్రజాభ్య: పరిపాలయంతాం న్యాయేప మార్గేణ మహీ మహీశా:"(ప్రజలకు మేలు కలగాలి,పాలకులు ఈ భూమిని న్యాయమార్గమున పరిపాలింతురు గాక).

**5.ప్రస్తుత సమాజంలో బ్రాహ్మణుల స్థితి యేమిటి?**

***జవాబు:*** పూర్వం వైద్యులు,న్యాయవాదులు,ఉన్నతోద్యోగాది వృత్తులలో

మిగతా వచ్చేనెలలో . . .

15వ పేజీ తరువాయి భాగం . . . . .

వున్న బ్రాహ్మణ మేథావి వర్గం స్వతంత్రోద్యమంలో ముఖ్యపాత్ర వహించడం,ఎన్నో త్యాగాలు చేయడం,స్వాతంత్రానంతరం కుల,మత రాజకీయాలతో రిజర్వేషన్లతో వెనుబడటం చారిత్రక సత్యం. పల్లెల్లో స్థిర,చర ఆస్తులను పోగొట్టుకుని జీవవనోపాధికై పొట్టచేత పట్టుకుని వారు పట్టణాలకు చేరడం విదితమే. నేడు గ్రామాలలో అర్చకులు మాత్రమే దేవాలయాలలో నైవేద్యం కొరకై అత్యల్ప ఆదాయంతో జీవనం గడపడం వారి దైవ భక్తికి నిదర్శనం.

నేటి బ్రాహ్మణుల స్థితి గతులపై ఇటీవల జరిగిన అధ్యయనం అనేక ఆశక్తికర అంశాలను వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలలోని బ్రాహ్మణులలో 55శాతంకు పైగా దారిద్రరేఖకు దిగువ నున్నారు. వారి బాలబాలికలలో 44శాతం ప్రాధమిక స్థాయిలోను, 36శాతం ఉన్నత విద్యాస్థాయిలోనూ చదువులకు స్వస్థి చెప్పుచున్నారు. బ్రాహ్మణుల ఆదాయం ఇతరులతో పోలిస్తే 90శాతం వారి కంటే తక్కువ. బ్రాహ్మణ యువతలో నిరుద్యోగులు 75శాతం వున్నారు. వారిలో కొందరు రైల్వే కూలీలుగా ,రిక్షా కార్మికులుగా,సులభ సౌచాలయ నిర్వాహకులుగా,కార్పోరేట్ సంస్థల వాచ్‌మెన్‌లగా,సర్వర్లగా పనిచేయుచున్నారు.

**6.హిందువుల ఆరాధ్యదైవములపై హైందవ సంస్కృతిపై విమర్శలా?**

***జవాబు:*** భారతీయ సంస్కృతికి కుటుంబ నైతిక జీవనమునకు మూలమైన శ్రీరామాయణ కథానాయకుడు ఆరాధ్యదైవం శ్రీరామ చంద్రుడిని,రాజధర్మాలను చతుర్విధ పురుషార్థాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహాభారత దైవం శ్రీకృష్ణపరమాత్ముని నిందించుట తగునా? **రామాయణ మహాభారత ఇతిహాస కర్తలు వాల్మీకి మహర్షి,వేదవ్యాసుడు బ్రాహ్మణులు కాదు. హిందువుల పూజలు అందుకునే శ్రీరాముడు,శ్రీకృష్ణుడు, పరమేశ్వరుడు ఇటీవల గ్రామ గ్రామాన వెలసిన శ్రీషిరిడీ సాయినాథుడు బ్రాహ్మణులు కారు.హిందువు దైవములలో బ్రాహ్మణ జాతివారు ఎవరు? విశ్వామిత్ర,వశిష్టాది మహాఋషులు బ్రాహ్మణులా? ఇతి హాసాలలో నాటి బ్రాహ్మణుల కంటే ఉత్త ముడిగా తీర్చి దిద్దబడిన పాత్ర ధర్మవ్యాదుడు. హీన కులజుడు. ఇట్టి పాత్రలు రామాయణ మహాభారతాలలో ఎన్నో కలవు కదా!**

**7.హైందవ సంస్కృతి గొప్పతనమేమిటి?**

***జవాబు:*** అసలు మతం అనే పదం పడమటినుండి దిగుమతిఇ అయినదే. ప్రాచీనభారతంలో వున్నది హైందవ ధర్మం మాత్రమే. ఇక్కడ ప్రభుత్వం,మతం ఎన్నడూ కలిసిలేవు. ప్రభుత్వం హైదవ ధర్మాచరణ రెండూ రెండు వ్యవస్థలుగా వర్ధిల్లాయి. విశ్వామిత్రుడు ప్రభుత్వాన్ని వదిలి ధర్మాన్ని వరించాడు. అట్టి రాజర్షులు ఎందరో ఉన్నారు. అనంత భారత చరిత్రలో ప్రవర్తలను హింసించిన ఉరి తీసిన సంఘటలు కలనిపించవు. వేదాలను నిరసించిన బుద్ధభగవానుని వర్ధమాన మహావీరుని భారతజాతి గౌరవించినది. వారి ముందు మోకరిల్లింది. జాబాలి, చార్వాకులు మొదలగువారు నాస్తికులు. అయినా భారతజాతి వారిని శిక్షించలేదు. వారి ఆలోచనా విధానాన్ని సైతం తనలో ఇమర్చు కున్నది. భారత జాతిది తాత్విక చరిత్ర. రాజకీయ చరిత్ర కాదు.

**8.నేటి దుస్థితికి కారణమేమిటి?**

***జవాబు:*** ప్రాశ్చాత్య విద్యావంసులు భారతీయ సాహిత్య సంస్కృ తులను తమ చరిత్ర నాగరికతలను దృష్టిలో వుంచుకొని వ్యాఖ్యానించారు. ప్రాశ్చాత్యులు మనలను రాజకీయ బానిసలుగానే కాక, సాంస్కృతిక బానిసలుగా చేశారు. మనం వదిలించు కున్నది . రాజకీయ బానిసత్వాన్ని మాత్రమే. వారు మిగిల్చిన సాంస్కృతిక బానిసత్వం వెర్రితలలు వేస్తున్నది.

**9.బ్రాహ్మణ జాతిపై విమర్శల అంతర్యమేమిటి?**


***జవాబు:*** భారతీయ సంస్కృతిని హైందవ ధర్మాన్ని నాశనం చేయడమే ఈ విమర్శల పరమార్థం. అందుకు వారి మొదటి లక్ష్యం బ్రాహ్మణ జాతి. బ్రాహ్మణులు శాంతి కాముకులు. కర్మ సిద్ధాంత వాదులు. అహింసాపరులు కదా! వారిని ఎంత విమర్శించినా ప్రతిఘటన పెద్దగా రాదు.

**10.ప్రస్తుతం బ్రాహ్మణ జాతి కర్తవ్యమేమిటి?**


***జవాబు:*** కాలచక్ర గమని పరిణామంలో బ్రాహ్మణజాతి వెనుబడింది. అర్చకులు,పౌరోహితులు, చిన్న ప్రవేటు ఉద్యోగాల్లో వున్న బ్రాహ్మణ యువకులు ఎందరో వివవాహానికి కూడా నోచుకోనని దుస్థితిలో వున్నారు. ఈ జాతి స్థితి,గతుల పునరుద్ధరణకై బ్రాహ్మణ సంఘాలు, సేవా సంస్థలు,మేథావులు,ఇతర సంపన్నులు త్రిముఖ నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టాలి.

బ్రాహ్మణ్యానికి మూలమైన గాయత్రి ఉపాసన వంటి జప క్రియ కార్యకలాపాలను ప్రోత్సహించి,గోత్రము,ప్రవరలను మర్చి పోయే దుస్థితి నుండి యువతను కాపాడాలి.

గృహ వసతి,ఉద్యోగ కల్పన,వైద్య,విద్య సౌకర్యముల వంటి సంక్షేమ కార్యక్రమాలతో దారిద్ర్యరేఖకు దిగవనున్న వారికి తోడ్పడాలి.బ్రాహ్మణ జాతిలో రాజకీయాలకు అతీతంగా ఐక్యత సాధించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజాబలం వున్నవారికే కదా అవకా శం వుండేది. మేథావి వర్గమైన బ్రాహ్మణులు నేడు రాజకీయంగా,ఉద్యోగపరంగా వెనుకబడటానికి జాతి,జాగృతం కాకపోవడమే కార ణం. నేడు పట్టణాలలో కేంద్రీకృతమైన బ్రాహ్మణులు ఎన్నో చోట్ల రాజకీయాలను శాసించగల జనాభా శాతం కలిగియున్నారు.యువత నడుం బిగించి వారిని ఐక్యపరచాలి.నిశ్వార్థమైన నాయకత్వం కావాలి. కొన్ని త్యాగాలకైనా సిద్ధపడాలి.



# ఇంట్లో,దేవుడి ముందు పెట్టే నైవేద్యాన్ని దేవుడు స్వీకరిస్తాడా?



నైవేద్యం గురించి ఈ మధ్య ఒక సందర్భంలో ఒక గురుశిష్యుల మధ్య జరిగే సంభాషణల ద్వారా నాకు బోధపడేలా చేయడం జరిగింది.

ఒక గురువుగారి దగ్గర కొంతమంది శిష్యులు చదువుకొంటూ వుండేవారు. వారిలో ఒక పిల్లవాడికి ఇదే విధమైన సందేహం వచ్చి గురువుగారిని **" దేవుడు మనం పెట్టిన నైవేద్యం తింటాడా?,తింటే పెట్టిన పదార్థం ఎందుకు అయిపోలేదు."** అని ప్రశ్నించాడు. గురవుగారు ఏమి సమాధానం ఇవ్వకుండా పాఠాలు చెప్పసాగారు.

ఆరోజు పాఠం ***" ఓం పూర్ణమద: పూర్ణమిదం। పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే॥***
***పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావ శిష్యతే"*** అనే శ్లోకం-

పాఠం చెప్పడం పూర్తి అయిన తరువాత అందరినీ పుస్తకం చూసి శ్లోకాన్ని నోటికి నేర్చుకోమని చెప్పారు గురువుగారు. కొద్దిసేపటి తర్వాత నైవేద్యం గూర్చి ప్రశ్నించి శిష్యుడు దగ్గరకు వెళ్ళి నేర్చుకున్నావా? అని అడిగారు. నేర్చుకున్నాను అని వెంటనే అప్పుజెప్పాడు శిష్యుడు.శ్లోకం సరిగ్గానే చెప్పినప్పటికీ, గురవుగారు తల అడ్డంగా ఆడించారు. దాని ప్రతిగా శిష్యుడు, కావాలంటే పుస్తకం చూడండి అని గురువుగారికి పుస్తకం చూపించాడు.

శ్లోకం పుస్తకంలోనే వుందిగా నీకు శ్లోకం ఎలా వచ్చిందని అని అడిగాడు గురువుగారు. శిష్యుడికి ఏమి చెప్పాలో అర్థం కాలేదు. గురవుగారే మళ్ళీ అన్నారు. పుస్తకంలో వుండే శ్లోకం స్థూల స్థితిలో వుంది. నువ్వు చదివినప్పుడు నీ బుర్రలోనికి అది సూక్ష్మస్థితిలో ప్రవేసించింది. అదే స్థితిలో నీ మనసులో వుంది. అంతేకాదు. నీవు చదివి నేర్చుకోవడం వల్ల పుస్తకంలో స్థూల స్థితిలో ఉన్న శ్లోకానికి ఎటువంటి తరుగు జరగలేదు. అదే విధంగా **విశ్వమంతా వ్యాప్తి అయి పూర్ణంగా వున్న పరమాత్ముడు నైవేద్యాన్ని సూక్ష్మస్థితిలో గ్రహించి,స్థూల రూపంలో ఎటువంటి నష్టం లేకుండా చేస్తాడు. దాన్నే మనం ప్రసాదంగా తీసుకుంటున్నాం.** అని వివరణ చేశారు.

**-నేరెళ్ళ రాజశేఖర్.**

## ధర్మవరం పట్టణంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పోరేషన్ అవగాహన సదస్సు

అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణంలో శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో జులై 3వతేదీన పట్టణ శ్రీగాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పోరేషన్‌కు చెందిన వివిధ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశమునకు ధర్మవరం,ముదిగుబ్బ, బత్తలపల్లి మరియు తాడిమర్రి మండలాలలోని బ్రాహ్మణులు హాజరయ్యారు . ఈ సమావేశమునకు ముఖ్య అతిధిగా రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ హాజరయ్యారు. వీరితోపాటు అనంతపురం జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఏ.యల్.యన్.శాస్త్రి మరియు కార్యదర్శి శ్రీనివాస్‌లు హాజరయ్యారు.

**(కె.కృష్ణ కిషోర్,ధర్మవరం)**

## మధుమేహంకు కలబంద మొక్క నియంత్రణలో వుంచుతుంది.

వాషింగ్‌టన్: ప్రపంచవ్యాప్తంగా అందరినీ గడ గడలాడిస్తున్న వ్యాధి మధుమేహం. నియంత్రణ తప్ప నివారణ లేని ఈ వ్యాధి ప్రపంచమంతా ఆందోళన కలిగిస్తుంది. డయాబిటీస్ మందులు ప్రపంచవ్యాప్తంగా 3బిలియన్ డాలర్ల వ్యాపారం చేస్తున్నారు. ఐతే ఎప్పటి నుంచో హెర్బల్ మెడిసన్‌గా ఉపయోగిస్తున్న కలబంద (అలో వెరా) మధుమేహాన్ని నియంత్రణలో ఉంచడంలో చాలా గణనీయమైన పాత్ర పోషిస్తుందట.ఆఫ్రికా నుంచి వచ్చిన ఈమొక్క టైప్-2,డయాబిటీస్ రోగులకు సంజీవనిలా పనిచేస్తుందట. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని వాడితే వెంటనే బ్లడ్ షుగర్ లెవల్ సాధారణ స్థాయికి వచ్చేస్తాయట.అమెరికన్ పరిశోధకులు వెల్లడించిన ఈ ఫలితాలు (జర్నల్ ఆఫ్ ఆల్టర్‌నేటివ్ అండ్ కాంప్లిమెంటరీ మెడిసన్) మ్యాగజైన్‌లో ప్రచురితమయ్యాయి. ఈ కలబందను ఓరల్ సప్లిమెంట్ (నోటిద్వారా)గా తీసుకుంటే వెంటనే బ్లడ్ షుగర్ స్థాయిలతోపాటు హెచ్ బి,ఏ1కి (3నెలల కాలంలో హిమోగ్లోబిన్‌లో గ్లూకోజ్ శాతం) కూడా చాలావరకు తగ్గిపోతుందట.పర కడుపున 130యం.జి,/ డి.యల్. దాటిన, భోజనం తరువాత 200యం.జి/డి.యల్ దాటి బ్లడ్ షుగర్ ఉన్నవారు రోజూ కలబందను తీసుకుంటే చాలా తొందరగా వారి బ్లడ్ షుగర్ స్థాయి సాధారణ స్థితిలోకి వచ్చేస్తాయట. అలో బెరాను జ్యూస్ రూపంలో లేదా మాత్రల రూపంలో తీసుకోవడం డయాబిటీస్ రోగులకు ఎంతో మేలు చేస్తుందట.

**బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే *యజ్ఞోపవీతం*" మీ ఇంట్లో ఉండాల్సిందే!**




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటివిశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## కైక - వరాలు

శ్రీమద్రాయణంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం కైకవరాలు. కైక దశరథ మహారాజు చిన్న భార్య. కైకేయి రాజకుమారి అందాల రాశి. ధనుర్విదాన పారంగతురాలు. చురుకైనది. తనకు ఏది అవసరమొ దానికొరకు ఎంతటి కష్టమైనా సరే, నెరవేరేవరకు దీక్ష బూని సాధించగల పట్టుదల స్త్రీ. పూర్వం దశరధుడు దేవతల సహాయార్ధం సంబరుడు అను రాక్షస సంహారం చేయుటకై వెళ్ళెను. ఆ యుద్ధానికి వెళ్లటానికి యువరాణి కైక కూడా పట్టుపట్టెను.యుద్ధమంటే పూలపాన్పులు,షడ్రశోపేత ఆహారాలు,పట్టు పరుపులు,దాసదాసీల జనాల చేత సేవలు చేయించుకోవడం కాదని భయంకరమని శత్రువ్యూహాల నినాదాలు,ఆయుధాలు,క్రూరాతి క్రూరమగు బాణములు ఎదురుకోవలసి వచ్చునని ఆహాకారాలు,బీభత్సాలు,రక్తఆతాలు వుంటాయి.స్త్రీలు సున్నిత మనస్సులు కనుక యుద్దానికి తగరనియు,హాయిగా అత:పురాలలో స్త్రీల నడుమ విశ్రాంతి తీసుకోమని కోరెను. అయినా తన మొండితనం వీడక సతి వెంట యుద్ధానికి వెళ్ళెను. ఆయుద్ధంలో దశరధుడు అలసినపుడు రథ అశ్వములను ప్రక్కకు వెళ్ళి ఆ రాక్షసునితో కొంత తడవు యుద్ధంచేసి,పతి యొక్క అలసటను తీర్చెను. ముగ్ధుడై రెండు వరాలనిచ్చెను. కాల క్రమేణా ఆ విషయాలను మరచిపోయెను.

శ్రీరాముని ఆయోధ్యానగరానికి పట్టాభిషేకం చేయటం నిశ్చయించుకొని దశరధుడు తన మంత్రి మర్భలతో చర్చించుకొని,నిండు సభలో వారసుడిగా ప్రకటించెను. పెద్దకుమారుడు మహారాజు అనంతరం రాజ్యాభిషేకం చేయడం వారి ఆచారం. కొన్ని రోజులలో పట్టాభిషేకం చేయ నిశ్చయించెను. గురువులను,పెద్దలు,బ్రాహ్మణులను సంప్రదించి శుభ లఘ్నమున రాముడిని అభిషిక్తుడి గావించవెను. తెల్లవారుతుందనగా నాటి రాత్రి మందర కైక గృమ్హానికి చేరి,దుర్భోధ చేసెను. మొదట రామ పట్టాభిషేక వార్త విన్న కైకేయి,చాలా సంతసించి, రాముడే పట్టాభిషేకానికి సంతసించే మరియు తానే మొదట దానికి పలికి,రత్నాల హారం ఒకటి బహుకరించెను. మందర కైక పుట్టింటికి వచ్చిన జాతి.సమయం చూసి ఆమె మనసును చెడగొట్టెను. పూర్వం నీకు వరంగా ఇచ్చిన రెండు వరాలు కోరే సమయం నేడే నని బోధించెను. తినగ తినగా వేము తియ్యగా నున్నట్లు, చెప్పగా చెప్పగా, చెడుమాటలు మంచి మాటలుగా కైక మనసుకు ఎక్కెను. వెంటనే కోప గృహానికి వెళ్ళెను. దశరధుడు తన ప్రియ భార్యతో రాముడి విషయం చెప్పి సంతోషంగా ఆ రాత్రి గడుపుదామని వచ్చిన మహారాజుకి కైక ఉన్నట్టి స్థితిని చూసి,ఆందోలిత మనస్కుడై తన కోపానికి గల కారణం తెలపమని కోరెను.ఆమె రెండు వరాలలో శ్రీరామునికి తక్షణమే పద్నాలుగేళ్ళ వనవాసము, నా కుమారుడైన భరతుడికి పట్టాభిషేకం అమలు చేయవలసిందిగా కోరెను. అనుకోని ఈ ఘోర పరిణామానికి పిడుగు పడిన మానువలె దిగ్భ్రాంతి చెందెను. ఆమెను పలు రీతిగా బ్రతిమిలాడెను. నీకు ఇది తగదని హితవు చెప్పెను. కోపగించెను. శాపనార్ధాలు పెట్టెను. ఎన్ని చేసినా పట్టువాడనిదై తన మాట నిలబెట్టుకోమని ఆదేశించెను.

ఆ రాత్రి ఆ తండ్రికి కాళరాత్రి. అయోధ్యా పట్టణానికి పీడయైన రాత్రి. ఆ తెల్లవారుఝామున తన తండ్రిగారిని కలిసి ఆశీస్సులు అందుకొనడానికి వచ్చిన శ్రీరాముడు అక్కడ పరిస్థితిఇ భిన్నముగను,దు:ఖంగను కనిపించెను. తండ్రి మాట్లాడలేని వాడై వుండెను. అతని మాటలుగా కైక తన వరాలు రామునికి ఆజ్ఞగా జారీ చేసినది. తండ్రిమాటకై శ్రీరాముడు తన తమ్ముడి భార్యలతో తన వనవాసం జీవితం గడపడానికి బయలు దేరి వెళ్ళెను. శ్రీరాముని వియోగము వల్ల దశరధుడు ప్రాణములు కోల్పోయెను.అపుడు భరతుడు తన మేనమామ ఇంట ఉండెను. అత్యవసర సమావేశం చేసి,వశిష్ఠమహర్షి,మంత్రి సుముంతుడు వారిని రప్పించెను. వస్తూనే రాముడు లేని అయోధ్య,తండ్రి లేని స్వరాజ్యములు తలంచుకుని తీవ్ర దు:ఖం చెందెను. తల్లిని దుర్భాషలాడి అన్నఆరిని తిరిగి రాజ్యానికి రప్పించుటకై గంగానది దాటి రాముని వద్దకు చేరెను. మన్నించమని కోరెను. రాజ్యభారం వహించమని కోరెను. ఏది ఏమైనా తండ్రిగారి ఆజ్ఞ పాటించడం కుమారులుగా మన విధి. నేను రాలేను,నీవు తల్లిగారి కోర్కెను తీర్చమని అడిగెను.మరింత బాధతో ప్రాయోపవేశం చేయబోయెను. తమ్ముడి ఆ ప్రక్రియలను మాన్పించి, తన బదులుగా పాదుకలను ఇచ్చి పంపెను. అరణ్యవాసం అనంతరం తిరిగి రాగలనని పలికెను. భరతుడు నంది గ్రామము ఆయోధ్యానగరం వెలుపలనే ఏర్పరుచుకుని మునిలా జీవించెను. కైక వరాల వలన రాముడు అరణ్యాలకు వెళ్ళడం,రాక్షస సంహారం చేయడం,సీతాపహరణం,వానరసేన సహాయంతో రావణునిపై యుద్ధం జరిపెను. కైక వరాలు కోరడం నిమిత్త మాత్రురాలుగా యుద్ధకాండ చివర దశరధుడు స్వర్గమునుండి వచ్చినపుడు శ్రీరామునికి వినిపించెను.

మిగతా వచ్చేసంచికలో . . .

# రూ.లక్షా20వేల స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ఒంగోలు: ఒంగోలు బ్రాహ్మణసేవాసమితి వారు ఆధ్వర్యంలో బీద బ్రాహ్మణ విద్యార్ధులకు ఉచిత ఉపకార వేతనములు జులై 17వతేదీన 108మంది విద్యార్ధులకు రూ.లక్షా20వేలను పంపిణీచేశారు. ఇంటర్మీడియట్ నుండి పోస్టుగ్రాడ్యుయేట్ వరకు చదువుతున్న విద్యార్ధులకు ఆర్ధిక సహకారం అందించారు. అధ్యక్షులు సి.వి.యల్.సుబ్రహ్మణ్యం,కార్యదర్శి ధేనువకొండ వెంకట సుబ్బారావు,కోశాధికారి జి.యం.యం.యస్.శర్మ,కార్యవర్గ సభ్యులు యం.వి.శేషయ్య, భీమశంకరశాస్త్రి తదితరలు పాల్గొన్నారు.

# అమరేశ్వర ప్రసాద్‌కు ఘన సన్మానం



ప్రకాశంజిల్లా యర్రగొండపాలెంలో బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో జులై24వతేదీన శ్రీవాసవీ కన్య కాపరమేశ్వరి దేవస్థానంలో **"ఆంధ్రరత్నం"** అవార్డు మరియు మండల,జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాసులనాటి అమరేశ్వర ప్రసాద్ పదవీవిరమణ (పి.యం.పి. యు.పి.పాఠశాల,ప్రధానోపాధ్యాయులు) అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సన్మానసభకు యన్.శ్రీనివాసాచార్యులు అధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ కవి దేవులపల్లి విశ్వనాధం, పట్టణ పురోహితులు రెంటచింతల రామయ్య,సంఘ కార్యదర్శి అన్నమరాజు రమేష్,మంత్రి రమాసత్యమూర్తి,జి.హరిహరరావు,ప్రసాద్,నాగశ్రీ, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానిం చారు.అమరేశ్వర ప్రసాద్ ఉపాధ్యాయునిగాను,ప్రధానోపాధ్యాయునిగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు.దేవులపల్లి విశ్వనాధం తమ ప్రసంగంలో అమరేశ్వర ప్రసాద్ తమ వృత్తికి కట్టుబడి ఉన్నందునే పురస్కారాలు దాని అంతట అవే వచ్చాయని ఆయన అన్నారు.

## గరివిడిలో వేదగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం చైతన్యసదస్సు



విజయనగరం:జులై 24వతేదీన టి.యస్.యస్.రాజు కళ్యాణమండపం నందు గరివిడి వేదగాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాంభట్ల సుబ్బారావు మరియు దొర్లపూడి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ చైతన్య సదస్సు జరిగింది. దీనికి ముఖ్యఅతిధులుగా విజయనగరజిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కె.పి.ఈశ్వర్ ,పరమపూజ్య సద్గురు కృష్ణయాజి,జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ కో ఆర్డినేటర్ పేరి రామయ్యపంతులు హాజరయ్యారు. రామయ్యపంతులు మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ వివిధ పథకముల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో పాడతా తియ్యగా విజేత పరమేశ్ గానం శ్రోతలను అలరింపజేశారు. కృష్ణయాజి చేతుల మీదుగా చిరంజివి పరమేశ్‌ను సత్కరించారు. శంకర్,యస్. సురేష్.యం.సూర్య నారాయణ,టి.శ్రీరామమూర్తి,మురళి తదితరులు పాల్గొన్నారు. **(ద్వారకాశ్రీనివాస్)**



**వార్తలు**

## 6500మంది బ్రాహ్మణులకు రూ.వెయ్యి పెన్షన్

అమరావతి: రాష్ట్రంలోని బ్రాహ్మణులలో అనాధలు, వృద్ధులు, వితంతువులకు ఆర్ధిక చేయూత అందించేందుకు ఏ.పి. బ్రాహ్మణ కార్పోరేషన్ ప్రవేశ పెట్టిన కశ్యప ఆహార,నివాస పథకాన్ని సి.యం. చంద్రబాబు జులై 26వతేదీ ప్రారంభిం చారు. సాధారణ ప్రభుత్వ పెన్షన్ అందని 6వేల 500మంది బ్రాహ్మణు లకు నెలకు వెయ్యి చొప్పున పెన్షన్‌లు ఇవ్వ నున్నది. పథకంలో తొలిసారిగా ఇవ్వనున్న పెన్షన్‌లను చెక్కు రూపంలో సి.యం. ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు పాల్గొ న్నారు.

## విజయనగరంలో బ్రాహ్మణ సర్వే ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ ఐ.వి.ఆర్ కృష్ణారావు పిలుపు మేరకు విజయనగరం జిల్లాలో ఇంటింటా జిల్లా సర్వే కో-ఆర్డినేటర్ పేరి రామయ్య పంతులు ఆధ్వర్యంలో గత నెల జూన్ నెలాఖరులో ప్రారంభించారు.బ్రాహ్మణ కుటుంబ వివరాలతోపాటు, ఆధార్ కార్డు,రేషన్‌కార్డు,ఓటరు గుర్తింపుకార్డు, స్వంత ఇల్లు /అద్దెఇల్లు వంటి వివరాలు సేకరిస్తూ, ఏ.పి.బ్రాహ్మణ కార్పోరేషన్ పథకాల గురించి వివరాలు వెల్లడిం చారు. బ్రాహ్మణులు కార్పొరేషన్ పథకాల ద్వారా ఎలా లబ్ది పొందాలో వివవరిం చారు. **(ద్వారకాశ్రీనివాస్)**

**'యజ్ఞోపవీతం' జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

చదవండి! సాయిసన్నిధి

# చరిత్రకారుడు పి.వి.పరబ్రహ్మశాస్త్రి కన్నుమూత



హైదరాబాద్: పురావస్తుశాస్త్ర చరిత్రకారుడు,రచయిత పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రి (94) అనారోగ్యంతో ఒక ప్రవేట్ వైద్యశాలలో చికిత్సపొందుతూ మృతి చెందారు.ఆయన గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పెద్దకొండూరు గ్రామంలో 1922లో జన్మించారు. కొన్నేళ్ళుగా హైదరాబాద్‌లోని నల్లకుంటలో నివాసముంటున్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు వున్నారు.ప్రాథమిక విద్యాభ్యాసం అంతా గుంటూరు జిల్లానే పూర్తి చేశారు.1948లో బనారస్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ,పి.జి చేసి 1951నుంచి 1959వరకు వరంగల్‌జిల్లా జనగామంలో అధ్యాపకులుగా పనిచేశారు. 1959 నుంచి ఆంధ్రప్రదేశ్ పురావస్తుశాఖలో వివిధ హోదాలలో పనిచేస్తూ,1977లో డిప్యూటీ డైరెక్టర్‌గా పదవీవిరమణ చేశారు. చిన్నప్పటి నుండి రచనలంటే ఇష్టపడే ఈయన ఇప్పటి వరకు కొన్నివందల సంఖ్యలో వ్యాసాలు,రచనలు చేశారు. ఎన్నో చరిత్రలను బయటికి తీశారు. వందలాది శాసనాలు ప్రకటించారు. కాకతీయులు,శాతవాహనులు,రూరల్ స్టడీస్ ఇన్ యర్లీ ఆంధ్ర,శ్రీశైల చరిత్ర -సంస్కృతి,తెలుగు విజ్ఞాన సర్వస్వం చరిత్ర-సంస్కృతి వంటివి శాస్త్రి రచనల్లో కొన్ని బయ్యారం చెరువు శాసనం ఆధారంగా కాకతీయుల వంశానుక్రమణిక,కోటిలింగాల త్రవ్వకాల ఆధారంగా శాతవాహనుల కాలంనాటి వంశ నిర్ణయం,ఆంధ్రరాజుల పరిపాలన విశేషాల వంటివి బయటి ప్రపంచానికి చాటి చెప్పి చరిత్ర కారుడుగా పి.వి.పరబ్రహ్మశాస్త్రి ప్రసిద్ధిచెందారు.

**తెలంగాణాముఖ్యమంత్రి సంతాపం:** శాస్త్రి మరణం లోటని తెలంగాణాముఖ్యమంత్రి కె.సి.ఆర్. అన్నారు. శాస్త్రి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పుష్కర స్నాన సమయంలో చదవ వలసిన మంత్రాలు:-

***1.తీర్థ రాజ నమస్తేభ్యం సర్వలోకైక పావన ।***
***త్వయి స్నానం కరోమద్య భవబంధ విముక్తయే ॥***

ఈ శ్లోకాన్ని స్నాం ప్రారంభించే ముందు చదవాలి.

***భావం:***- తీర్థరాజునకు నమస్కారం. ఈ పుష్కర స్నానం భవబంధాల నుండి విముక్తి చేసి మోక్షాన్ని అనుగ్రహించాలని కోరుకోవడం.

***2.అపవిత్ర పవిత్రోవా సర్వావస్థాన్ గతోపావా ।***
***యస్మరేత్ పుండరీకాక్షం స: బాహ్యాభ్యంతర శుచి: ॥***

***భావం:***- అంతరశుద్ధి,బాహ్యాంతర శుద్ధి కలిగించేది దైవ నామ స్మరణ ఒక్కటే.నీటిని చేతితో తీసుకొని ఈ శ్లోకం పఠిస్తూ మనం నీళ్ళు జలకరించుకోవాలి.

3.ఈ మంత్రం ప్రస్తుం పుష్కరాలలో ఖచ్చితంగా చదవవలసినది-

***పావనిత్వం జగత్పూజ్యే సర్వ తీర్థ మయే శభే ।***
***త్వయి స్నాతు మనుజ్ఞాం మె దేహి కృష్ణే మహానది ॥***

## మన హిందూ సాంప్రదాయ ప్రకారం - శకునములు

-మనం నడిచే దారిలో స్త్రీ నెత్తిన మంచినీళ్ళ బిందె కానీ,కుండలో కానీ మనల్ని దాటుకుని వెళితే అది శుభ శకునం.
-మనం నడిచే దారిలో వితంతువు(ఒక వేళ గుండు చేయించుకున్న) మనల్ని దాటుకుని వెళితే అది అశుభం.
-ఎవరైనా మనదారిలో ఒక పక్షుల జంటను తీసుకెళుతుండగా చూసినా, అది శుభ సూచకం.
-మన ప్రవేశ ద్వారం( ఇంటి గడప) మీద నిలబడి తుమ్మిన అది అశుభం. దీన్ని నివారించలంటే అదే గడప మీద నిలబడే నెత్తిన పసుపు నీటిని చల్లుకోవాలి.
-మన ఇంటిలోకి ప్రవేశించుచున్న ఆవు శుభ సూచకంగా మన పెద్దలు చెబుతారు.
-మన దేవాలయంలో దేవునికి వేసిన పూలు దేవుడికి కుడి ప్రక్కన కింద పడినచో అది శుభసూచకం.
-మనం నడిచే దారిలో ఆవును,ఆవుతోపాటు దూడను ఒకేసారి చూచిన ఎడల అది శుభసూచకం.
-మన ఆంటిలో కానీ,కార్యాలయాల్లో కానీ బల్లి అరచిన అది అశుభం.
-మన ఇంటి ఆరుబయట కాకి అదే పనిగా అరస్తూవుంటే మన ఇంటికి ఎవరో బంధువులు వస్తున్నారని సంకేతంగా పెద్దలు చెబుతారు.

ధారా వాహికం

# సోదరి బృందంతో కృష్ణవేణి

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,

కృష్ణా పుష్కరం 2016

**వే**దంలా ప్రవహించే గోదావరికి పుష్కరాలు సమాప్తమయ్యాయి. ఇంక వెన్నెల వలె ప్రవవహించే కృష్ణవేణికి పుష్కరాలు ఆరంభమవుతాయి. భారతీయులు సనాతనధర్మాన్ని పాటించడం అంటే మక్కువ ఎక్కువ. ఆ సంస్కృతిలోని భాగమే పుష్కరాలు. కృష్ణానదే కాదు మన నదీ నదాలన్నీ భుక్తి దాయకాలు, ముక్తి దాయకాలు. ఆయా నదులకు ఉపనదులు వున్నాయి.అవీ అంతే. కృష్ణానదీకి భీమానది ఒక ఉపనది. ఆ భీమానది పండరీపురం చుట్టూ ప్రవహించేటపుడు అది తన పేరును చంద్రభాగానదిగా మార్చుకుంటున్నది. ఏకనాథుడు ఒక అభంగములో ఇలా వ్రాస్తాడు. **"నా తల్లి పుట్టిల్లు భీమానదీ తీరంలోని పండరీపురం,నా తల్లితండ్రులు రజామాయి విఠలులు,పండరీకుడు నా సోదరుడు,అతని కీర్తిని ఏమని వర్ణించేది,పాపాలను కడిగే పరమ పవిత్ర నది,చంధభాగ సాక్షాత్ నా సోదరి,జనార్ధనుని శిష్యుడైన ఏకనాథుడు తల్లి పుట్టిల్లును తలచుకుని శరణు పొందు తున్నాడు.భారత దేశంలో భీమానదే కాదు అనేక నదులు ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు అయ్యాయి. ఈ వాహినులు పుట్టినిల్లే కాదు.**

అప్పటిదాకా సాయి బాబా ద్వారాకమాయిలో వుండి భక్తులతో మాట్లాడినారు. హఠాత్తుగా సాయిబాబా ఇలా అన్నారు. "నేను ఇప్పుడే కాశీకి వెళ్ళి గంగా స్తానం చేసి వచ్చాను. ఇంకా స్నానం చేయడం ఎందుకు? ఈ మాటలు విన్నవారిలో ఒకరు కాశీభాయి,హంసరాజ్. ఆమెకు తెలుసు సాయిబాబా ఎపుడూ అసత్యమాడరని. అంతవరకు అక్కడే వున్న సాయి అందరూ చూస్తున్నప్పుడు అక్కడే వున్న సాయి గంగానదికి ఎపుడు వెళ్ళారు? ఎపుడు స్నానం చేసి వచ్చారు? అసలు సాయిలోని ప్రదేశం ఎక్కడ వున్నది? సాయిబాబా కాదు,దత్తాత్రేయుడు కూడా కాశీ అంటే గంగానదిలోనే స్నానం చేస్తాడు. ఎందుకంటే హిందువులకు అతి పవిత్రమైనది. వీలువుంటే గంగలో స్నానం చేయాలి. కొల్హాపూర్‌లో భిక్షచేస్తాడు దత్తుడు. ఇంకా తుంగభద్రానదీ జలాలను త్రాగుతాడు.సద్గురువుల శిష్యులు తమ గురువును గంగానదీ స్నానం చేయిస్తారు పవిత్ర జలాలతో.

***గంగోదకం తెచ్చి నీకు . ..*** సాయిబాబా గోదావరీ జలాలను గంగ అనేవారు. ఆయనకు మేఘశ్యాముడు అనబడే గుజరాతీ బ్రాహ్మణుడు భక్తుడుగా వుండేవాడు. సాయిని సేవింపుమని హరి వినసా అలనాటి డిప్యూటి కలెక్టరు,తన వంటవాడు మేఘశ్యాముని సాయి వద్దకు పంపే ఏర్పాటు చేస్తాడు. కానీ మార్గమధ్యంలో సాయి బాబాను ముస్లీం అని చెబుతారు. అది మనసులో నాటుక పోయింది మేఘునునికి.కానీ కార్యక్రమాన ఆయనకు సత్యం అవగాహన అయ్యింది. ఇక మేఘునకు సాయిబాబా శివుడు. సాయి శివుడని గ్రహించిన తరువాత అతనికి సాయీశ్వరునిపై భక్తి నిధి అయ్యింది. తన సాయీశ్వరుని బిల్వపత్ర పూజ ఇష్టమని తెలిసి, బిల్వపత్రాలను ఎంతో శ్రమించి తెచ్చి సాయిని పూజించేవాడడు. ఆ బిల్వదళాలు దొరికేటప్పటికి చాలా సమయం పట్టేది. అంతవరకు సాయి మధ్యాహ్న ఆరతి జరిగేది కాదు. శివుడు అభిషేక ప్రియుడు. ఒక సంక్రాంతినాడు సాయిని గంగా జలాలను తెచ్చి అభిషేకం చేయదలచారు మేఘుడు. సాయిని ఒప్పించారు మేఘుడు. 8మైళ్ళు చెప్పులు లేకుండా ,ఎండ మండిపోతున్నా బొందెను గోదావరీ జలాలతో నింపి,ఎంతో సంతోషంతో తన ఈశ్వరుడైన సాయికి అభిషేకం చేశాడు.పవిత్ర నదీజలాలతో గోవులను పూజించడం రివాజు.దయానంద సరస్వతి తన గురువు అయిన విరాజానందస్వామి గంగాజలంతోనే సేవించారు.

***ఇంకావుంది. మిగతా వచ్చేనెలలో. ..***


## బ్రాహ్మణ చారిటబుల్ ట్రస్ట్‌ల వివరాలు తెలపండి!

**మా పాఠకులకు పరిచయం చేస్తాం!!**

కృష్ణాజిల్లాలోని మచిలీపట్నంలో బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్టు పేరుతో గత 18సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో వున్న అనేకమంది విద్యార్ధులకు లక్షలాది రూపాయలను స్కాలర్‌షిప్‌లుగా అందజేస్తున్న విషయం మనం **'యజ్ఞోపవీతం"**పత్రికద్వారా తులుసుకున్నారు. ఇదే రీతిలో బ్రాహ్మణులకు వివిధ రీతులుగా (విద్య,వైద్యం,నిత్యవసర వస్తువుల పంపిణి,విద్యార్ధులకు హాస్టల్ వసతి,భోజన వసతి,వృద్ధాశ్రమం,బ్రాహ్మణ అనాధ పిల్లలలకు వసతి,భోజనం ఏర్పాట్లు,బీదవారికి డబ్బు ) సహాయంచేసే మీ సంస్ధల గురించి తెలియ జేయండి ఉచితంగా ప్రచురిస్తాం.నిర్వాహకుల ఫోటోలను కూడా ప్రచురించగలం.జిల్లా స్ధాయిలోను,డివిజన్ స్ధాయిలోను సహాయం అందించే సంస్ధలను కూడా మేము పరిచయం చేస్తాం.సంస్ధ ప్రారంభించిన సంవత్సరం.మీ కార్యవర్గం, వారిఫోటోలు,ఏఏ కార్యక్రమాలు చేపడుతున్నది ఫోటోలతో తెలపండి **ఉచితంగానే ప్రచురిస్తాం.**మీ అద్భుత అవకాశాన్నిచారిటబుల్‌సొసైటీవారు వినియోగించుకోగలరు. ఈ వివారాలన్నీ యజ్ఞోపవీతం కార్యాలయానికి పంపండి.

**-యజ్ఞోపవీతం, శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా,సెల్:9966250595.**

## అలరించిన అన్నమయ్య కీర్తనలు



కడప జిల్లా నందలూరులో వెలసిన శ్రీసౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవరోజు జులై 27వ తేదీన స్వామివార్ల సమక్షంలో కడపకు చెందిన సాగర సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీఅన్నమాచార్యులవారి కీర్తనలు వసంత లక్ష్మి,ఉమా,వెంకటేశ్వర్లు,కౌసిక్ బృదం రమణీయంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి కె.వి. సరోజా దేవి,ఉషారాణి,అరుణ,రమ,రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.(కైలాససాగర్)

### గురువుకు గౌరవ సత్కారం



కడప: గురుపూర్ణమి సందర్భంగా కడప సంగీత సాగర సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా॥ శ్రీనివాసమూర్తిని మరియు ప్రముఖ యోగా గురువు శ్రీమతి పద్మకు శిష్యబృందంచే గురుపూజ గావించి,వారిని సగౌరవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి కె.వి.సరోజ,విజయ, సుజాత,లక్ష్మి,లత,అరుణ,సుగుణ,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. (కైలాససాగర్)

## వెంకటగిరి శంకరమఠంలో గురుపూర్ణమి మహోత్సవం

వార్తలు



జులై 19వతేదీన శంకరమఠంలో మహోత్సవం వైభవంగా జరిగిఇంది.ఆరోజు ఉదయం 10 గంటల నుండి 1గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కారంపూడి మాధవయ్యశర్మ,కారంపూడి అంజయ్యశర్మ,స్మార్త వేదపండితులు చక్కగా నిర్వహించారు. తదుపరి అర్చన,నివేదన, ఆరతి భక్తులందరికి ప్రసాదవినియోగం జరిగింది.భక్తులందరూ అత్యంత ఉత్సాహంగా అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేరోజు సాయంత్రం గం॥6.30 నుండి భక్తులచే రవీంంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో నామసంకీర్తనా కార్యక్రమం రసవత్తరంగా సాగింది. తదుపరి ఆచార్య రావినూతల శివనారాయణ శర్మచే సత్సంగ ప్రవచనం,గురువే దైవం ఆధ్యాత్మజీవనంలో గురువు పాత్ర-శిష్యుని కర్తవ్యం అను అంశముపై వశిష్ఠ,శక్తి,వ్యాస,శుఖ,గౌడపాద,గోవిందాచార్య,శంకర ఆదిగాగల గురు పరంపరను ప్రస్తావిస్తూ గురువు శిష్యుని జీవిత గమ్యం ఎలా దరిచేరుస్తారని చక్కగా ఆశక్తికరంగా ప్రవచనం చేశారు.తదుపరి,తీర్థప్రసాదాలు వితరణ జరిగింది. (సూర్యనారాయణ)





## రాష్ట్రసమాఖ్య అధ్యక్షులు శ్రీకాంత్ పర్యటన విశేషాలు



కాకినాడ: అఖిలభారత బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ రెండురోజుల జిల్లా విస్తృతంగా జరిపిన పర్యటన విజయవంతమైంది. ఆయన రెండురోజుల జిల్లాల పర్యటనలో కాకినాడ,జగ్గంపేట, సామర్లకోట,కరప,యానాం,పిఠాపురం,గొల్లప్రోలు,అన్నవరం,తుని తదితర ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లాలో జరుగుతున్న బ్రాహ్మణ సర్వేల గురించి తెలుసుకున్నారు. అర్చకులు,పేద బ్రాహ్మణులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామలు,మండలాల వారిగా బ్రాహ్మణ సంఘాల వారితో చర్చించారు. ప్రభుత్వం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌వారు అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి సమగ్రంగా వివరించారు. ఈ పథకాలకు ఎవరు అర్హులు,పథకాలను ఎలా లబ్ధిపొందాలన్న విషయాలను గురించి తెలిపారు. అలాగే బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ గురించిన వివరాలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుని పర్యటన బ్రాహ్మణ వర్గాల్లో ఆత్మస్థైర్యం నిలిచింది. ఇప్పటివరకు ఏవిధమైన ఆదరణలేక జిల్లాలో రెండవ వర్గం ప్రజలుగా గుర్తింపబడి చీదరింపులు ఎదుర్కొంటున్న తమకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ అండగా వుంటుందని జిల్లా బ్రాహ్మణ సంఘనేతలు అన్నారు. ఈయన వెంట మాదిరాజు శ్రీనివాస్,చిరంజీవి కామర్స్,అయ్యప్ప,సాంబశివరావు, జగన్నాధరావు,అరుణ్‌కుమార్,బాబు,అల్లంరాజు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన వేదసభలు-నిర్వహించనున్న సభల వివరాలు

సేకరణ:శ్రీగుళ్ళపల్లి శివశర్మ

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం దత్తఆశ్రమం (అష్టలక్ష్మిదేవస్థానం)లో శ్రీశ్రీశ్రీగణపతి సచ్చితానందస్వామి,శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద స్వామీజీల అనుగ్రహంతో 41పౌర్ణమిల పారాయణం (19-7-2016)న జరిగింది.దత్త భక్తులు వేదాభిమానులచే దత్తాశ్రమం కిటకిటలాడింది.ఇదేరీతిలో 42వ పౌర్ణమి వేద పారాయణం,ఆగష్టు 18వతేదీన,43వ పౌర్ణమి వేదపారాయణం సెప్టెంబరు 16వతేదీన,44వ పౌర్ణమి వేదపారాయణం అక్టోబరు 15వతేదీన ఈ వేదపారాయణంలో పాల్గొన్న వేదపండితులు నవంబరు 14వతేదీన మైసూరు దత్తాశ్రమ పీఠాధిపతిచే ఘన సన్మానం జరుగునని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

17-7-2016 ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా రేలంగిలో శ్రీలక్ష్మీనరసింహ దేవస్థానంలో సూర్యసిద్ధాంత పంచాంగ కర్తల సమావేశం జరిగిఇంది. తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ ప్రసాద సిద్ధాంతి అధ్యక్షతన జరిగింది. దివంగత ప్రభాకర పూర్ణయ్యసిద్ధాంతిగారి కుమారుడు హనుమత్ సాద్ధాంతి గృహంలో ఆతిథ్యం ఏర్పాటు చేయబడింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పంచాగకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రముఖ వేదపండితుడు గుళ్ళపల్లి శివశర్మ నేతృత్వంలో బ్రహ్మాండమైన వేదపారాయణ జరిగింది.తంగిరాల శ్రీనివాససిద్ధాంతి కార్యక్రమం సమన్వయం చేశారు. శ్రీసూర్యసిద్ధాంత పంచాగ కర్తలందరూ ఒకే వాక్యముగా పంచాంగం చేయాలని గుళ్ళాపల్లి శివశర్మ కోరారు.తొలి ఏకాదశిరోజు తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో శ్రీప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో 19వ వార్షిక వేదసభ జరిగింది. విశ్వనాధ గోపాలకృష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు. గుళ్ళాపల్లి సీతారామచంద్ర ఘనాపాఠి వేదస్వస్తి నిర్వహించారు. గుళ్ళాపల్లి దత్తాత్రేయ ఘనాపాఠి శ్రీపాద రామకృష్ణ సోమయాజి,శ్రీపాద మాణిక్యఘనాపాఠి తదితరులు ప్రసంగించారు.వేదశాస్త్ర పండితులను ఆధ్యాత్మిక గురువు చంద్రాభట్ల గణపతిశాస్త్రి ఘనంగా సత్కరించారు. స్థానిక వేదపండితులు మహంకాళి వెంకటరమణ అవధాని కార్యక్రమ సమన్వయం చేశారు.

## ఆగష్టు,సెప్టెంబరు నెలలో పశ్చిమగోదావరి జిల్లాల్లో జరుగు వేద సభలు

ఈ క్రింద పేర్కొన్న తేదీలయందు ఆయా ప్రాంతాలలో వేద సభలు నిర్వహించబడును. ఆశక్తి వున్నవారందరూ పాల్గొనవచ్చు.

16-8-2016 మంగళవారం,17-8-2016లలో ఆకివీడు,ఐ.భీమవరం,ఉండి అగ్రహారములలో సభలు జరుగును.

18-8-2016 గురువారం సకలాభివృద్ధి నిలయం తరిపల్లె.

19-8-2016 శుక్రవారం గుళ్ళపల్లి సీతారామావధాని వేదశాస్త్ర పరిషత్,ఇరగవరం.

20-8-2016 శనివారం ఉదయం శ్రీశింగేరిపీఠ పరిపాలిత రామలింగేశ్వర దేవస్థానం,పరిమెళ్ళ.(కొలచిన రామంగారి సభ)

20-8-2016 శనివారం సాయంత్రం తుమ్మలవారి సత్రం వేదశాస్త్ర సభ,తణుకు.

21-8-2016 ఆదివారం ఉదయం కడియాల కామశాస్త్రి వేదసభ,తణుకు.

21-8-2016 ఆదివారం సాయంత్రం తుమ్మలపల్లివారి సత్రం,తణుకు.(బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయఘనాపాఠి వేదశాస్త్ర పరిషత్ సభ)

22-8-2016 సోమవారం ఉదయం కన్యకాపరమేశ్వరి దేవస్థానం,తణుకు.అనంతరం

22-8-2016 సోమవారం తోపర్రు హనుమద్దాసుగారి సభ.తణుకు.సాయంత్రం కానూరు అగ్రహారంలో రెండు సభలు.

23-8-2016 మంగళవారం ఉదయం.నిడదవోలు శివాలయంలో సభ.తరువాత మధ్యాహ్నం. తిమ్మరాజుపాలెంలో దేవులపల్లి వారి ఇంట్లో సభ.అనంతరం తోట సత్యమ్మ దేవస్థానంలో సభ.అనంతరం మునగాల దీక్షితులు గాయత్రీ కాఫీవర్కు వారి ఇంట్లో సభ,24-8-2016 నుండి 16-9-2016 వరకు తూర్పుగోదారి జిల్లాలో సభలు జరుగును.


10-9-2016 శనివారం నల్లకుంట శంకరమఠంలో ఆహ్వానిత పండితులచే వేదసభ.

18-9-2016 ఆదివారం ఉదయం.పశ్చిమగోదవరి జిల్లా పోడూరులో సభ.19-9-2016 సోమవారం సాయంత్రం నరసాపురంలో సభ.ఈ సభలలో ఆయాసభల నియమానుసారం అన్ని వేదముల పండితులకు,అన్ని శాస్త్రముల పండితులకు సత్కార్యములు చేయబడును.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకుగర్వపడు,**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు.**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి.**



# పౌరోహిత్యానికి ధర నిర్ణయిస్తారా?



విజయవాడ: కృష్ణాపుష్కరాలు సమీపిస్తున్న కొద్దీ అదే స్పీడ్‌లో వివాదాలు తెలరపైకి వస్తున్నాయి. పుష్కరాల సందర్భంగా ఒక్క విజయవాడ నగరానికే దాదాపు 3కోట్లమంది యాత్రికులు తరలివస్తారనే అంచనాతో ప్రభుత్వం కోట్లాది రూపాలయుల వెచ్చించి భారీ ఏర్పాట్లు చేస్తున్నది. ఈనేపథ్యంలో అనేక ప్రాంతాలనుంచి పౌరోహిత్యులు కూడా విజయవాడకు వచ్చేందుకు ఆశక్తి చూపుతుంటే జూన్ 30తోనే దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని,కొత్తగా దరకాస్తులు స్వీకరించబోమని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. గోదావరి పుష్కరాల సందర్భంగా అన్ని జిల్లాల్లోనూ దరకాస్తుల స్వీకరణ జరుగగా, విజయవాడ,గుంటూరు,కర్నూలలో మాత్రమే దేవాదాయశాఖ సహాయ కమీషనర్ కార్యాలయాల్లో మాత్రమే ఈ ప్రక్రియ జరిగింది. ఒక్కో జిల్లాల్లో 3000చొ॥న 9వేల దరకాస్తులు రాగా,ఐ.డి.కార్డులు జారీచేసేందుకు అధికారులు వడపోత కార్యక్రమం చేపట్టారు. అయితే దరకాస్తులు చేసుకున్న వారందరికీ ఐ.డి.కార్డులు ఇవ్వడమే కాకుండా గోదావరి పుష్కరాల్లో ఏర్పాటుచేసినట్లు తత్కాల్ కౌంటర్లు ఏర్పాటుచేసి అప్పటికప్పుడు వచ్చేవారిని కూడా సమ్మతించాలని బ్రాహ్మణ పౌరోహిత్యసంఘ నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా గోదావరి జిల్లాల నుంచి అధికసంఖ్యలో పౌరోహితులు వస్తుంటే వారినుంచి దరకాస్తులు తీసుకోవడం లేదు. ఏ ఘాట్‌కు ఎంతమంది అవసరమో అంచనా వేసినామని,అసలు విజయవాడలో వున్నవారందరినీ అనుమతించడమే కష్టంగా వున్నదని దేవాదాయశాఖ అధికారులు చెపుతున్నట్లుగా బ్రాహ్మణ యువజన సమాఖ్య అధ్యక్షులు,న్యాయవాది సూరంపూడి కామేష్ తెలిపారు.**పుష్కరస్నానాలకు గోదావరి జలాలు పనికి వస్తాయి కానీ,ఆ ప్రాంత పురోహితులు పనికిరారా అని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.** దీనిపై దేవాదాయశాఖామంంత్రి మాణిక్యాలరావును సంప్రదించగా అనుమతించే విషయంలో సానుకూలంగా స్పందిచారని వారన్నారు. ఈ విషయమై **దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ సత్యనారాయణను సంప్రదించగా కొత్తగా దరకాస్తులు స్వీకరిచడం లేదని ఏ ఘాట్‌కు ఎంతమంది అవసరమో అధికారులు నిర్ధారించారని, మరోనాలుగు రోజుల్లో ఐ.డి.కార్డులు పంపిణీచేస్తామన్నారు. ఇది ఇలావుంటే ప్రభుత్వం పౌరోహిత్యులకు పూర్తి చార్జీలు నిర్ణయిం చడంపై కూడా విమర్శలు తలెత్తున్నాయి. పిండ ప్రధానాలకు రూ.500,నోములు,దానాలకు రూ.300,సంకల్పము, ఇతర విధులకు రూ.200లు నిర్ణయించారు. 12ఏళ్ళకు వచ్చే పుష్కరాల్లో ఒక్క పౌరోహిత్యుల సేవలకే వెల నిర్ణయించారు కానీ, ఇతర కుల వృత్తిదారులకు ప్రధానంగా ఆటో,లాడ్జీలు,హొటళ్ళలో తినుబండాలకు ధర నిర్ణయించకుండా,దోపిడీని ప్రోత్సహిస్తారా? అని బ్రాహ్మణ సంఘాలవారు ప్రశ్నిస్తున్నారు.**

## ఈ క్రింద పేర్కొనబడిన వారి ధర్మకర్తల మండలిలో బ్రాహ్మణసోదరుల నియామకం జరిగింది.

తణుకుకు చెందిన చుండూరి శేషాద్రిశాస్త్రి బి.జె.పి పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.నటరాజసీతారామ సుబ్రహ్మణ్య దేవస్థాన పాలకవర్గ సభ్యులుగా నియమితులైనారు.పశ్చిమగోదావరిజిల్లా ఇరగవరంకు చెందిన స్వయంభూపాలేశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా టి.డి.పి.కి చెందిన తంగిరాల నాగసత్య నరసింహమూర్తి నియమితుల య్యారు.పురాణపండ జోగయ్యశాస్త్రి టి.డి.పి పార్టీ కిచెందిన వ్యక్తి శ్రీనటరాజసీతారామ సుబ్రహ్మణ్యదేవస్థాన పాలకవర్గ సభ్యులుగా నియమితులైనారు. వీరూ తణుకుకు చెందినవారే.

పేతలి సత్యశ్రీనివాస-టి.డి.పి.అధ్యక్షులు తణుకులోని శ్రీసీతారామచంద్ర ఆంజనేయ దేవస్థానం అధ్యక్షులుగా నియమి తులైనారు.

శ్రీమతి వారణాసి వరలక్ష్మి -బి.జె.పి.ధర్మకర్త శ్రీసూర్యదేవాలయం,తణుకు నియమితులైనారు.

యర్రాప్రగడ భాస్కరరావు-టి.డి.పి.ధర్మకర్త శ్రీసూర్యదేవాయలం,తణుకు,నియమితులైనారు.

మోదుకూరి వెంకట రమణ-టి.డి.పి.ధర్మకర్త,శ్రీసోమేశ్వరస్వామి దేవస్థానం,తణుకు నియమితులైనారు.(శివశర్మ)

"వజ్రం వజ్రేన భిద్యతే"- వజ్రాన్ని వజ్రమే కోస్తుంది కానీ,మరొకటి కోయలేదన్నది అర్థం.సంస్కృత సామెత.

# 62 కాదు 64 కళలు అంటారు అవి ఏమిటి?

***62 కాదు. చతుష్షష్టి కళలు అంటారు. అనగా 64. వీటినే విద్యలు అని కూడా అంటారు. ఈ లెక్కలో కూడా కొన్ని మత భేదాలు వున్నాయి. కొందరు వేదాలన్నింటినీ ఒక్కటిగా లెక్కించారు. కొందరు వాటిని నాలుగుగా చూపారు.***

1.వేదం, 2.శాస్త్రం, 3.ధర్మశాస్త్రం(స్మృతి), 4.వ్యాకరణం, 5.జ్యోతిష శాస్త్రం, 6.ఆయుర్వేదం, 7.సంగీత శాస్త్రం (గాంధర్వం), 8.కవిత్వం, 9.స్వర శాస్త్రం, 10.సాముద్రిక శాస్త్రం, 11.కొక్కోకం(కామశాస్త్రం), 12.శకున శాస్త్రం, 13.మల్లయుద్ధ విద్య, 14.గారుడం, 15.వాక్చుమత్కృతి, 16.అర్ధ వేదం, 17.దేశభాషా పాండిత్యం, 18.వివిధ లిపి జ్ఞానం, 19.లేఖనం, 20.రథగమనం, 21.రత్న పరీక్ష, 22.అస్త్రవిద్య, 23.పాకశాస్త్ర జ్ఞానం, 24.శిక్ష, 25.వృక్షదోహదాలు, 26.ఆగమ శాస్త్రం, 27.ఇంద్రజాలికం (గారడి), 28.కల్పం, 29.కుట్టుపని, 30.శిల్పశాస్త్ర నైపుణ్యం, 31.రస విద్య(బంగారం చేయడం-రసవాదం), 32.నృపాలనిధి (రాజనీతి శాస్త్రం), 33.అంజన విశేషాలు,(కాటుకలు), 34.వాయుజల స్ధంభన, 35.ధ్వని విశేషం, 36.ఘటికా శుద్ధి, 37.పశురక్షణ, 38.విహంగ భేదా గమన విద్య, 39.చిత్రలేఖనం, 40.అభినయ శాస్త్ర విద్య, 41.దొంగతనం, 42.వాస్తుశాస్త్రం, 43.మణిమంత్రౌషధ సిద్ధి, 44.లోహకార విద్య, 45.స్వప్న శాస్త్రం, 46.అష్ట సిద్ధులు, 47.వడ్రంగం, 48.మూలికౌషధ సిద్ధి, 49.చర్మకారక విద్య, 50.గణిత శాస్త్రం, 51.నూతికాకృత్యం, 52.కార్యకారణ విద్య, 53.చరాచారాన్యదాకరణం, 54.తంతు విద్య, 55.యోగ విద్య, 56.వ్యవసాయం, 57.ప్రశ్నశాస్త్రం, 58.వ్యాపారం, 59.మిగ్రబేధం, 60.వేట, 61.తురగారోహణ విద్య, 62.అంకారాలు, 63.ఉచ్చాటనం, 64.నృత్యం. వీనిలో కొన్నింటిని తీసివేసి కొందరు అదృశ్య విద్య,దాతు పరీక్ష,శాంతి,నాటకం,పురాణం,సుషీణా,అనర్ధముణ అనేవాటిని చేర్చారు.

- సూర్యప్రదీప్.యస్.



## పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

## సంధ్యాకాలంలో మనం తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?

*గత సంచిక తరువాయి . ..*

సంధ్యాకాలం విశిష్టత ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. లక్ష్మీదేవి అనుగ్రహించే కాలం సంధ్యాకాలం. యోగశక్తిని పెంచుకోవడానికి అనుకూలించే కాలం సంధ్యాకాలం. అటువంటి సంధ్యాకాలంలో వీలయినంత శుచి,శుభ్రత,ప్రశాంతతలు పాటిస్తే మనికి జీవనం చాలా చక్కగా నడచును. అందుకే మన పెద్దలు శుచి,శుభ్రత,ప్రశాంతతలు దృష్టిలో ఉంచుకొని కొన్ని నియమాలు అందించారు. ఉభయ సంధ్యలోను మనం మన నివాస పరిసరాలు శుభ్రం చేయడం,స్నానాధికములు పూర్తి చేయడం,ఉభయ సంధ్యలలోను దీపారాధన చేయడం అవకాశం వున్నంత వరకు దైవారాధన చేయడం,ధ్యానంతో మౌనముతో ప్రశాంత చిత్తం కోసం మెడిటేషన్ చేయడం వంటివి ఏర్పరచారు. అందుకే స్త్రీలకు సంధ్యాకాలంలో యిల్లు వదిలి వెళ్ళవద్దని పెద్దలు చెబుతారు. యిల్లు ఊడవడం,కేశాలంకరణ,బట్టలు ఉతకడం వంటివి సంధ్యాకాలం పూర్వమే పూర్తి చేయాలి. యిటువంటి నియమాలు పాటించిన వారి ఇంట లక్ష్మీ స్థిరముగా ఉంటుందని,అంతేగాక ప్రాంతీయ ఆచారాలు కూడా తెలుసుకొని ప్రవర్తించడం చాలా అవసరం. ప్రాత:సంధ్యలో ఇంటి ముందర ముగ్గు ఇల్లాలు వేయుట,సాయంసంధ్యలో తులసి దగ్గర దీపం వెలిగించడం ద్వారా కుటుంబసభ్యుల సమస్యలు తీరగలవు.

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన. -సంపాదకులు

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**

## మీ కోసం

## అధికారికంగా మీ పేరు మార్చుకోవాలంటే . . .

ప్రస్తుత మీ పేరును అధికారికంగా మార్చుకోవాలంటే అనుసరించాల్సిన పద్ధతిని ప్రభుత్వం 1997 డిశెంబరు8వ తేదీన జారీ చేసిన జి.ఓ నెం.619 ఉత్తర్వులలో పేర్కొన్నది. దీనిప్రకారం రాష్ట్రానికి చెందిన వ్యక్తిపేరును మార్చుకోవాలంటే ముందుగా సంబంధిత తహశీల్దార్‌కు నిర్దిష్ట ఫారం (అనెగ్జర్-1)తో దరఖాస్తు చేసుకోవాలి.అందులో తమ పేరు మార్చుకోవాలనే విషయాన్ని తెలుపుతూ,భారతదేశ పౌరుడిగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరాలి. దరఖాస్తుతో పాటు న్యాయవాది నోటరీ అఫిడవిట్ సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని ధృవీకరణ పత్రం పొందుపరచాలి. పేరును ఎందుకు మార్చాలన్నది వివరించాలి. అనంతరం దరఖాస్తు పత్రాన్ని తహశిల్దార్ కార్యాలయంలో అందజేయాలి. దీనిపై సిబ్బంది విచారణచేసి ఇందులో వున్న సమాచారాన్ని బట్టి దరఖాస్తుదారుడు దేశ పౌరుడిగా గుర్తింపు పొందడానికి అర్హుడని ఓ ధృవపత్రాన్ని తహశిల్దార్ జారీ చేస్తాడు.ఆ ధృవపత్రంతోపాటు పేరు మార్చుతూ గజిట్‌లో ప్రచురించాలని రాతపూర్వకంగా ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమీషనర్‌కు దరఖాస్తు చేయాలి.గజిట్ పబ్లికేషన్‌కోసం సాధారణ స్థితిలో రూ.50/-లు,అసాధారణ పరిస్థితుల్లో రూ.375/-లు ఫీజు చెల్లించాలి. ఈ ఫీజు సొమ్మును కమీషనర్ ప్రింటింగ్ మరియు స్టేషనరీ పేరుతో హైదరాబాద్‌లో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ తియ్యాలి.పేరు మార్చుతో ఆర్డినరీ గజెట్ పత్రం 3నెలలలోపు, ఎక్స్ట్రార్డనరీ గెజిట్ పబ్లికేషన్ 15రోజుల్లో జారీ అయ్యే అవకాశం వుంది. గజిట్‌లో ప్రచురితమైనప్పటి నుంచి పేరు మారినట్లు లెక్క. అనంతరం ప్రజలకు తెలిసేలా దినపత్రికలలో పేరుమార్పు ప్రకటన ఇవ్వాల్సి వుంటుంది.

## మీరు తింటున్నది  ప్లాస్టిక్ బియ్యమేమో గమనించండి!



ఇటీవల అసియాలోని ఒక పరిశోధన ద్వారా తెలిసిందేమిటంటే . . . మనం తినే బియ్యంలో ప్లాస్టిక్ తయారయిన బియ్యం కలుస్తున్నాయి. మీడియా సోషల్ నెట్ వర్కు వారు దీన్ని ధృవపరుస్తూ వారు ప్రజలకు తెలియజేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.అందుచేత జాగ్రత్తగా గమనించి కొనండి.

ఈ విషయం మొట్టమొదట చైనాలో తరువాత వియత్నాం మరియు భారత దేశంలో కనుగొన్నారు. ఈమధ్యకాలంలో ఇది ఇండోనేషియా నుండి యూరప్ వరకు ఎగుమతి చేయబడుతున్నట్లు వెల్లడయ్యింది. ఇంకా అమెరికా వారి వద్ద వరకు ఈ రకం కల్తీ ప్లాస్టిక్ బియ్యం సరఫరా కావడం లేదు. వినియోగదారులు ఆయా బ్రాండ్లను గమనించి కొనండి. ఈ  కల్తీగల బియ్యం తింటే కడుపుకు సంబంధించిన వ్యాధులు వస్తాయి. ఈ ప్లాస్టిక్ బియ్యం నిజం బియ్యంలాగే వుంటాయి. కాబట్టి వీటిని మామూలు బియ్యంలో కలిపిన మనం గుర్తించలేము.కాబట్టి బియ్యం తినడం మంచిది కాదు . కొంతమంది పత్రికలవారు తెలియజేసినదేమంటే ఈ ప్లాస్టిక్ బియ్యన్ని ఆలుగడ్డలు మరియు సింథటిక్ రెజిన్ కలిపి చేస్తున్నారని వెల్లడయ్యింది. మార్కెట్‌లో బియ్యం విక్రయించేవారికి కూడా ఈ ప్లాస్టిక్ బియ్యం గురించి తెలియకుండానే విక్రయిస్తున్నారు.




## శివుడు కన్నీటితో ఏర్పడిన కొలను పాకిస్తాన్‌లో . . .

పాకిస్తాన్‌లోని చాక్వాజ్ అనే గ్రామానికి 40కిలోమీటర్ల దూరంలో కథాస్‌రాజ్ మందిర్ అను పేరుగల గుడి ప్రక్కనే వున్న కొలనులో చాలా ప్రత్యేకత వుంది. ఈ కొలను గురించి అనేక కథలు అక్కడ ప్రాచుర్యంలో వున్నాయి.ఇది మహాభారతం నాటిదని,శివుని కన్నీటితో ఏర్పడిందని ఓ ఇతిహాసం వుంది. ఇప్పుడు దాని గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. తన సతీదేవి మరణించిన తరువాత శివుడు అమితంగా దు:ఖించాడట. ఈ దు:ఖక్రమములో శివుడి రెండు కనుల నుండి కన్నీరు ధారలుగా కారసాగిందట. ఈ రెండు కన్నుల నుండి ద్రవించిన నీరు రెండు కొలనులుగా ఏర్పడినవట. అందులో ఒక కొలను రాజస్తాన్‌లో వుండగా,మరొకటి పాకిస్తాన్‌లోని కథాస్‌రాజ్‌మందిరం అట.


పాండవులు తమ నాలుగేళ్ళ వనవాసంలో భాగంగా పాండవులు ఈ కొలను దగ్గర నివాస మున్నారట. ఈ కొలను యొక్క విశిష్టతను తెలుసుకుని దాని ప్రక్కన ఏడు మందిరాలు కట్టించారట. సంవత్సరంలోని అన్నిరోజుల్లో ఈ కొలనును సందర్శిస్తారు.ఇది 200అడుగు లోతు వున్నది.


# ముద్రలు ఇలా వేయండి! అలా ఆరోగ్యాన్ని పొందండి!!































బ్రాహ్మణుడు సమాజానికి
ఆదర్శవంతంగా వుండాలి.
అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.
-యజ్ఞోపవీతం

## విజయనగరంలో ఘనంగా జరిగిన ఉచిత పరిచయవేదిక

విజయనగరం జిల్లా బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ వధూవరుల ఉచిత వివాహ పరిచయవేదిక జులై 24వ తేదీన మహారాజా సంస్కృత కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధిగా కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ పేరి రామయ్యపంతులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఐక్యవేదిక అధ్యక్షులు పదపర్తి సాంబశివశాస్త్రి ,ఉపాధ్యక్షులు తాటికొండ రాజకామేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. బ్రాహ్మణులు శాఖాబేధం,ప్రాంతీయ బేధం విడనాడాలని, వధువుల తల్లితండ్రులు పరిచయవేదిక విషయంలో చొరవ తీసుకోవాలని, వారి పిల్లల వివరాలు పరిచయవేదికలద్వారా గాని మరే ఇతర సంస్థల ద్వారాగానీ వివరాలుఇచ్చి వివాహాలు జరుగుటకు సహకరించాలని కోరారు. డి.శ్రీనివాస్,బి.సూర్యప్రకాశరావు,శ్రీమతి గుమ్మలూరు పద్మలత మొదలగు వారు పాల్గొన్నారు. **(ద్వారకా శ్రీనివాస్,విజయనగరం)**

**యజ్ఞోపవీతం**

వివరాలకు:
9966250595.

**మాసపత్రికకు ఓ తోటి బ్రాహ్మణుడిగా గర్వపడుతూ ముగ్గురు చందాదారులను చేర్పించండి!**

"శ్వ: కార్య మధ్య కుర్వీత"- రేపటి పనిని ఇవాళే చేయాలి,అంటే దేనిని ఎన్ని ఇబ్బందులు ఎదురయినా వాయిదా వేయరాదన్నది అర్థం.-మహాభారతం


# హాస్య బ్రహ్మ శంకరనారాయణ కవిత



## ఓ మై డియర్



ఓ మై డియర్!
ఎందుకా ఫియర్?
నీ జాకెట్ స్లీవ్‌లెస్
నా రాకెట్ మార్వెలెస్



ప్రణయ రాగం క్లాస్‌మేట్
అనురాగం ఫిష్‌ప్లేట్
నాభి నుండి జనియించిన మ్యూజిక్
అరె! గుండెలకే గండి కొట్టు లాజిక్
స్వీట్‌కన్న స్వీటైనది నాకున్నది ఒకే హార్ట్
స్వీట్‌బర్డ్ హృదయాన్నే వేటాడే ఎక్స్‌పర్ట్
చేస్తాను ప్రేమరసం పార్సిళ్లు
ఎక్స్‌పోర్ట్
చూస్తాను నీవు చేయు ప్రేమజల్లు
ఇంపోర్ట్
నాకున్నది ఒకే ఒక్క ప్యారీ
అదే నాకు మక్మల్ పూరీ
చెబుతావే ఎప్పుడు సారీ
చేసుకునేదెలా నిన్ను మ్యారీ

మన గుండెల్లో ప్రేమజల్లు ఫుల్లు
విరి దండల్లో రాకెట్టుల థ్రిల్లు
చేస్తుందా ఆనందం డ్రిల్లు
ప్రేమ గంట కొడుతున్నది
మొట్టమొదటి బెల్లు



మనిద్దరం లవర్స్
కొట్లాటకు డైవర్స్
ఉన్నాయి పద బవర్స్
చూద్దాం పద ఫ్లవర్స్
మన ప్రేమకు లేదులే స్ట్రక్చర్
ఇవ్వలేను దాన్ని గూర్చి లెక్చర్
గీస్తావా దాన్ని చూచి పిక్చర్
చెయ్యబోకు మైడియర్
నా లేఖకు సెన్సార్
ఇస్తావా వెనువెంటనే



హాస్యబ్రహ్మ శంకరనారాయణ

1974 జనవరిలో అచ్చయిన శంకర నారాయణ కవితా సంపుటి 'అగ్ని' సంగీతంలోని ఓ గేయం

## కేంద్రప్రభుత్వనోటిఫికేషన్లు

## విద్యా,ఉద్యోగ సమాచారం

**ఇండియన్ రైల్వేస్:2016 అక్టోబరులో నోటిఫికేషన్ వెల్లడి**
మొత్తం ఖాళీలు: 60,000(వేరు వేరు విభాగాలు)
విద్యార్హత: నోటిఫికేషన్ విడుదల చేసిన తరువాత,వారు అప్లయ్‌చేసే పోస్ట్‌ను బట్టి విద్యార్హతలు వుంటాయి.
మెట్రిక్,డిప్లమా,గ్రాడ్యువేట్,బి.ఇ.,(బి.టెక్) వంటి విద్యార్హతలు ఉండాలి.
జీతం: నోటిఫికేషన్‌లో వెల్లడిస్తారు.
ఖాళీల వివరాలు: ఇండియన్ రైల్వేస్-2016 అక్టోబరులో 60,000ఖాళీలను భర్తీచేయడానికి అవకాశం కల్పించబోతున్నారు.
ఇందులో 2000ఖాళీలు ఇంజనీర్లకు,మిగతావి ఇతర గ్రాడ్యుయేట్లకు కల్పించ నున్నారు.
అభ్యర్థులు కంప్యూటర్ వ్రాత పరీక్షను వారి రాష్ట్రంలో కేటాయించిన రైల్వే సెంటర్లలో వ్రాయవచ్చు.
అప్లికేషన్ ఫీజు: ఆఫ్‌లైన్ అప్లయ్‌చేసే అభ్యర్థులు రిక్రూట్‌మెంట్ బోర్డు పేరుపై రూ.100/- డి.డి.పంపాలి.
అభ్యర్థుల ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయబడుతారు.
అక్టోబరు 2016లో విడుదలయ్యే ఈ నోటిఫికేషన్లకు అప్లయ్‌చేయాల్సిన ఆఖరుతేదీ 31-12-2016 వుండవచ్చు.

**పదవ తరగతి,ఇంటర్ అభ్యర్థులకు పోస్టల్ ఉద్యోగాలు**
డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ పోస్టులు: పోస్టలు అసిస్టెంట్స్ -మొత్తం పోస్టులు 16,పోస్టుమెన్‌లు: 28,షార్టింగ్ అసిస్టెంట్ పోస్టులు:7,మల్టీ టాస్కింగ్ స్టాఫ్(యం.పి.యస్) -15పోస్టులు, వయోపరిమితి-25సంవత్సరాలు (జనరల్),ఇతరులకు-27సం॥లు,అర్హతలు: షార్టింగ్ అసిస్టెంట్- ఇంటర్మీడియట్,పోస్టుమెన్-పదవ తరగతి,యం.పి.యస్- పదవతరగతి ఉత్తీర్ణత/ఐ.టి.ఐ,జీతపు స్కేలు: రూ.5,200నుంచి రూ.20,200వరకు,ప్లస్‌గ్రేడ్ -పేస్కేల్ -రూ.1800 లేదా రూ.2000 లేదా రూ.2,400,దరఖాస్తుకు తుది గడువు: 14-8-2016,
బి.ఎస్.యన్‌లో 2700 జే.ఇ.పోస్టులు: మూడేళ్ళ డిప్లొమా లేదా బియస్సీ లేదా బి.టెక్‌లో ఎంపిక చేసిన కోర్సులు చదివిన విద్యార్థులు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు.ఆన్‌లైన్ పరీక్ష ద్వారా నియామకాలు జరుగుతాయి. మొత్తం 27 సిర్కల్స్‌లో కలుపుకుని 2700ఖాళీలు వున్నాయి.ఏ.పి,తెలంగాణా సర్కిల్‌లో మొత్తం 76ఖాళీలు.వీటిలో 18ఓ.సి,21ఓ.బి.సి,12ఎస్సీ,5ఎస్టీ,2దివ్యాంగులకు రేటాయించారు.జులై నెల 10నుండి దరఖాస్తుచేసుకుంటున్న దీనికి ఆగష్టు10వరకు గడువు. సెప్టెంబరు 25వతేదీన హైదరాబాద్‌లో (ఒకే పరీక్షా కేంద్రం)జరుగును.

**ఆంధ్రప్రదేశ్‌లో...** ఆంధ్రప్రదేశ్‌లో 4వేల 548 పోలీస్‌కానిస్టేబుల్స్ నోటిఫికేషన్ వెలువడింది.

ఏ.పి.పి.యస్.సి ద్వారా 4009 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ఇప్పటికే సిలబస్‌ను విడుదలచేయడం జరిగింది. తర్జనభర్జనల అనంతరం పాత పద్ధతితోనే పరీక్షలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.
ఆగష్టు నెలాఖరులోగా గ్రూప్-1 పరీక్షలకు నోటిఫికేషన్ జారీ కాగలదని భావిస్తున్నారు.ఆ తర్వాత గ్రూప్-2,గ్రూప్-3నోటిఫికేషన్లు జారీ కాగల అవకాశం వున్నది.గ్రూప్-3లో పంచాయితి సెక్రటరీలు కూడా వున్నవి.
ఏ.పియస్.ఆర్.టి.సి.లో 1467 బ్యాక్‌లాగ్ పోస్టులు నోటొఫికేషన్ వెలువడింది.

**తెలంగాణాలో...** తెలంగాణాలో గ్రూప్-2 ఉద్యోగాలు -1032 ఖాళీలకు త్వరలో నోటిఫికేషన్
2,118వైద్యపోస్టులకు త్వరలో నోటిఫికేషన్
2444 గురుకులాల్లో పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్.
తెలంగాణాలో కూడా పంచాయితి సెక్రటరీస్ ఉద్యోగాలకు సెప్టెంబరు మొదటివారంలో నోటిఫికేషన్ వెలువడనున్నది.
**కేంద్రప్రభుత్వంకు చెందిన ఐ.బి.ఇ.బి.యస్ పీ.ఓ.పోస్టులు:** 8,822పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది.
విద్యార్హతలు: డిగ్రి,దరఖాస్తుకు ఆఖరుతేది: ఆగష్టు13వ తేదీ వరకు.
ఆన్‌లైన్‌లో ఎగ్జామ్ ఇంటర్వ్యూ జరుగుతుంది.
***వచ్చే సంచికలో మరిన్ని నోటిఫికేషన్ల గురించి తెలుసుకుందాం!***

# ఇదెక్కడి చోద్యం? ఆది శంకరాచార్యులు విశ్వబ్రాహ్మణుడేనట!



## విశ్వబ్రాహ్మణుల మాసపత్రిక "స్వర్ణమంజరి" అనే మాసపత్రికలోని వ్యాసమిది

ఈ వ్యాసానికి తగిన రీతిలో జగద్గురు శ్రీశ్రీశ్రీశంకరాచార్యులు బ్రాహ్మణుడే అన్న పురాణ,చారిత్రక ఆధారాలతో వ్యాసం వ్రాసి పంపండి. మీఫోటోతో "యజ్ఞోపవీతం" పత్రికలో ప్రచురిస్తాం. ఉత్తమ రచనకు 2సంవత్సరాలు "యజ్ఞోపవీతం" మాసపత్రిక ఉచితంగా పంపబడును.

-సం॥

స్వర్ణమంజరి విశ్వకర్మ సంక్షేమ మాస పత్రిక

### శ్రీశ్రీశ్రీ జగద్గురు! ఆది శంకరాచార్యులు విశ్వబ్రాహ్మణుడే

శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులు క్రీ॥శ. 788వ సం॥ములో జన్మించి క్రీ.శ. 820లో సిద్ధి పొందినారు. వీరు మలయాల రాజ్యం కేరళ రాష్ట్రంలోని కాలడి అనే గ్రామములో వైశాఖ శుద్ధ పంచమి రోజున విశ్వబ్రాహ్మణ వంశములో జన్మించినారు. తల్లి శ్రీమతి ఆర్యాంబ, తండ్రి బ్రహ్మశ్రీ శివగురుదేవులు. సనాతన ధర్మపరి రక్షణార్థం పరమేశ్వరుడే కలియుగములో శ్రీ శంకరాచార్య రూపములో జన్మించారని పెద్దలు చెపుతారు. బౌద్ధం, శాక్తేయం, చార్వాక వాదులు ప్రబలంగా ఉన్న కాలంలో శంకరాచార్యులు వారినందరిని ఎదిరించి అద్వైత మొక్కటే జీవిత మార్గమని చాటి చెప్పారు.

శ్రీ శంకరాచార్యులు తమ 32 సం॥రాల ప్రాయములోనే కన్యాకుమారి నుండి కాశ్మీరము వరకు భారతదేశమంతా పర్యటించి 72 మతాల వారితో పోరాటములు జరిపి చివరకు కాశ్మీరములో, సర్వజ్ఞ పీఠాన్ని తన ప్రతిభతో అధిష్టించిన మహామేధావి. "అహం బ్రహ్మాస్మి" అను వేద సారమునకు అనుగుణంగా 200 గ్రంథాలను మూడు విభాగాలో రచనలు చేసి సమాజానికి అందించిన గొప్ప సంఘ సంస్కర్త.

జగద్గురు శ్రీ శంకరాచార్యులు వారు తిరువాన్నూరు నుండి మచిలీపట్నం వచ్చి బస చేసిన సమయములో కొందరు భక్తులు మీకు ఈ జగద్గురు అను బిరుదు ఎలా ప్రాప్తమైనదని అడుగగా అందుకు శంకరాచార్యుల వారు ఇలా అన్నారు.

శ్లో॥ ఆచార్య శంకరోనామ । త్వష్టపుత్రో ననంశయ ।
విప్రకుల గురోర్దీక్షా । విశ్వకర్మంతు బ్రాహ్మణ ॥

అని సమాధానము చెప్పారు. అనగా నా పేరు శంకరాచార్యులు నేను విశ్వబ్రాహ్మణ వంశములో, త్వష్ట బ్రహ్మ సంతతికి చెందినవాడను. విప్రులకు గురువునై ఉపదేశము చేయుదును. నేను విశ్వకర్మ బ్రాహ్మణుడను ఇందులో ఏ మాత్రము సందేహము లేదు అని చెప్పారు.

క్రీ॥శ॥ 1909వ సం॥లో శ్రీ ఆల్ఫర్డ్ ఎడ్వర్డ్‌గారు వ్రాసిన గ్రంథం "విశ్వబ్రాహ్మణ & హిజ్ డిసిడెంట్స్ (విశ్వబ్రాహ్మణ ఆయన సంతతి) అనే గ్రంథములో "జగద్గురు" అనే నామము ఒక విశ్వబ్రాహ్మణులకు మాత్రమే పరిమితమని కరాకండిగా చెప్పినారు. ఇదీ గా విన్‌సోస్ అనే డిక్షనరిలో ఉన్నదాని ప్రకారం కూడ 'జగద్గురు అనే బిరుదు నామము ప్రపంచములో కేవలం విశ్వబ్రాహ్మణులకు మాత్రమే పరిమితమని తెలియజేయుచున్నది.

జగద్గురువు శ్రీ శంకరాచార్యుల వారు అద్వైత ప్రచారం కోసం దేశ వ్యాప్త పర్యటనలు జరిపి శృంగేరి పీఠం, ద్వారకా పీఠం, పూరి పీఠం, కంచిపీఠం ఇలా నాలుగు దిక్కుల నాలుగు పీఠాలను స్థాపించి శ్రీ కంచి కామకోటి పీఠానికి తానే పీఠాధిపతిగా వ్యవహరించారు. వీరి తరువాత కొంతకాలం వరకు విశ్వబ్రాహ్మణులే "ఆచార్య స్వామి" అనే బిరుదు నామముతో అధిష్టించినారు. అటు తరువాత వైదిక బ్రాహ్మణులు దురాక్రమణ చేసి ఆ పీఠాలనన్నింటిని స్వాధీనము చేసుకున్నారు. తరువాత వారు "భారతీస్వామి" అనే బిరుదు నామముతో చలామణి అవుతున్నారు. ఇంత గొప్ప మహానుభావుడు మన వంశములో జన్మించినందుకు రాష్ట్రములోని పంచ వృత్తుల వారైన విశ్వబ్రాహ్మణులు ప్రతి సంవత్సరము వైశాఖ శుద్ధ పంచమి రోజున జగద్గురువు శ్రీ శంకరాచార్య జయంతిని మహా వైభవంగా జరపాలని, తద్వార జగద్గురువు శ్రీ శంకరాచార్యుల వారు మన వాడే అనే విషయాన్ని నేటి సమాజానికి తెలియ జేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేయుచున్నాము.

-నేరెళ్ళ గురుచరణము,
సమాజ సేవకులు, విశ్వబ్రాహ్మణ సమాజం



మహిళా పేజి

# భార్యమంగళసూత్రంలో పిన్నీసులున్నాయా? అయితే భర్తపని...

*"మీ ఇంటికి . . . ఇల్లాలికి శుభం జరగాలంటే. . . కొన్ని నియమాలను పాటించాలి. భర్త అనురాగం పెరగటానికి . .. సంతాన భాగ్యానికి. .. సిరి సంపదలు పొందటానికి, వ్యాధులు రాకుండా వుండటానికి ఈ నియమాలు పాటించి చూడండి."*

మంగళ సూత్రంలో పిన్నీసులు వుంచరాదు. అలానే కొన్ని సార్లు హేర్ పిన్నులను కూడా తాత్కాలికంగానైనా స్త్రీలు మంగళ సూత్రానికి వుంచుకుంటారు. మంగళ సూత్రం వేదమంత్రాల సహితంగా ప్రభావితం కాబడిన భర్త ఆయువు పట్టు. మంగళసూత్రం రూపంలో హృదయం వద్ద చేరి వుంది. ఇనుప వస్తువులు (పిన్నీసులు,ఇనుముతో చేసినవి) దివ్యశక్తులను ఆకర్షించుకొను గుణం వున్నాయి. అవి మంగళసూత్రంలో దివ్యశక్తులను భర్తను శక్తిహీనుడను చేస్తాయి. భర్తకు అనారోగ్యం,భార్య,భర్తల పట్ల అనురాగం తగ్గటం,ఇలాంటి దుష్ఫలితాలను ఇస్తాయి. ఈ అలవాటు వుంటే వెంటనే సరిచేసుకోవాలి.

-స్త్రీలు ధరించే గాజులు మట్టి గాజులై వుంటే చాలా మంచిది. ఈ గాజులు ఐశ్వర్యాన్ని కలిగించడమే కాక,వీటి శబ్ధం శుభాలను తమ అనురాగాలను పెంచుతుంది.

-ఇంట్లో గుర్రం బొమ్మలు  ఉంచడం అంత క్షేమం కాదని,డబ్బు విపరీతంగా ఖర్చు అవుతుందని చాలామంది నమ్మకం.

-సంపదలను ఎక్కువగా ప్రదర్శించడం వల్ల నరఘోష ఏర్పడుతుంది. తద్వారా చెడు జరుగుతుంది. అలంకారాదులు సాధారణంగా

ఉండేలా చూసుకోవడం,సాధారణ జీవిత విధానాన్ని పాటించడం ఇలా నరదృష్ఠి నుంచి తప్పించుకోడచ్చు.

-ఆడపడుచులు,అత్తమామలతో విభేదాలు ఎక్కువైతే,వారు మిమ్ములను ఇబ్బందులు పెడుతుంటే వారు పడుకునే దిండు కింద

తులసి వేరు ఉంచండి.వారు మిమ్మల్ని ఆప్యాయంగా చూసుకుంటారు. విరోధాలు తగ్గిపోతాయి.

-వంట చేసేటప్పుడు రెండు బియ్యపు గింజలు అగ్నికి సమర్పించండి. వంటకాలు ఎంతో రుచిగాను,ఆరోగ్యకరంగాను వుంటాయి.

-భర్త తాగివచ్చి హింస పెడుతుంటే ఉదయం పూట టిఫెన్ చేసిన తరువాత ఒక చిన్న స్పూన్ అంటే సుమారు అరగ్రామ్ కరక్కాయ పొడిని ఆరు చెంచాల నీటిలో త్రాగించండి.ఇలా 60రోజులు చేస్తే వాళ్ళకు తాగుడుపై విరక్తికలుగుతుంది.కరక్కాయపొడి

ఆరోగ్యానికి చాలా మంచిది.

-సుఖసంతోషాలు కరువైన వారు **పసుపురంగు పూలు** ధరించండి.క్రమేపి స్ధితి మెరగవుతుంది.

-అప్పులబాధ ఎక్కువగా వుంటే **తెలుపు పూలు** ధరించడం వల్ల రుణబాధలు తగ్గుతాయి.

-ఆరోగ్యం సరిగాలేనివారు,శరీరం నొప్పులు ఎక్కువగా వున్నవారు **మరువం,మందారంపూలు కలిపిధరించండి**. 20రోజులలో ఫలితం కనిపిస్తుంది.

-పెళ్ళిచూపులప్పుడు,**పసుపుపూలు మరియు ఎరుపుపూల మాల** కట్టి ధరించండి.వివాహ విషయంలో కన్యలకు ఎంతో శుభకరంగా ఫలితాలు ఇస్తాయి.

-మంచితీర్ధంలో **రెండు తులసీదళాలు వేస్తే,**అవి మానససరోవరం జలాల అంత పవిత్రమౌతాయి.

-కూర్చునే పీతానికి శుభ్రంచేసి నాలుగు మూలలా బొట్లు పెట్టికూర్చోవాలి. చాప అయితే విబూది బొట్లు గుడ్డను ఆసనంగా వాడితే కుంకుమ బొట్టును పెట్టండి.

**-భర్త బయటకు వెళ్ళుటకు షర్టు వేసుకుంటుంటే గుండీలు మీరు పెట్టండి. మీ కుడిచేతిని తాకి వెళ్ళమనండి.భర్తకు ఆరోజు సంపాదన,విజయం,సంతోషం వెంటవుంటాయి.**

**"జీర్ణ భోజనం వ్యాధిన్నో పర్సతి"- జీర్ణమయ్యాకనే భోంచేసేవారికి ఏ వ్యాధులు సోకవు.-హితోపదేశం.**

రెగ్యులర్

చిన్నారుల పేజి

# ప్రవరాఖ్యుని కథ

శ్రీమార్కేండేయ పురాణం

శ్రీఅల్లసాని పెద్దన్న కృత మనుచరిత్ర



అరుణాస్పదం అనే పట్టణంలో ప్రవరుణుడనే బ్రాహ్మణోత్తముడు వుండేవాడు. అతడు గృహస్థాశ్రమ ధర్మాలను తప్పకుండా అతిధి అభాగ్యత సేవలు చేస్తూ కాలం గడిపేవాడు. అతనికి తీర్ధయాత్రలంటే చాలా మక్కువ.కానీ దేవతార్చన మాతాపితసేవ అతిధి అభాగ్యత సేవ స్వాధ్యాయం అనే నియమం తప్పకుండా ఎంతో శ్రద్ధగా చేయడంతో ఎక్కడికీ వెళ్లడడానికి కుదిరేది కాదు. భార్యాపిల్లలను చూసుకోవడం,చెట్లను,పశుపక్షాదులను పోషించడం,ఆహ్నికాలు తీర్చుకోవడం ఇలా ఒకదాని తరువాత ఒకటి చేస్తూండడంతో పాపం ఎంత ప్రయత్నించినా తీర్ధయాత్రలకి వెళ్ళలేకపోయేవాడు. తీర్ధయాత్రలు చేసి ఎవరైనా వచ్చారని తెలియగానే వారిని ఆహ్వానించి,వారికి ఆతిథ్యమిచ్చి యాత్రావిశేషాలు తెలుసుకుంటూ వుండేవాడు.

ఒకరోజు చాలా తీర్ధయాత్రలు చేసిన సిద్ధుడొకడు అతని దగ్గరకు వచ్చాడు. ఆ సిద్ధుడు అతి చిన్న వయసులోనే ఎన్నో తీర్ధయాత్రలు చేసాడని,తెలుసుకోలేని ప్రవరుడు "స్వామీ! కర్తవ్యపాలనమే సర్వ తీర్ధ క్షేత్ర దర్శన ఫలదాయకం' అని తెలిసినా కూడా ఆ పవిత్ర ప్రదేశాలను ప్రత్యక్షంయంగా చూడాలన్నదే నా కోరిక. కానీ ప్రతి దినము కర్తవ్య నిర్వహణతోనే గడిచిపోతున్నది. నేను తీర్ధయాత్రలు చేసే ఉపాయం బోధించండి"అని ప్రార్ధించాడు.

ప్రవరాఖ్యుని గృహస్థ ధర్మపాలన దీక్షకు సంతోషించి ఆ సిద్ధుడు ఇలా అన్నాడు." నాయనా! ప్రవరా! మన శాస్త్రాలలో ఇటువంటి అవసరాలకోసమే కొన్ని సిద్ధులు శక్తులు సంపాదించే విధానాలు చెప్పబడి వవున్నాయి. అవి ఉపయోగించి సునాయసనంగా నీవు తీర్ధయాత్రలకు వెళ్ళి రావచ్చు. నీ కర్తవ్యాలను పాటించవచ్చు. నావద్ద ఒక పాద లేహ్యం (పసరు) వున్నది. దీనిని నీ పాదాలకు పూసురొనిన నీవు మనోవేగముతో సంకల్పించిన ప్రదేశము చేరగలవు.". మహాదానందంతో ఆ పసరును ఆసిద్ధుని వద్ద నుండి స్వీకరించాడు ప్రవరుడు.

మరునాడు ప్రవరుడు ఇంటినున్న తల్లిదండ్రులును సేవించి,తన నిత్య అనుష్ఠాలను పూర్తి చేసుకొని, అందరి అవసరాలు తీర్చి కుటుంబ బాధ్యత భార్య సహనశీలికి అప్పగించి,అతిథి అభ్యాగత సేవ చేయమని చెప్పి,సూర్యాస్తమయం లోపల ఇంటికి చేరాలన్న సంకల్పంతో పాదాలకు లేపనం వ్రాసుకుని హిమాలయ పర్వతాలలోని పవిత్ర క్షేత్రాలు,సుందర తీర్ధప్రదేశాలు చూడాలని బయలు దేరాడు.ఆ హిమాలయాల పర్వతాల సొగసును వర్ణించడం ఆ బ్రహ్మకైనా తరమా? కొండల కోనలనుండి ప్రవహించే సెలయేళ్ళు నదుల సరోవరాల అలల చప్పుళ్ళు,పింఛాలు విప్పి ఆ ధ్వనులకు ఆనంద నర్తనం చేసే నెమళ్ళు అన్నీ ఆశ్చర్యముగా చూడసాగాడు ప్రవరుడు.

ఇలా ఆ రమణీయ పర్వతాలను దర్శించి,ఇక ఇంటికి బయలు దేరి రేపు వచ్చి మిగిలిన ప్రదేశాలు చూద్దామనుకున్న ప్రవరుడు వూరు చేరాలని సంకల్పించుకున్నాడు. కానీ కదలలేక పోయాడు.మంచునీటిలో పాద లేపనం కరిగిపోయిన వైనం తెలుసుకున్నాడు. మొదలు నరికిన వృక్షమై పోయాడు. "ఓ భగవంతుడా! ఇది ఎక్కడి కర్మపాశము! ఎక్కడ అరుణాస్పదం? ఎక్కడ హిమాలయ పర్వతాలు? ఆలోచనా రహితముగా రావచ్చునా? ఎంత తెలివిమాలిన పని చేశాను!" నిమిషం కనినించకపోయినా చింతించే తల్లితండ్రులను,అనుకూలవతి సాధ్వీ అయిన అర్ధాంగిని తలచుకొని బాధపడ్డాడు. " ఆడుతూ పాడుతూ చదువుకుంటూ వుండే నా ప్రియశిష్యులు ఎంత విచారిస్తారో? అతిధులకు భోజన సదుపాయాలు ఏమవుతాయో? అగ్ని హెూత్రాలు,నిత్యానుష్ఠానాలు చేయలేని ఈ దుస్థితి ఎవరికీ రాకూడదు". అని పరి పరి విధాల వగచాడు ప్రవరుడు.

ఇంతలో వరూధుని అనే గంధర్వకన్య ప్రవరాఖ్యుని ప్రలోభపెట్టాలని అనేక ప్రయత్నాలు చేసింది. అనుష్ఠానాలు చేయలేక పోతానేమో అన్న దు:ఖం ఒకవైపు,వరూధుని శృంగార చేష్టలు ఒక వైపు. ఇంతలో సూర్యుడు అస్తమిస్తాడడని తెలసి సంధ్యవార్చని జీవితం వ్యర్థం అనిపించింది ప్రవరుడుకి. "ఇన్నాళ్ళూ నేను చేసిన అనుష్ఠానం ఆగిపోతుందా?" అని అనుకొని భ్రాంతి చెందాడు. ఇంతలో దు:ఖం వదిలి కర్తవ్యం ఆలోచించాలని ప్రవరుడు అనుష్ఠానాలు చేయాలని ధృడసంకల్పంతో అగ్నిదేవుని మనసులో తలచి"నేనే కనుక నిత్యానుష్ఠాన తత్పరుడనైతే కర్తవ్యపాలనా దక్షుడనైతే ఆ అగ్నిదేవుడే నాకు దారి చూపుగాక!" అని అనుకున్న మరుక్షణం అరుణాస్పదంలోని తన గృహంలో ఉన్నాడు ప్రవరుడు. కర్మసాక్షి అయిన ఆ భగవంతునికి నమస్కరించి,అనుష్ఠానాలు చేసుకుని ఇంటిల్లిపాదిని ఆనందపరిచాడు ప్రవరుడు.

పిల్లలూ! ఈ కథలోని నీతులను మరొక్కమారు చూద్దాం!

1.నిత్యకర్మలను,కర్తవ్యాలను మనసా,వాచా,కర్మణా ఆచరించిన ప్రవరుని రక్షించి అతని నిష్ఠకు అంతరాయం కలుగకుండా కాపాడినాడు భగవంతుడు."ధర్మో రక్షతి రక్షిత:"అన్న సూక్తికి ఇంతకంటే నిదర్శనముంటుందా?

2.గృహస్థ ధర్మాలేమిలో ఈ కథలో ప్రవరుడు చక్కగా చూపించినాడు.దేవతార్చన,మాతాపిత సేవ,మానవసేవ(అతిథి సేవ),పశుపక్ష్యాదులను,వృక్షములను కాపాడటం స్వాధ్యాయం. (శాస్త్రపురాణ పఠనం),విడువ కుండా చేసి ఋషులకు కృతజ్ఞత చూపించడం ముఖ్యకర్తవ్యాలను చూపినాడు.

3.ప్రవరుని మనోనిగ్రహం అసమాన్యం. సౌందర్యవతి అయిన వరూధిని ప్రలోభాలను పట్టించుకోకుండా కార్యోన్ముఖుడైన ప్రవరుడు మనకు మార్గదర్శి.

## ఆరోగ్య యజ్ఞం

## ఎలాంటి నొప్పులనైనా 15నిముషాల్లో తగ్గించే పవర్‌ఫుల్ చిట్కా:

బాడీ పెయిన్స్‌ను తగ్గించుకొనేందుకు చాలామంది ఇంగ్లీషు మెడిసన్‌ను ఎక్కువగా వాడుతున్నారు. అయితే వాటివల్ల అనేక సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తున్నాయి. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పూర్తిగా సహజసిద్ధమైన పద్ధతిలో బాడీ పెయిన్స్‌ను తగ్గించుకునేందుకు వీలుంది. కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ను తీసుకుని దాంట్లో కొంత ఉప్పు వేసి బాగా కలపాలి. దీనితో మెత్తని పేస్ట్ అవుతుంది. ఈ పేస్ట్‌ను శరీరంపై నొప్పివున్న చోటంతా వ్రాయాలి. దీనితో నొప్పితగ్గుతుంది. వెన్నునొప్పి,కీళ్ళనొప్పి,భుజాల నొప్పి వంటి వివిధ రకాల నొప్పులన్నీ కూడా ఈ మిశ్రమంతో తగ్గించుకోవచ్చు.ఆలీవ్ ఆయిల్,ఉప్పులలో వుండే సహజ సిద్ధమైన ఔషధ గుణాలు వివిధ రకాల నొప్పులను తగ్గించడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. అయితే ఈ మిశ్రమాన్ని రెగ్యులర్‌గా వాడితే నొప్పులు ఇక రమ్మన్నారావు.

### వాము వలన కలిగే ప్రయోజనములు:

జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయడం కూడని పని. వాము పొడి లేదా వాము మౌత్‌ప్రెషర్‌గా చాలా ఉత్తమంగా పనిచేస్తుంది. పొడిలా జల్లుకొని,వేయించి,నువ్వులు,ఉప్పు కలుపుకొని ఎలా అయినా తీసుకోవచ్చు. నీళ్ళలో కొంచెం పొడి,చిటికెడు ఉప్పు కలిపి తీసుకుంటే అనేక ఉదర సమస్యలకు చక్కగా పరిష్కరిస్తుంది. వాము ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ముక్కు దిబ్బర పడితే వాము వాసన పీల్చితే సరిపోతుంది. అలాగే జలుబు వలన వచ్చిన తలనొప్పి కూడా తగ్గిపోతుంది. ఫ్లూ లేదా దగ్గు సమస్యలు ఉన్నప్పుడు వామును చప్పరించిన,ఇతర పదార్థాలలో కలుపుకొని తీసుకున్నా మంచి ఫలితం వుంటుంది.ఒక గుప్పెడు వాముని కాటన్ గుడ్డలో మూటగా చుట్టండి. దీనిని ఒక పెనం మీద వేడి చేయండి. సుఖోష్ణ స్థితిని తడిమి చూసి ఛాతీమీద,మెడమీద ప్రయోగిస్తే ఉబ్బసం,బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి.వాము శరీరంలో వాతాన్ని హరింప చేస్తుంది.శూలలను తగ్గిస్తుంది.జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. కడుపు ఉబ్బరం,ప్లీహవృద్ధిని తగ్గిస్తుంది. వాంతులను తగ్గిస్తుంది. గుండెకు కూడా అత్యంత ఉపయోగకారి. పసిపిల్లలకు పొట్ట ఉబ్బరంగా ఉందంటే చాలు వాము నీటిని పట్టమంటారు డాక్టర్లు. అందుకే ఇతర నిత్యఅవసరాలతో పాటు వాము మన వంటింట్లో తప్పని సరిగా ఉండి తీరాలి.వాము ఆకలిని పెంచుతుంది. పొట్టలోని ఇన్‌ఫెక్షన్స్‌కు ఔషధంలా పనిచేస్తుంది. వారాని ఒకసారి కొద్దిగా వాము నేరుగానైనా లేదా పొడిచేసుకుని అన్నంతోపాటు తిన్నా సరే. గ్యాస్ సంబంధ సమస్యలను దూరం చేయవచ్చు,అజీర్తి దరి చేరదు. వాముని మజ్జిగతోను కలిపి తీసుకోవచ్చు. డాక్టర్లు చెప్పిన ప్రకారం వాము,బెల్లం కలిపి తీసుకుంటే శ్వాస సంబంధ సమస్యలు వుండవు. తరచు కాళ్ళు,చేతుల నొప్పులు వేదిస్తుంటే వాము నూనెను మర్ధన చేసుకుని చూడండి.ఉపశమన లభిస్తుంది.

వాము నీళ్ళల్లో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి.

వాము,ధనియాలు,జీలకర్ర ఈ మూడింటిని దోరగా వేయించి కషాయం చేసి తీసుకుంటే జ్వరం తగ్గుతుంది.

వాము,మిరియాలు,ఉప్పు సమ భాగాలుగా తీసుకుని చూర్ణం చేసి ప్రతిరోజూ భోజనానికి ముందు సేవిస్తుంటే అజీర్ణం,ఉదర శూల తగ్గుతాయి. వామును త్రిఫలాలను కరక్కాయ,ఉసిరిక్కాయ,తాని కాయలతో కలిపి ముద్దగా నూరి దంతాల మూలాలలో పెట్టుకుంటే అన్ని రకాల దంత వ్యాధులు తగ్గుతాయి.వాత వ్యాధులు తగ్గించే శక్తి వాముకు ఉంది. మూత్రపిండాలలో, మూత్రాశయములో ఏర్పడే రాళ్ళను కరిగిస్తుంది. ప్రసవానంతరం స్త్రీలు వామును వాడితే చనుబాలు వృద్ధి అవుతాయి.ఆస్మా వ్యాధి గ్రస్తులు వాము,బెల్లంకలిపి తీసుకుంటే మంచిది. గుండెవ్యాధులు రాకుండా నివారించడంలో వాము ప్రముఖపాత్ర పోషిస్తుంది.వామునూనె కాలిన గాయాలకు ఎంతో మంచిది.పంటి నొప్పికి వామును గోరువెచ్చని నీటితో నమిలి పుక్కిలించి చూడండి. దగ్గు వచ్చినపుడు వేడి నీటిలో కొద్దిగా వాము తీసుకుని నమలాలి. వాముకు తమల పాకు కలిపి రాత్రి పూట నమిలితే రాత్రి పొడి దగ్గు రాదు.



# ఆగష్టు నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

### శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,

**మేషం :**



ఆరోగ్య విషయంగా జాగ్రత్తగా వుండాలి. అభివృద్ధి వార్తలు తరచుగా వింటారు. కుటుంబ విషయాలలో పిల్లలు బాగా సహకారం చేస్తారు. అయినా ఈనెల మితభాషణ,ఓర్పు చాలా అవసరం. భోజన అసౌకర్యం తరచుగా వెంబడిస్తుంది. స్నేహితులతోజాగ్రత్తగా వుండండి. స్వేచ్ఛగా పుణ్యక్షేత్ర దర్శన విహార యాత్రలు చేస్తారు. వృత్తిరీత్యా వర్కర్లనుండి మంచి సహకారం లభిస్తుంది. చివరి వారంలో మీరు పొరపాట్లు అధికంగా చేసి ఇబ్బంది పడతారు. ఆర్థిక విషయాలయందు వృద్ధి లక్షణాలే వుంటాయి. కానీ రాబోవుకాలంలో సంవత్సరం పాటు ఆర్థిక అసమానతలు వస్తుంటాయి. విద్యార్థులకు ప్రతిరోజూ శ్రమ యుక్తమే అగును. ఈనెల గ్రహశాంతికోసం గురుమంత్ర జపం చేయించండి.

**వృషభం:**



గురు సంచారం అనుకూలం ఎక్కువ అవుతున్న కారణంగా లాభదాయక ఫలితాలు చాలా వుంటాయి. అయినా ఈనెల తొందరపాటు నిర్ణయాలు ఏమీ చేయవద్దు. బంధువర్గం ఈనెల అంతా బాగా సహకారం చేస్తారు.అన్ని అంశాలలోనూ, మీరు ప్రదర్శించే ఓర్పు మీకు శ్రీరామరక్ష అవుతుంది. ఆరోగ్యం బాగా సహకారంగా వుండడం కూడా ఈనెల ప్రధాన లాభం. వృత్తిరీత్యా చేసే పని ఆలశ్యమైనా పొందే ఫలితాలు లాభదాయకములే. ప్రమోషన్ వంటి ప్రయత్నాలు ఆలశ్యమవుతాయి. ఆర్థిక విషయాల యందు ఆదాయం మందగమనంగా వుండి,ఖర్చు వేగవంతంగా ఉంటాయి. ఋణ సౌకర్యం కష్టమే. విద్యార్థులకు, షేర్ వ్యాపారులకు అధిక జాగ్రత్తలు కావాలి. ఈనెల గ్రహశాంతికోసం రోజూ ఆంజనేయ దండకం పారాయణ చేయండి.

**మిధునం:**



గురు సంచారం ఈనెల నుండి చాలా మంచి మార్పులకు దగ్గర అవుతుంది. అయితే శారీరకంగా తేజస్సు తగ్గడం,మానసికంగా బుద్ధి చాతుర్యం ఏర్పడడం వంటివి వుంటాయి. కొత్త ప్రతిపాదనల వ్యవహారం చేయవద్దు. కుటుంబం మరియు శుభకార్య విషయంలో నెలాఖరురోజులు అనుకూలం. పుణ్యక్షేత్ర దర్శనలు చేస్తారు. వృత్తిరీత్యా ప్రతీపనీ మీరు స్వయంగా చూసుకోవడం చాలా శ్రేయస్కరం. వ్యాపారంలో దూకుడు తగ్గించండి. ఆర్థిక విషయాలయందు క్రమంగా మంచి మార్పులు పెరుగుతుంటాయి. ఋణ సౌకర్యం బహు అనుకూలం.విద్యార్థులకు,షేర్ వ్యాపారులకు కాలం అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం దక్షిణామూర్తి స్తోత్రం పఠించండి.

**కర్కాటకం:**



కొత్తగా అవసరమైన ఋణాలు సరిగా అందవు. అలాగే కుటుంబ వ్యవహారములలో చాలా ఓర్పు అవసరం. అంతా బాగున్నట్లే వుండి ఎప్పుడు ఇబ్బందులు వస్తాయో తెలియని స్థితి. మీరు వాగ్ధోరణ మార్పు చేసుకోవలసిన కాలం. కలహములకు దూరంగా వుండండి. గురువుల దర్శనం చేస్తారు. వృత్తిరీత్యా శ్రమ ఎక&ఉకవ అవవుతుంది. గుర్తింపు సరిగా అందదు. ఐతే నష్టం వుండదనే చెప్పాలి. ఆర్థిక విషయాలయందు ఎంతో జాగ్రత్తలు అవసరం. అనవసర ఖర్చులు పెరుగుతాయి. ఆదాయం బాగుంటుంది.విద్యార్థులకు గురు,శుక్రుల బలము వలన అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం గోపూజ నిత్యం చేయండి.

**సింహం :**



వాహనాలు నడిపే విషయంలో జాగ్రత్తలు పాటించాలి. బార్యాభర్తల మధ్యలో అన్యోన్యం తగ్గే అవకాశం వుంటుంది. అయితే కుటుంబ ఇబ్బందులు తక్కువ. రవి సంచారం సరిగ్గా లేదుకావున దూకుడు తగ్గించాలి. ఏ పనీ సవ్యంగా సాగదు. పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించండి. వృత్తిరీత్యా మీరు అధికారులతో జాగ్రత్తలు పాటించండి. అందరినుండి సహాయం సరిగా అందదు. ఆర్థిక విషయాల యందు ఆదాయం సమయానికి అందకపోవడం,ఖర్చులు త్వరగా రావడం జరుగుతుంది. విద్యార్థులకు గురు బలం బాగుంది. ఈనెల గ్రహశాంతి కోసం రోజూ నవగ్రహస్తోత్రం పారాయణ చేయండి.


మిగతా ప్రక్క పేజీలో . . .

## కన్య :



ఈనెల నుండి క్రమేణా కార్యసాఫల్యం పెరుగుతుంది. భవిష్యత్తుమీద ఆశ ప్రారంభమవుతుంది. కుటుంబ సమస్యలకు పరిష్కారములు అందుతాయి. పిల్లల గురించి మంచి వార్తలు వింటారు. వాహనములు నడపడం,పనిముట్ల వాడకంలో జాగ్రత్తలు అవసరం కలహములకు దూరంగా వుండాలి. వృత్తిరీత్యా చాలా సుఖపడతారు. కానీ స్థాన చలనం,ప్రమోషన్ వంటివి సానుకూలంగా నడవవు.ఆర్థిక విషయాల యందు సానుకూల స్థితి క్రమంగా పెరుగుతుంది. ఋణ సౌకర్యాలు పెరుగుతుంటాయి.విద్యార్థులకు గురు బలం ప్రారంభమవుతాయి.ఈనెల గ్రహ శాంతి కోసం గోపూజ,దక్షిణామూర్తి స్తోత్రం పఠించండి.

## తుల :



గురువు వ్యయ సంచారం ప్రారంభమవుతుంది. మరి రాబోవు కాలం అంతా కుటుంబ విషయములలో చికాకులు రాకుండా జాగ్రత్త పడాలి. ఈనెల కుటుంబ విషయం అనుకూలమే. 23వతేదీ నుండి చాలా కుటుంబ,ఋణ,కోర్టు, శారీరక విషయాలు ఇబ్బందికరం అవుతాయి. ప్రయాణ ఖర్చులు పెరుగుతాయి.వృత్తిరీత్యా వ్యాపారస్తులకు అనుకూలం చాలా తక్కువ. ఉద్యోగ విషయంలో సానుకూలం తక్కువ. ఆర్థిక విషయాలయందు ఏ వ్యవహారం సరిగా సాగవు. అన్ని పనులలో ధనవ్యయం అధిక మవుతుంది. విద్యార్థులకు సాధారణ ఫలితాలు వుంటాయి.ఈనెల గ్రహశాంతి కోసం గురవుకు జపం,దానం చేయించండి.

## వృశ్చికం:



లాభంలో గురు సంచారం ప్రారంభమవుతున్న కారణంగా క్రమంగా మంచి ఫలితాలు పెరుగుతాయి.ఈనెల అనుకోని లాభములు,చేసిన ప్రతి ప్రయత్నంలోనూ విజయములు,పుణ్యకార్యములలో పాల్గొనడం వంటివి బంధుమిత్రుల రాకపోకలు వంటివి జరిగి బాగా ఆనందిస్తారు.ఏలినాటి శని ప్రభావం చాలా తగ్గుతుంది. వృత్తిరీత్యా ఎన్నో మంచి ఫలితాలు ప్రారంభమవుతాయి.పని ఒత్తిడితో కాలం గడుపుతారు. ఆర్థిక విషయాల యందు సానుకూల స్థితి పెరుగుతుంది. ఋణ వ్యవహారములు తెలివిగా సానుకూలం అవుతాయి. విద్యార్థులకు చాలా అనుకూల స్థితి వుంటుంది. ఈనెల గ్రహశాంతి కోసం కుజ జపం చేయించండి.

## ధనుస్సు:



ఏలినాటి శని దశమ గురువు,నవమి రాహువుల కాంబినేషన్. రాబోవు కొద్దికాలంలో చాలా జాగ్రత్తగా అన్ని విషయములలోనూ సంచరించాలి. ధన,ధాన్య విషయములలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం. పెద్దలకు ఆరోగ్య చికాకులు రాకుండా జాగ్రత్త పడండి. దూరప్రాంత ప్రయాణాలు,పుణ్యకార్యసక్తత పెరుగుతుంది. వృత్తిరీత్యా మంచి ప్రతిఫలములు అందుతుంటాయి. అభివృద్ధిలోకి వెళ్ళడడానికి చాలా మంచి మార్పులు వుంటాయి. ఆర్థిక విషయాలయందు కుటుంబ ఖర్చులు క్రమంగా పెరుగుతాయి. పుణ్యశోధ ఖర్చులు పెరుగుతాయి. విద్యార్థులకు ఈనెల నుండి క్రమంగా మంచి వుంటుంది. ఈనెల గ్రహశాంతి కోసం లక్ష్మీఅష్టోత్తరంతో తెల్ల పుష్పములతో అర్చన చేయండి.

## మకరం :



ప్రతిరోజూ మంచి మార్పుకోసం అధిక ప్రయత్నం చేస్తారు. అష్టమ గ్రహ సంచారం ప్రభావంగా చికాకులు వస్తుంటాయి. 25వ తేదీ నుండి గ్రహచారం అనుకూలం. కుటుంబ విషయములలో చాలా జాగ్రత్తగా వుండాలి. భోజనం అకాలం. ప్రతి ప్రయత్నంకు ఆటంకం.దైనందిన కార్యక్రమములకు కూడా ఆటంకం. వృత్తిరీత్యా అన్ని విధాలా జాగ్రత్తగా వుండాలి. నష్టం వుండదు. ఇబ్బంది పెరుగుతుంది. అధికారుల సహకారం వున్నది. ఆర్థిక విషయాల యందు సంపాదనకు,ఖర్చుకు పొంతన వుండదు. కుటుంబ విషయంలో అనవసర ఖర్చులు వుంటాయి. విద్యార్థులకు సరిఅయిన ఫలితాలు అందుతాయి. ఈనెల గ్రహశాంతి కోసం నృసింహ కవచం పఠించండి.

## కుంభం :



కొన్ని రోజులు గ్రహశాంతి కోసం కాలం గడపడం మంచిది. ఈనెల నుండి గురు బలం తక్కువ అవుతుంది.ప్రతిరోజూ ప్రతి విషయంలో అభివృద్ధి శ్రమ ఎక్కువ,అయితే ఈనెల నుండి మానసిక ఒత్తిడి పెరుగుతుంది. మరియు కార్యక్రములమీద పట్టు తగ్గుతుంది. వృత్తిరీత్యా ఉద్యోగ వ్యాపార విషయములయందు విచిత్రమైన సమస్యలు వచ్చే కాలము. ఆర్థిక విషయాలయందు ఆదాయం మరియు ఋణం యందు మీరు బహు శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులకు దృష్టి తగ్గుతుంది. సానుకూలం లేదు. ఈనెల గ్రహశాంతికోసం గురువుకు శాంతి చేయించండి.

## మీనం :



ప్రతి ప్రయత్నం అనుకోకుండా విజయం వైపు నడచును. అయితే షష్ఠంలో శుక్రుడు అన్ని కోణాలలో చికాకులు తీసుకవస్తాడు. భార్యాపుత్రుల ద్వారా సహకారం తక్కువ. అయితే విద్యావిజ్ఞాన కార్యముల యందు ఎక్కువ దృష్టి వుంచుతారు. మంచి ఫలితాలు దూరమనే చెప్పాలి. వృత్తిరీత్యా శ్రమ ఎక్కువ. గుర్తింపు మరియు సానుకూల స్థితి చాలా తక్కువ. ప్రయాణాలు చేయవద్దు, ఆర్థిక విషయాలయందు వచ్చే ఆదాయం అయ్యే ఖర్చులకు పొంతన వుండదు. ఋణ చికాకులు వుంటాయి. విద్యార్థులకు శ్రమ ఎక్కువ,ఫలితం తక్కువ. ఈనెల గ్రహశాంతి కోసం దక్షిణామూర్తి స్తోత్రం పారాయణం అవసరం.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** కోపూరు వేంకట రమణ,3-4-1980,ఆరువేల నియోగులు, కామ కాయనస విశ్వామిత్ర,స్వాతి - 3వ పాదం, బి.కామ్.,యం.సి.ఏ., 5.6", తెలుపు, అసిస్టెంట్ మేనేజర్, సింపన్స్ కంపెని,చెన్నైయ్, నెలకు. రూ.21 వేలు,**కా.వి:** ఏదైనా డిగ్రి,శాఖపట్టింపులేదు,**వివరాలకు:** కె.పద్మనాభరావు, ఇం.నె.26-2-194,ఫస్ట్‌ఫ్లోర్,చంద్రమౌళి నగర్,2వవీధి,నిప్పో ఎదురుగా,నెల్లూరు,సెల్:9492615945,087546 59915.

**2.** సాగి వెంకట సుబ్రహ్మణ్యతేజస్వికుమార్,2-4-1988,వైదిక,కౌసికస,హస్త-2వ పాదం,యం.యస్.సి(యోకెమిస్ట్రీ), 5.5,చామనఛాయ,సొంత ల్యాబ్ కలదు. నెలకు.రూ.20వేలు,కా.వి:డిగ్రి/పి.జి,సాంప్రదాయం,వివరాలకు:సాగి దతాత్రేయశర్మ,శ్రీశైలంరోడ్,మాచర్ల,ఫోన్:08642223057,సెల్:8341067105.

**3.** ఈవనిసాయిశివరామ్,వైదీకి,వెలనాడు,15-11-1973,గం॥. 1.21ఏ.యం.,విజయవాడ, హరితస,పునర్వసు- 2వ పాదం, 5.7",బి.కామ్., యం.బి.ఏ.,బ్రాంచిమేనేజరు, యస్.బి.ఐ. క్యాప్ సెక్యూరిటీస్, బెంగళూరు, వార్షికంగా. రూ. 6లక్షలు,**కా.వి:** సాంప్రదాయమైన కుటుంబం, వైదీకి,వెలనాడు శాఖ,**వివరాలకు:** ఈ.వెంకటప్పయ్య, ఇం.నెం. 16-3-26, కొత్తావారి వీధి,పూర్ణానందపేట,విజయవాడ-520003,**సెల్:9393868693,ఫోన్:0866- 2573 566,(5-4)**



**4.** కోట వెంకట సూర్యప్రభాకర్,12-4-1972,కౌండిన్యస,ఆశ్లేష-1వ పాదం,యం.కామ్., పి.జి.డి.సి.ఏ., 5.6",చామన చాయ, యస్.బి.ఐ.ఇన్సూరెన్సు మరియు రియల్ ఎస్టేట్,నెలకు.రూ.20వేలకు పైన, **కా.వి:** 10నుండి డిగ్రీలోగా చదువు,35సం॥-40సం॥లోపు,కట్నం అక్కరలేదు,**వివరాలకు:** కె.వి.యస్.ప్రభాకర రావు,ఇం.నె. 1-182,నెహ్రు కాలని,వట్లూరు,పెదపాడు-మండ॥,పశ్చిమ గోదావరి జిల్లా,సెల్:9963164864.

**5.** ఆరువేల నియోగి,నిట్టూరి సాయిసతీష్‌బాబు,9-9-1977,రాత్రి.10.18ని॥లకు, భరద్వాజస, పుష్యమి-3వ పాదం, అర్చకులు,రామాలయం పూజారి,**కా.వి:** గృహిణి,**వివరాలకు:** యన్,నాగభూషణం,కానాల గ్రామం,నంద్యాల మండలం,కర్నూలు జిల్లా,సెల్9177723369,





**6.** అద్దేపల్లి సాయి పవన్,వెలనాడు,వైదికి,కాశ్యపస,5-7-1983,హైదరాబాద్,ఉదయం.3.45, 5.1", అశ్వని-4వ పాదం,పురోహితం, నెలకు.రూ.25వేలు-రూ.30వేలు, **కా.వి:** గృహిణి,**వివరాలకు:** ఏ.కిరణ్‌శర్మ, ప్లాట్.నె.87/ఏ,ఇన్‌ఫర్‌మేషన్ కాలని,హయత్‌నగర్,హైదరాబాద్-501505,సెల్:9701811835, 85001 21073, 9133808036.

**7.** ఆరువేల నియోగులు,భరద్వాజ,నిట్టూరి జగదీష్‌బాబు,21-1-1980,మధ్యా॥2.35,పూర్వాభ్ర-1వ పాదం, రామాలయం అర్చకులు,**కా.వి:** గృహిణి,**వివరాలకు:** యన్,నాగభూషణం,కానాల గ్రామం,నంద్యాల మండలం,కర్నూలు జిల్లా,సెల్9177723369,8500971496.



**ఉచితం! ఉచితం! ఉచితం**

పురోహిత,అర్చకులు,క్యాటరింగ్ చేసేవారికి (వయసుతో నిమిత్తంలేదు,అన్నివయసులవారు పంపవచ్చును)మరియు 35సంవత్సరాలు దాటిన **వధూవరుల** వివరాలు ఉచితంగా ప్రచురించగలం. వారి బయోడేతో పాటు,పాస్‌పోర్ట్ ఫోటోను వధూవరులు పంపిన 'యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురింగలం. అయితే **"యజ్ఞోపవీతం"లో ప్రచురించిన కూపన్‌ను మాత్రమే పంపవలెను. తెల్లకాగితంమీద వ్రాసి పంపిన వాటివి ప్రచురింపబడదు. గమనించగలరు.** మా కూపన్‌నే వినియోగించవలెను.వెంటనే త్వరపండి.

**వివరాలకు: 9966250595ను సంప్రదించండి.**

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



**శ్రీ ఏ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.**
**ఫోన్: 040-23046192,సెల్:9963203924.**

## వధువులు:

**1ఆరువేల నియోగులు**,మిరదొడ్డి శేషారావు,27-2-1992,5.1",మూల,సిరిపూర్ కకజ్‌నగర్,రాత్రి. గం॥ 2లకు,బిటెక్,/సివిల్),యం.టెక్(నీట్),విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కాలేజి,అసిస్టెంట్ ప్రొఫెసర్,నెలకు. రూ.40వేలు, **కా.వి:** 25-27సం॥లు,5.4-5.6" **కాంటాక్టు:** శ్రీనివాసరావు,సిరిపూర్ కాగజ్‌నగర్, ,సెల్:07173254027,09404165001.

**2.మధ్వ**,శ్రీవత్సస,యు.శ్వేత,7-5-1992, పుబ్బా, రాత్రి.7.40,బి.టెక్,5.1",,విజ్ఞానజ్యోతి ఇనిస్టూట్, వార్షికంగా రూ. 6లక్షలఆదాయం,**కా.వి:** పి.జి/,బి.టెక్, 25-28సం॥లు, **కాంటాక్టు:** వి.వి.. కృష్ణ,హైదరాబాద్, సెల్:08008700333, 9014120091.

**3.మధ్వ**,జమదగ్ని,ప్రతినిధి,అమిష, 19-2- 1986, మృగశిర-3,హైదరాబాద్‌లో రాత్రి.గం॥9.08 లకు,, 5.4",బి.టెక్,,యం.బి.ఏ., హైదరాబాద్, **కావి:** బ్రాహ్మణ,,పి.జి.,2సం॥ల తేడా,, **కాంటాక్టు:** జి.యస్. ప్రతినిధి, హైదరాబాద్, సెల్: 9985190286, 040-27731659.

**4.ఆరువేల నియోగులు,**శ్రీవత్సస,మల్లా ప్రగడ దీపిక, 6-1-1991,రాత్రి,గం॥2.45ని॥లకు,ఉత్తర-4వ పాదం,5.4", తెలుపు,యమ్.టెక్, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి,సం॥కి రూ.13 లక్షలు, **కా.వి:** ప్రభుత్వ స్థిరమైన ఉద్యోగం, 5.6"పైన,3సం॥ల తేడా,**కాంటాక్టు:**తల్లి శోభ,ఉయ్యూరు, సెల్:8976235017,9703946662.

**5.**నందవరికి సుంకేసుల అనూష,30-10-1989, స్వాతి నక్షత్రం,యం.టెక్,సాఫ్ట్‌వేర్,ఐ.బి.యం. వివరాలకు: రాము,మహబూబ్‌నగర్,సెల్:9491307145, 9440636965,ఫోన్:0854247577.

## వరులు:

**1.,వైదికి,వెలనాడు,**శ్రీవత్సస,పోతుకుచ్చి శ్రీరామ కుమార మల్లిక, 26-5-1974, పుష్యమి,ఉద॥ 10-28ని॥లకు,ఏలూరు, తెలుపు,5.10",యంబి.ఏ., వ్యాపారం,నెలకు రూ. 30వేలు,,**కా.వి:**శాఖాభేదం లేని, డిగ్రీ చేసినవారు,**కాంటాక్టు:** తండ్రి కామేశ్వర రావు,హైదరాబాద్,,సెల్: 040-23040201, సెల్:9705191005.

**2.ఆరువేల నియోగి,**శ్రీవత్సస,నిరదొడ్డి రమేష్, 11-9-1988, గం॥10.40ని॥లకు,పుబ్బా,5.9",యం.టెక్,అసిస్టెంట్ ప్రొఫెసర్,యస్.వి.ఐ.టి.ఇంజనీరింగ్ కాలేజి,సికింద్రాబాద్,నెలకు రూ.30 వేలు,స్వంత ఇల్లు,**కా.వి:** పి.జి,23-26సం॥లు,జాతకం పట్టింపు కలదు,, **కాంటాక్టు:** తండ్రి-నరసింహారావు,అశ్వాపురం,ఖమ్మం,,సెల్: 08746224204,9440263381

**3.వైదికి,తెలగాణ్యులు**,శనగవరపు కృష్ణకుమార్,,7-12-1987, ఉదయం.12.37,రామకృష్ణాపురం,చీరాల,ఆరుద్ర-1వ పాదం, ,5.8",తెలుపు, బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, వార్షిక ఆదాయం.రూ.6లక్షలు,**కా.వి.:** బి.టెక్/ డిగ్రీ,శాఖ/ఉపశాఖలు, **కాంటాక్టు:** తండ్రి యస్.యల్.నరసింహారావు,రిటైర్డ్ పోస్టుమాస్టర్,ఏలూరు,,సెల్: 08812246021,9440713474.

**4.ఆరువేలనియోగులు.**కాశ్యపస,అట్లూరి అశ్విన్ ,3- 5-1981,యం.యస్.సి. (ఎలక్ట్రానిక్స్),స్వంత వ్యాపారం,నెలకు రూ. 25వేలు,స్వంత ఇల్లు, **కా.వి:** డిగ్రీ,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:** తండ్రి ఏ.వి.యల్. యన్.రావు, హైదరాబాద్,సెల్: 8184874568.

5.అంబటిపూడి శ్రీనివాస్,2-5-1987,మార్గశిర-4వ పాదం,కౌశికస,5.11" వి.వి.బి.టెక్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్,వివరాలకు:శివప్రసాద్,సెల్: 9866828956,040-27626859.

**ఇంటర్‌నెట్‌లో**
**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**
యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో
"యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/ అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక, 3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ, 3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.
కేవలం **రూ.1050/-** మాత్రమే.
**వివరాలకు:** సెల్:9966250595

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు...........................................................
పుట్టిన తేది..................................
పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి..............................
ఫోన్/సెల్ నెం...............................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................
..............................................................................
..............................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:...........................................................................
ఊరు:...........................................................................
మీప్రశ్న:.......................................................................
..................................................................................
..................................................................................

పంపినవారి సంతకము.



## పురోహితులు/అర్చకులు,క్యాటరింగ్ వృత్తిచేసే అన్నివయసులవారికి మరియు 35స॥ల వయసుపైబడిన ఇతరులకు వారికి మాత్రమే ఈ ఉచిత కూపన్ వధూవరుల వివరాలు! ఈకూపన్ పంపితేనే ఉచితం.

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..............................................................................................
పుట్టిన తేది:..........................
నెల:..............................సంవత్సరం:..................................
శాఖ.................................. గోత్రం:..............................
నక్షత్రం:...................................
చదువు:........................................
ఎత్తు:..................................రంగు:............................
ఉద్యోగ వివరాలు:......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..........................................................
..........................................................................................................................
పూర్తి చిరునామా::-...........................................................................................
..........................................................................................................................
ఫోన్:..............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !


మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " యజ్ఞోపవీతం " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "యజ్ఞోపవీతం" పత్రిక విడిప్రతి రూ. 15/- కాగా, మీకు ఈ సందర్భంగా అందించే పత్రికలకు కేవలం రూ.13/- లకే అందజేయబడుతుంది. అయితే కనీసం 20 కాపీలు రూ. 260/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీకు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీరు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ చేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో అందజేయబడతాయి.

ప్రపంచంలో బహుశా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, పితృకార్యం, వివాహం, శ్రీమంతం, నామకరణం, స్వదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ వచ్చినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మీ వ్రతం, నూతన ఆంధ్ర సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పు కునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీరంతా సహకారం అందిస్తారు కదూ !

**మరింత సమాచారం కొరకు** : ఏ సంచిక, ఎన్ని కాపీలు, ఏ తేదీనాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్‌ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.

**వివరములకు :**

**యజ్ఞోపవీతం**, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316, ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

August 2016 YAGNOPAVEETAM




Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 9/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt.
Printed at Sai sannidhi offset 9/51, Sivalayam Street, Markapur. Editor : ORUGANTI MALLIK
Cover Page Designed & Printed at Sri Gopikrishna Offset, Markapur